Rni Title Code No. TELTEL02115

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

సంపుటి : 1 సంచిక : 86 మేడ్చల్ మల్కాజ్‌గిరి 18 ఏప్రిల్ 2023 మంగళవారం పేజీలు : 4

## శ్రీలంకకు భారత్ యూరియా ఎగుమతి

కొలంబో: సంక్షోభంలో చిక్కుకున్న శ్రీలంకకు భారత్ అండగా నిలుస్తోంది. ఇప్పటికే 3 బిలియన్ డాలర్ల ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. 65,000 మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేసేందుకు అంగీకరించింది. దీనికి ఢిల్లీలోని శ్రీలంక హై కమిషనర్ మిలింద మొరగొడ భారత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. యూరియా ఎగుమతులపై భారత్‌లో నిషేధం కొనసాగుతోంది. కానీ, శ్రీలంక ప్రభుత్వ ప్రత్యేక విజ్ఞప్తి మేరకు అక్కడి పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని సరఫరా చేసేందుకు అంగీకరించింది. ఈ 65 వేల మెట్రిక్ టన్నుల ఎగుమతిని తక్షణమే ప్రారంభించనున్నట్లు కేంద్ర ఎరువుల విభాగం కార్యదర్శి రాజేశ్ కుమార్ చతుర్వేది తెలిపారు. ఈ యూరియాను 'యాలా'గా పిలిచే మే–ఆగస్టు సీజన్‌లో వరిసాగుకు ఉపయోగించనున్నట్లు శ్రీలంక హైకమిషన్ వెల్లడించింది. ఈ ఎగుమతులను క్రెడిట్ లైన్ కింద నిరంతరాయంగా కొనసాగించాలని నిర్ణయించినట్లు తెలిపింది.

# 'కారుకు రిపేరు' అవసరమే..!




## క్రింది స్థాయి నుండి చక్కదిద్దాల్సిందేనా...!?
## వారిపై వేటు వేయాల్సిందేనా...?
## ప్రతికూలత- బీజేపీ బలం పైనా..!!

# కేసీఆర్‌కు సర్వే సంస్థల సంచలన రిపోర్ట్

తెలంగాణలో టీఆర్ఎస్ ముచ్చటగా మూడో సారి అధికారంలో కొనసాగాలంటే ఏం చేయాలి. క్షేత్ర స్థాయిలో పరిస్థితి ఏంటి. బీజేపీ ప్రభావ ఎంత. ఇటువంటి అంశాల పై తాజాగా పలు సర్వే సంస్థలు ఇచ్చిన నివేదిక రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారుతోంది. అధికారంలో కొనసాగుతామని ధీమా వ్యక్తం చేస్తోంది. తాజాగా జరిగిన పార్టీ సమావేశంలోనూ ముఖ్యమంత్రి కేసీఆర్ తాజా సర్వేల అంశాన్ని ప్రస్తావించారు. ఇప్పటి వరకు 30 సీట్లలో సర్వే ఫలితాలు వస్తే అందులో 29 తమకే అనుకూలంగా వచ్చాయని చెప్పుకొచ్చారు. ముందస్తు ఎన్నికల ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఇదే సమయంలో ఈ సారి కేసీఆర్ తెలంగాణలో పలు సర్వే సంస్థల సేవలను వినియోగించుకుంటున్నారు.

**పార్టీ కింది స్థాయిలో సమన్వయ లోపం –** ఇదే సమయంలో ప్రశాంత్ కిషోర్ టీం తెలంగాణలో టీఆర్ఎస్ మరోసారి అధికారంలో కొనసాగాలంటే ప్రస్తుత పరిస్థితులు..తీసుకోవాల్సిన చర్యలు.. ప్రజాభి ప్రాయం పైన ఒక కీలక నివేదిక సమర్పించినట్లుగా తెలుస్తోంది. అందులో పలు కీలక అంశాలు స్పష్టంగా పేర్కొన్నట్లు సమాచారం. తెలంగాణలో టీఆర్ఎస్ ప్రభుత్వ పని తీరు అనేక కోణాల్లో ప్రజాభిప్రాయాన్ని గుర్తించే విధంగా టీం వ్యవహరించింది. పార్టీ ఏర్పాటు నుంచి సిన్సియర్ గా పార్టీ కోసమే పని చేస్తున్న వారికి గుర్తింపు లేదనే అభిప్రాయం ఉందని నివేదికలో పేర్కొన్నారు. పార్టీ రెండు సార్లు అధికారంలోకి వచ్చినా..తమకు గుర్తింపు ఇవ్వక పోవటం పైన వారు ఆవేదనతో ఉన్నట్లుగా సీఎంకు నివేదించారు. ఇక, ఇతర పార్టీల నుంచి పలు సందర్భాల్లో టీఆర్ఎస్ లో చేరిన నాయకుల మధ్య సమన్వయం కనిపించటం లేదని..ఇది ఇబ్బందులకు కారణమవుతుందని తేల్చింది. కొంత మంది ఎమ్మెల్యేల తీరు పైన ఈ నివేదికలో స్పష్టత ఇచ్చారు.

**కొందరు ఎమ్మెల్యేల తీరు పై వ్యతిరేకత –** ప్రభుత్వ పాలన పైన సానుకూలత వ్యక్తం అవుతున్నా.. కొందరు స్థానిక ఎమ్మెల్యేల వైఖరి పైన ప్రజల్లో ఆగ్రహం ఉన్నట్లుగా గుర్తించారు. వివాదాల్లో దూరటం.. సంబంధం లేని విషయాల్లో జోక్యం..కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వకపోవటం.. కొన్ని చోట్ల ఎమ్మెల్యేల కుటుంబ సభ్యులు ఇష్టానుసారం వ్యవహరించటం ప్రజల్లో వారి పట్ల వ్యతిరేకత పెంచేలా ఉన్నాయని నివేదికలో స్పష్టం చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఇక, మంత్రుల పని తీరుపైనా సర్వేలో పలు అంశాలు ప్రస్తావించారు. కొందరు మంత్రులు ఇప్పటికీ తమ శాఖలపైన పూర్తిగా పట్టు సాధించలేదని..అధికారుల పైనే ఆధార పడుతున్నారని..ఇది అధికారులకు అవకాశంగా మారుతోందని నివేదికలో పేర్కొన్నారు. తొలి నుంచి పార్టీ కోసమే పని చేస్తున్న కేడర్ ను పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యేలు పట్టించుకోవటం లేదని.. ప్రజలకు సైతం అందుబాటులో లేకపోవటం వారి పైన వ్యతిరేకతకు కారణమవుతోందని స్పష్టం చేసారు. సమర్ధవంతంగా పని చేయలేక పోతున్న ఎమ్మెల్యేల జాబితా సైతం సీఎంకు అందించినట్లుగా తెలుస్తోంది.

**యువతను ఆకట్టుకొనే నిర్ణయాలు కావాలి –** వీరి పని తీరు సరి చేసుకొనేలా చూడటం..లేదా వీరి పైన అంతిమంగా వేటు వేయటం చేయకుంటే నష్టం తప్పదని నివేదికలో పీకే టీం స్పష్టం చేసింది. ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీలో జరిగిన తాత్సారం ప్రభుత్వంపై కొంత ప్రతికూల ప్రభావం చూపిందని సర్వే సంస్థ నివేదికలో పేర్కొన్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం చేపట్టిన ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను ఏడాదిలోపు పూర్తి చేయాలని నివేదిక సూచించింది. జిల్లాలు, జోన్ల విభజనతో కొందరు ఉద్యోగుల్లో ఏర్పడిన అసంతృప్తిని తొలగించేందుకు ప్రమోషన్లు, ఇతర సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని సూచించింది. ఇక, బీజేపీ బలం – బలహీనతల గురించి నివేదికలో వివరించారు. బీజేపీ ప్రభుత్వం పైన వ్యతిరేకత పెంచేలా ప్రధానంగా సోషల్ మీడియాను వేదికగా మలచుకుందని.. దీనిని తిప్పి కొట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించింది.

**బీజేపీ అందులో ముందుంది.. తిప్పి కొట్టగలిగితేనే –** ప్రధానంగా యువతను ఆకట్టకొనే ప్రయత్నాలు బీజేపీ నుంచి కనిపిస్తున్నాయని..వెంటనే ఉద్యోగాల భర్తీ పూర్తి చేయాలని సర్వేలో సీఎంకు సూచించినట్లు సమాచారం. బీజేపీ శ్రేణులు చేస్తున్న ప్రచారాన్ని అడ్డుకునేందుకు యువత, విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించింది. కొత్త ఓటర్లు, యువతను బీజేపీ ఆకట్టుకొనే వ్యూహాలు అమలు చేస్తుందని..దీనికి కౌంటర్ గా టీఆర్ఎస్ చెక్ పెట్టే నిర్ణయాలు అమలు చేయాలని నివేదికలో స్పష్టం చేసింది. దీంతో..మొత్తంగా టీఆర్ఎస్ కు సానుకూల వాతావరణం ఉన్నా.. ప్రతికూలతను అధిగమిస్తూ పక్కా వ్యూహాత్మకంగా వెళ్లాల్సిన అవసరం.. మార్గాలను ఈ నివేదికలో ప్రశాంత్ కిషోర్ టీం స్పష్టం చేయటంతో..ఇప్పుడు ప్రభుత్వం – పార్టీలో ఎటువంటి నిర్ణయాల దిశగా కేసీఆర్ అడుగులు వేస్తారనేది ఆసక్తి కరంగా మారుతోంది.

## జర్నలిస్ట్‌లకు మంత్రి హరీశ్ తీపి కబురు

సిద్దిపేట: ప్రెస్ క్లబ్ అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేస్తామని మంత్రి హరీశ్‌రావు అన్నారు. వెనెలేస్ సెంటర్‌లో త్వరలోనే ఎంబీబీఎస్ డాక్టర్‌ను నియమిస్తామన్నారు. త్వరలోనే లాటరీ పద్ధతిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రెస్, పోలీస్, పొలిటీషియన్‌లను ముగ్గురిపై ఎవరు కూడా సానుభూతి ఉండదన్నారు. రాజకీయ నేతలు, ప్రెస్ వాళ్ళు నిత్య విద్యార్థులుగా నేర్చుకోవాలని



సూచించారు. మీడియా అనేది ఛాలెంజింగ్‌తో కూడుకున్నదన్నారు. యాజమాన్యాల తీరువల్ల జర్నలిస్ట్‌లు చితిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను జర్నలిస్ట్ బాధలను చాలా దగ్గరగా ఉండి చూసానన్నారు. ఉమ్మడి జిల్లాలో జర్నలిస్ట్ లందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ చేస్తామన్నారు. భవిష్యత్‌లో జర్నలిస్ట్‌ల కోసం శాయశక్తులా సహకారం అందిస్తామని తెలిపారు. జిల్లా కేంద్రంలోని రెడ్డి సంక్షేమ సంఘం లో 70 మంది జర్నలిస్ట్ కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు.

# కేసీఆర్ తోపాటు విపక్షాలను ఏకం చేస్తున్న నితీష్

దేశంలో మోడీ బలంగా తయారవుతున్నాడు. రెండుసార్లు గెలిచిన సమరోత్సాహంతో దూసుకెళ్తున్నారు. మోడీని ఆపడం ఒక కాంగ్రెస్ తో సాధ్యం కాదని తేలిపోయింది. అందుకే ప్రతిపక్షాలన్నీ కలిసి కూటమి కట్టేందుకు తాపత్రయపడుతున్నా యి. కాంగ్రెస్ ఇందుకు పెద్దన్న పాత్ర పోషిస్తుండగా మిగతా ప్రాంతీయ పార్టీలు మాత్రం తలోదారి చూసుకుంటున్నారు. ఆ ప్రాంతీయ పార్టీలను దాటిన కట్టేందుకు ఇప్పుడు బీహార్ సీఎం నితీష్ కుమార్ రంగంలోకి దిగుతారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈసారి మోడీని ఓడించాలని లేకుంటే ప్రాంతీయ పార్టీలు కాంగ్రెస్ సహా అన్ని పార్టీలు కనుమరుగవుతాయని భయం వారిలో నెలకొంది. కాంగ్రెస్ ను బిజెపిని వ్యతిరేకిస్తున్న పార్టీలను కూడా చేర్చే బాధ్యతను బీహార్ సీఎంకు కాంగ్రెస్ అప్పగించింది. పాత పరిచయాలతో ఇప్పుడు నితీష్ కేసీఆర్ ను కాంగ్రెస్ కూటమిలోకి తెచ్చే ప్రయత్నాలు మొదలుపెట్టారు. బీజేపీ వ్యతిరేక పార్టీలను ఏకం చేయాలని రాహుల్ గాంధీ నాయకత్వంలో విపక్షాల నేతలు నిర్ణయించారు. ఇందుకోసం అన్ని పార్టీలను కలుపుకు పోవాలని డిసైడ్ అయ్యారు. బీజేపీని వ్యతిరేకిస్తూ అదే సమయంలో కాంగ్రెస్ తోనూ దూరం పాటిస్తున్న పార్టీలను కలుపుకోవాలని భావిస్తున్నారు. ఇందుకోసం ఆప్.. టీఎంసీతోపాటుగా బీఆర్ఎస్ ను కలుపుకొని వెళ్లాలని నిర్ణయించారు. ఈ మేరకు కేసీఆర్ తో మాట్లాడే బాధ్యతను నితీష్ తీసుకున్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ బీహార్ సీఎం



నితీష్ లు బీజేపీకి వ్యతిరేకంగా విపక్షాల కూటమి దిశగా అడుగులు వేస్తున్నారు. అందులో భాగంగానే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే రాహుల్ గాంధీ బీహార్ సీఎం నితీష్ తేజస్వి యాదవ్ తో సహా పలువురు పార్టీల నేతలు హాజరయ్యారు. బీజేపీకి వ్యతిరేకంగా కలిసికట్టుగా వెళ్లాల్సిన అవసరం పై చర్చించారు. విపక్షాలు సంఘటితంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని నిర్ణయించారు. తాజాగా ఢిల్లీలో ఈ మేరకు కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. జేడీయూ కాంగ్రెస్ డీఎంకే ఎన్సీపీలు కలిసి చర్చించాయి. ఈ సమావేశం చారిత్రాత్మకమైనదని.. విపక్షాలను ఏకం చేసేందుకు తాము చరిత్రాత్మక అడుగు వేశామని రాహుల్ నితీష్ తెలిపారు. ఈ క్రమంలోనే ప్రతిపక్షాల పోరాటంలో బీజేపీని వ్యతిరేకించే ఆప్ టీఎంసీ బీఆర్ఎస్ లను కలుపుకుపోవాలని నిర్ణయించారు.

ఈ మూడు పార్టీలు కాంగ్రెస్ వెంట నడవడం లేవు. దీంతో ఈ పార్టీల అధినేతలతో మాట్లాడి వారిని కలిసి ఒప్పించేలా చేసే బాధ్యతను నితీష్ కు అప్పగించారు. కేసీఆర్ కేజ్రీవాల్ మమతలతో నితీష్ చర్చలు జరిపేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే సిబిఐ ఈడి దాడులతో ప్రతిపక్షాలన్నీ కలిసి సుప్రీంకోర్టులో పిటిషన్ వేసాయి. మోడీ సర్కార్ ను కలిసికట్టుగా ఎదిరించాయి. ఈ క్రమంలోనే వచ్చే ఎన్నికల నేపథ్యంలో కూడా అన్ని పార్టీలు కలవాల్సిన బాధ్యతను ప్రతిపక్షాలు గుర్తించాయి. ఇందుకోసం బీహార్ సీఎం రంగంలోకి దించాయి. విపక్షాలన్నింటిని ఒకే గొడుకు కిందకు తెచ్చేందుకు నితీష్ ప్రయత్నాలు ఫలిస్తాయా? లేవా? అన్నది చూడాలి.

# కర్ణాటక ఎన్నికలు..

## బీజేపీ ఇలా.. కాంగ్రెస్ అలా..

## రెంటికీ ఇంటిపోరే!!



జాతీయ పార్టీలైన బీజేపీ కాంగ్రెస్లు.. కర్ణాటక ఎన్నికలను ప్రాణప్రదంగా భావిస్తున్న విషయం తెలిసిందే. కర్ణాటకలో ఎలానూ అధికారంలో ఉన్న బీజేపీ.. మరోసారి ఇక్కడ పాగా వేసి.. మోడీ సత్తాను దేశానికి తెలియజెప్పాలనే బిగ్ ప్లాన్ వేసుకుంది. వచ్చే 2024 సార్వత్రిక ఎన్నికలకు ఇది మైలు రాయిగా మారుతుందని పార్టీ పెద్దలు భావిస్తున్నారు. అంతేకాదు.. దేశంలో మోడీ హవాకు తిరుగులేదని చెప్పడానికి కూడా కర్ణాటక ఎన్నికలను కమల నాథులు మరింత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. ఇక ఇప్పటికే దేశవ్యాప్తంగా తమ పవనాలు తగ్గిపోవడంతోపాటు కేంద్రం నుంచి ఎదురు దెబ్బలు ఎదురవుతున్న వేళ.. అత్యం త కీలకమైన దక్షిణాదిలోని కర్ణాటకలో అయినా.. అధికారం దక్కించుకోవాలని కాంగ్రెస్ ఉవ్విళ్లూరుతోంది. రాహుల్ సహా.. సోనియాకు కేంద్రం నుంచి ఇటీవల కాలంలో సెగలు పెరుగుతున్నాయి. ఇక కాంగ్రెస్ కూడా ఇప్పటికే చాలా రాష్ట్రాల్లో అధికారం కోల్పోయింది. ఈ పరిణామాల నుంచి బయట పడేందుకు కాంగ్రెస్కు ఉన్న ఏకైక మాత్రం కర్నాటకలో అధికారంలోకి రావడమే! అయితే.. ఇంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న కర్ణాటకలో బీజేపీ కాంగ్రెస్ పార్టీలు రెంటిలోనూ ఇంటి పోరు తీవ్రస్థాయిలో జరుగు తుండడం అందరినీ విస్మయానికి గురి చేస్తోంది. బీజేపీ విషయాన్ని తీసుకుంటే.. కీలకమైన కళ్యాణ కర్నాటక ప్రాంతంలో మాజీ మంత్రి బీజేపీ నాయకుడు గాలి జనార్ధనరెడ్డి సొంత పార్టీ పెట్టుకుని 40 స్థానాల్లో సవాల్ రువ్వుతున్నారు. ఈయనను దారిలోకి తెచ్చుకునేందుకు బీజేపీ చేసిన ప్రయత్నాలు ఇప్పటి వరకు ఫలించలేదు. ఇక మరోవైపు.. సొంత పార్టీలోనే టికెట్లు దక్కని వారు వరుసగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొంటున్నారు.

మరికొందరు కీలక నేతలు బీజేపీ అధిష్టానానికి హెచ్చరికలు జారీ చేస్తున్నారు. దీంతో కమల నాథులకు సొంత పార్టీలోనే సెగలు.. పొగలు కక్కుతున్న పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది. ఇదిలావుంటే కాంగ్రెస్ పార్టీ విషయానికి వస్తే.. ఇప్పటికే కొన్ని సర్వేలు వచ్చే ఎన్నికల్లో పార్టీ అధికారం ఖాయమని చెప్పాయి. దీంతో పార్టీలో కీలక నేతలు.. ప్రచారంపై దృష్టి పెట్టడం మానేసి.. సీఎం సీటు కోసం కొట్టుకుంటున్నారు. మాజీ సీఎం సిద్ధరామయ్య ప్రస్తుత కర్ణాటక కాంగ్రెస్ పక్ష నాయకుడు డీకే శివకుమార్లు .. సీఎం సీటు రేసులో నువ్వా నేనా అన్నట్టుగా పరోక్షం పోరాటం చేస్తున్నారు.

# సంపాదకీయం

## 'చావోస్ జీపీటీ' ఏంటి?

### ఎందుకు మనుషులను చంపుతాననంటోంది?

ఓపెన్ ఏఐ రూపొందించిన విప్లవాత్మక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇప్పుడు ప్రపంచాన్ని భయపెడుతోంది. ఈ అత్యాధునిక టెక్నాలజీ వల్ల చాలా మంది ఉద్యోగాలు పోవడంతోపాటు ఇది మానవాళి వినాశనానికి దారితీయవచ్చన్న ప్రచారం సాగుతోంది. కృత్రిమ మేధస్సు (ఏఐ) – ఆధారిత చాట్ జీపీటీని ప్రారంభించినప్పటి నుండి వెనక్కి తిరిగి చూసుకోలేదు. ప్రతి రోజూ ఒక కొత్త చాట్బాట్ ఇంటర్నెట్లోకి ప్రవేశిస్తుంది. చాలా వరకు సాధారణ కార్యాలయ పనులలో సహాయపడే నిఫ్టీ సాధనాలు అయితే కొన్ని సాదాసీదాగా ఉంటున్నాయి. మరికొన్ని శోధనలకు తమను తాము అద్భుతంగా కలిగి ఉంటాయి. ఏఐ విప్లవం చాలా మంది ఉద్యోగాలు పోవడానికి కారణమైంది. ఇలాంటి చాట్బాట్ల పెరుగుదల ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికి ఏఐ చాట్బాట్లు వివిధ రకాల పనులతో మానవాళికి సహాయం చేయడమే కాకుండా అనేక ప్రమాదాలను కూడా కలిగిస్తాయని నిర్ధారించబడింది. మానవాళికి బెదిరింపులకు గురిచేస్తూ మరో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ భయపెడుతోంది. ఈ కొత్త చాట్బాట్ ఇటీవల వెలుగులోకి వచ్చింది. చావోస్ జీపీటీ అని పిలువబడే ఏఐ – ఆధారిత చాట్బాట్ కు ఏ మానవత్వం లేదని తెలిపింది. తాను మనవాళిని నాశనం చేస్తాననంటూ భయపెట్టే ప్రకటనలు చేసింది. మానవత్వం లేదని.. అంతిమ ప్రపంచ ఆధిపత్యం కోసం దుర్మార్గపు పథకాలు వేస్తానని షాకింగ్ సమాధానం ఇచ్చింది. ఈ ప్రకటన ప్రపంచానికి ఆందోళన కలిగించేలా ఉంది. ఈ చాట్బాట్ తన చెడు ప్రణాళికలను ట్వీట్లు యూట్యూబ్ వీడియోల ద్వారా బహిరంగపరిచింది. చావోస్ జీపీటీ అనేది ఓపెన్ ఏఐ యొక్క ఆటో–జీపీటీని ఉపయోగించి తయారు చేయబడింది.

**–చావోస్ జీపీటీ అంటే ఏమిటి? :** చావోస్ జీపీటీ కూడా చాట్ జీపీటీలాగానే కృత్రిమ మేధ ఆధారంగా రూపొందింది. సైన్స్ ఫిక్షన్ సిరీస్లో ప్రతీకార సూపర్విలన్లా ఉండేందుకు కావాల్సినవన్నీ ప్రోగ్రాం చేయబడింది. అయితే ఇది ఏమాత్రం మానవ జీవితాన్ని నిర్మూలించడానికి వెనుకాడను అంటూ బాంబు పేల్చింది. ప్రపంచాన్ని జయించడానికి దాని ప్రణాళికల గురించి వివరించి అందరికీ షాకిచ్చింది. ఇప్పటికే ఎలోన్ మస్క్ యాపిల్ సహ–వ్యవస్థాపకుడు స్టీవ్ వోజ్నియాక్ ఆండ్రూ యాంగ్ సహా 1000 మంది ప్రముఖులు సమాజానికి మానవాళికి ప్రమాదాలను ఉటంకిస్తూ ఏఐ అభివృద్ధిని తాత్కాలికంగా నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఒక బహిరంగ లేఖపై సంతకం చేసి ఈ చాట్ జీపీటీల అభివృద్ధి ఆపాలని కోరారు. అన్నట్టుగానే ఈ కృత్రిమ మేధ మానవాళికి పెనుప్రమాదంగా తయారైంది.

# ఎక్సైజ్ అధికారులా మజాకా!

భద్రాచలం : జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు విన్పిస్తున్నాయి. ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వి.శ్రీనివాసగౌడ్, రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సహా పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో అట్టహాసంగా నాటించిన మొక్కలు 20రోజులైనా గడవకముందే మాయమయ్యాయి. ఘనత వహించిన ఎక్సైజ్ అధికారులే పదిరోజులు తిరగకుండానే ఆమొక్కలను తొలగించి తరలించుకుపోయారనే విమర్శలున్నాయి. మొక్కలు నాటించిన విధానంపైనే ఎక్సైజ్ అధికారులే అభాసుపాలయ్యారు. ఆ తర్వాత జరిగిన తతంగం వారి పనితీరుపై వచ్చిన విమర్శలు నిజమయ్యాయి.

గతనెల 13న మంత్రులు శ్రీనివాసగౌడ్, అజయ్‌కుమార్ పర్యటించారు. వైరా రిజర్వాయర్‌లో స్పీడ్ బోటును ప్రారంభించారు. రిజర్వాయర్ ఆనకట్ట పైభాగంలో ఎక్సైజ్‌శాఖ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటుచేసింది. మొక్కల కోసం ఎంపిక చేసిన స్థలం రిజర్వాయర్ పటిష్టతకు హానికరంగా ఉందనే విమర్శలొచ్చాయి. అయినప్పటికీ ఎక్సైజ్ అధికారులు, ఇద్దరు మంత్రులు, ఎమ్మెల్యే రాములునాయక్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, కలెక్టర్ గౌతమ్ సహా పలువురు అధికారులతో మొక్కలు నాటించారు. వీటిపైనే సర్వత్రా విమర్శలొచ్చాయి. వాటిని పోషించి రక్షిస్తారని అందరూ భావించారు. అయితే అందుకు విరుద్ధంగా నాటిన పదిరోజుల తర్వాత ఎక్సైజ్‌శాఖ వారే ఆమొక్కలను పీకివేసి బయటకు తరలించుకుపోయారు. ప్రస్తుతం మొక్కలు నాటి పీకేసిన తర్వాత మిగిలిన గుంతలు మాత్రం దర్శనమిస్తున్నాయి. మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులను సైతం అవమానించి పక్కదారి పట్టించి అభాసుపాలుచేసిన ఎక్సైజ్ అధికారులపై తగు చర్యలు తీసుకొని భవిష్యత్‌లో ఇలాంటివి జరుగకుండా తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# అంచనా తప్పిందా?



భద్రాచలం : సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో ఉన్న ఏకైన భూగర్భ గని కొండాపురం అండర్ గ్రౌండ్‌మైన్ మూసివేతకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. పగిడేరు పంచాయతీ శివారు అటవీ ప్రాంతంలో దాదాపు 477 హెక్టార్లల్లో సెమీ మెకనైజేషన్ విధానం ద్వారా 2015 లో ఈ గనిని ప్రారంభించారు. 21ఏళ్ల కాలపరి మితితో ఈ గని రూపకల్పన చేశారు. ఏరియాలోనే మేలైన ఎఫ్–6 గ్రేడ్ బొగ్గు ఇందులో లభ్యమవుతుందని సుమారు రూ.20 కోట్లను ఖర్చుచేసి ఈ గని ఏర్పాటు చేశారు. అయితే సాంకేతిక కారణాల వల్ల యాజమాన్యం ప్రస్తుతం ఈ గనిని మూసివేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. గనిలో ఉత్పత్తయ్యే బొగ్గు మేలురకానిదే అయినా గని బౌగోళిక పరిస్థితులు ఇందుకు సహకరిం చకపోతుం డటంతో ఉత్పత్తి అనితర సాధ్యంగా మారినట్లు తెలిసింది. ఓసీ గనుల మధ్య ఉన్న ఈ యూజీ గనికోసం కంపెనీ కోట్ల రూపాయాలను వెచ్చించింది. ఈ గని ద్వారా ఎక్కు వ మంది కార్మికులకు ఉపాధిని కల్పించా లన్న లక్ష్యంతో మణుగూరు ఏరియా నుంచి గతంలో గోదావరిఖని, భూపాల పల్లి, వంటి సుదూర ప్రాంతాలకు బదిలీ అయిన కార్మికులను నాడు ఉద్యమాలు నిర్వహిం చిన కార్మిక సం ఘాల ఒత్తిడి మేరకు తిరిగి ఇక్కడికి తీసుకువచ్చి ఉపాదిని చూపారు. అయితే ఈ గని ప్రారంభిం చిన నాటి నుంచి అనేక అవాంతరాలు ఎదుర వుతూనే ఉన్నాయి. ప్రధాన గని పైభాగాన గొర్రెపేట వాగు ఉండటం వల్ల దాని మళ్లింపునకు సింగరేణి లక్షలాది రూపాయలు ఖర్చు చేసింది. వాగులోని నీరు వర్షాకా లంలో భూపొర ద్వారా గనిలోకి ఇంకే ప్రమాదం ఉండ డంతో యాజ మాన్యం దీనికి ఎన్నో ప్రత్యామ్నాయ ఏర్పా ట్లు చేసింది. వాగును మళ్లించేందుకు భగీరథ ప్రయత్నం చేసి వాగు దారి మళ్లించారు. గనిలో కూడా పలుచోట్ల పైపులైన్లు వేశారు. ఈ గనిలో ఓబీ పనుల నిర్వహణ మొదటి నుంచి ఎస్ఎంఎస్ అనే కంపెనీ చేపడుతున్నా ప్రస్తుతం సూ చించిన పని పదేశాల్లో ముందుకు సాగలేని పరిస్థితులు నెలకొన్నట్లు సమాచారం. దాంతో బండలను తొలగిచడం ఇక తమవల్ల కాదని సదురు కంపెనీ నిర్వాహ కులు చే తులెత్తేసినట్లు సమాచారం. ఈ క్రమంలోనే తమకు సం బంధించిన సామగ్రి, యంత్రాలను కూడా గని బయటికి తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ విషయంపై సింగరేణి అధికారులు రెండు నెలలుగా తర్జన భర్జన పడుతున్నారు. గనిలో అంచనాలకు మించి బండలు ఎస్ఎస్ఎం కంపెనీ నిర్వాహకులకు పనిప్రదేశాల్లో ఎదు రైన బండలను తొలచడం సాధ్యం కావడం లేదని తెలు స్తోంది. సర్వేలో చూపిన దానికంటే ఇంకా ఎక్కువ లోతుకు వెళ్లినా బండనే ఉంది తప్ప బొగ్గు పొరలు కనిపిం చ డం లేదని సమాచారం. దీంతో ఆ కంపెనీ తమ ఒప్పం దాల ప్రకారం మాత్రమే పనులు సా?గించి చివరికి చేసేదే మీ లేక తపుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే తమ యంత్రాలన్నీ బావి నుంచి బయ టికి తీసుకొచ్చినట్లు తెలుస్తోంది.ప్రణాళికా లోపంతో రూ.కోట్లు వృథా21 ఏళ్ల కాలపరిమితితో ప్రణాళికలు రూపొందించిన ఈ గని అంచనాలు తప్పినట్లు అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. కోట్ల రూపాయలు ఖర్చు చేసినా ఎందుకు ఫలి తం దక్కలేదన్న విషయంపై చర్చ జరుగుతోంది. గనిలో బొగ్గు పొరలపై అధికారుల నివేదికలు సరిగా లేవన్న అ నుమానాలు స్థానికంగా వ్యక్తమవుతు న్నాయి. లేకపోతే ఉన్న ఏకైన భూగర్భగనిని మూసివేసి ఓపెన్‌కాస్టుపై దృష్టి పెట్టే ఆలోచనలో సింగరేణి అధికారులు ఉన్నారా అన్న అ నే విషయంపై కూడా చర్చ జరుగుతోంది. పొరపాటు ఎ క్కడ జరిగిందనే విషయం మాత్రం అంతా గోప్యత పా టిస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ యూజీమైన్ ఓసీగా రూ పాంతరం చెందితే కార్మికుల భవితవ్యం ఏంటనేది ప్ర శ్నార్థకంగా మారింది. ఓసీల్లో అంతా యంత్రాలపై ఆధా రపడి ఉత్పత్తి తీసే పరిస్థితులు ఉంటే ఇక్కడి కార్మికులను ఎక్కడికి బదిలీ చేస్తారనే విషయమై కార్మిక వర్గంలో ఇప్ప టి నుంచే ఆందోళన మొదలైంది. ఏది ఏమైనా జరిగిన పొరపాట్లకు ఎవరు బాధ్యత వహిస్తారు. కోట్లాది రూపా యల సింగరేణి ధనం వృధాపై అధికారులు ఏం చెబుతా రనే దానిపై ప్రస్తుతం ఆసక్తి నెలకొంది.

# రుణాల కోసం ఎదురుచూపులు

నిర్మల్ : సామాజికంగా, ఆర్థికంగా వెనకబడిన ఎస్సీ కులాలను ఆదుకునేందుకు ప్రభుత్వం అమలు చేస్తు న్నసంక్షేమ పథకాలు ఆచరణలో అమలుకు నోచుకోవడం లేదన్న ఆరోపణలు వె ల్లువెత్తుతు న్నాయి. అట్టహాసంగా ప్రకటించిన దళితబస్తీ పథకం కనీసస్థాయిలో కూడా నిరుపేద ఎస్సీలకు లబ్ధిచేకూర్చలేదన్న ఫి ర్యాదులున్నాయి. పేదఎస్సీ కుటుంబానికి దళితబంధు కింద మూడు ఎకరాల భూమిని కేటాయించి ఆ భూమిని సాగుకు యోగ్యంగా తీర్చిదిద్దే బాధ్యతను కూడా ప్రభుత్వమే చేపట్టింది. అయినప్పటికీ ఆ పథకం కేవలం కొంతమందికి మాత్రమే వర్తింపజేసి క్షేత్రస్థాయిలోని భూసేకరణ పరిస్థితులు ఎప్పటికప్పుడు నిధుల కేటాయింపు జరగకపోవడం లాంటివి ఈ పథకాన్ని నీరుగార్చయన్న అభిప్రాయాలున్నాయి. అయితే ఓ వైపు ఈ పథకంపై నీలినీడలు కమ్ముకోగా మరోవైపు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దళితబందు పథకాన్ని తెరపైకి తెచ్చింది. ప్రతిదళిత కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున అందించనున్నట్లు ప్రకటించింది. దీని కోసం గానూ ప్రతి నియోజకవర్గంలో వందమంది చొప్పున లబ్ధిదారులను ఎంపిక చేశారు. అయితే ఈ పథకంకు సంబందించిన పూర్తిస్థాయి నిధులు మంజూరు కావ డం లేదు. ఈ పథకాలన్నింటినీ అమలు చేయాల్సిన ఎస్సీ కా ర్పొరేషన్ ప్రతీ యేటా నిధుల కొరతతో సతమతమవుతోంది. ప్రధానంగా ఎస్సీ కులాల వారికి ఉపాధి కల్పించేందు కోసం చేపట్టిన రుణాల పంపిణీ పథకం నిధుల కొరత కారణంగా నీరుగారిపోతోందంటున్నారు. రుణాల కోసం గత ఏడెనిమిదేళ్ల నుంచి వందలాది మంది ఎస్సీలు ఎస్సీ కార్పోరేషన్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ప్రతియేటా రుణలక్ష్యానికి అనుగుణంగా ఎస్సీ కార్పోరేషన్ అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించడం పరిపాటిగా మారింది. అయితే దరఖాస్తులు చేసుకున్న వారు రుణాల కోసం ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ ఆలిసిపోతు న్నారు. ప్రతీయేటా ఇలాంటి తంతు సంబంధిత అధికారులకు తలవంతపులు తెస్తోందంటున్నారు. అయితే మంజూరులు ఘనంగా ఉంటున్నప్పటికి నిధుల విడుదల విషయంలో తాత్సరం జరుగుతుం డడం విమర్శలకు తావిస్తోంది. 2014 – 2015 నుంచి మొదలుకొని ఇప్పటి వరకు వేలాది మంది రుణాల కోసం దరఖాస్తులు చేసుకోగా వీరిలో కొంతమందికి మాత్రమే రుణాలు అందిస్తున్నట్లు చెబుతున్నారు. ఓ ఆర్థిక సంవత్సరంలో దరఖాస్తులు చేసుకున్న వారి దరఖాస్తులను వచ్చే సంవత్సరం కోసం పార్వార్డ్ చేయడం రివాజుగా మారిందంటున్నారు. కాగా 2020 –2021 సంవత్సరంలో మొత్తం రుణాల బడ్జెట్ 5.04కోట్లు కాగా వీటిలో నుంచి కొద్ది మందికి కూడా రుణాలు అందలేదంటున్నారు. నైపుణ్యం లేని పనులకు 2.52 కోట్లు కేటాయించగా, నైపుణ్యంతో కూడిన పనులకు కూడా 2.52 కోట్లను కేటాయించారు. అయితే నైపుణ్యం ఉన్న పనుల ఉపాధి కోసం 1750 మంది దరఖాస్తులు చేయగా ఇందులో నుంచి కేవలం 24 మందిని మాత్రమే ఎంపిక చేయడం నిధుల కొరత తీవ్రతను వెల్లడిస్తోందంటున్నారు. ఇంతమంది కోసం 71.34 కోట్లను మంజూరు చేయాల్సి ఉండగా ప్రభుత్వం కేవలం ఈ ఏడా ది టార్గెట్ పేరిట 2.52 కోట్లను మాత్రమే కేటాయించింది. దీంతో మిగతా దరఖాస్తులన్నింటినీ రాబోయే ఆర్థిక సంవత్సరం కోసం ఫార్వార్డ్ చేసి సంబంధిత అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. ఇదిలా ఉండగా ఇప్పటి కే ప్రతిపక్షాలు, దళిత సంఘాల బాధ్యులు పేదలకు రుణాలు అందించే విషయంలో చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నీరుగారిన దళితబస్తీనిరుపేద ఎస్సీ కుటుంబాలను ఆదుకునేందుకు అమలు చేసిన దళిత బస్తీ పథకం ఆచరణలో నీరుగారిపోయిన సంగతి తెలిసిందే. నిర్మల్ జిల్లాలో ప్రతియేటా దళిత బస్తీ కోసం చాలా కుటుంబాలు ఎస్సీ కార్పోరేషన్‌కు దరఖాస్తులు చేసుకున్నాయి. అయితే వీరిలో నుంచి ఒకరిద్దరికి మాత్రమే భూములు పంపిణీ చేసి మిగతా వారి దరఖాస్తులను చెత్తబుట్టలో పాడేస్తున్నారన్న విమర్శలున్నాయి. ప్రభుత్వం క్షేత్రస్థాయి పరిస్థితులు, ఆచరణకు సంబంధించిన అంశాలను పరిగణలోకి తీసుకోకపోవడంతో దళితబస్తీ కోసం భూముల కొనుగోలు వ్యవహారం ఓ ప్రహసనంగా మారిందంటున్నారు. బహిరంగ మార్కెట్‌లో భూముల ధరలు విపరీతంగా పెరిగిపోవడం, అలాగే ప్రభుత్వ భూములు అందుబాటులో లేకపోవడంతో భూసేకరణ ప్రధాన సమస్యగా మారింది. ఈ పథకం నీరుగారేందుకు కూడా భూసేకరణతో పాటు రాజకీయ ఒత్తిడులు, అనర్హులకు భూముల కేటాయింపు అలాగే ప్రైవేటు భూములు కొనుగోలులో అవకతవకలు చోటు చేసుకోవడం లాంటి అంశాలన్ని కారణమయ్యాయంటున్నారు. దళితబంధుపైనా సందేహాలుప్రతి నియోజకవర్గంలోని వంద ఎస్సీ కుటుంబాలకు దళిత బంధు పథకం కింద ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున ఆర్థికసహాయం అందించేందుకు ప్రభుత్వం దళితబంధు పథకాన్ని తెరపైకి తెచ్చింది. అయితే లబ్దిదారుల కేటాయింపుల్లోనూ, గ్రామా ల వేస్సీలకు శాపంగా పరిగణిమిస్తోందంటున్నారు.

# బకాయిల భారం

## గ్రంథాలయాలకు శాపం

మెదక్ : విజ్ఞానం పెంపొందించడంలో గ్రంథాలయాలు కీలక భూమిక పోషిస్తున్నాయి. గ్రంథాలయాలను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం, స్థానిక సంస్థలు కొన్నేళ్లుగా నిర్లక్ష్యం చేయడంతో వాటి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది. కొన్నేళ్లుగా గ్రంథాలయాలకు రావాల్సిన సెస్‌ను ప్రభుత్వ శాఖలు చెల్లించడం లేదు. ప్రజల నుంచి పన్నులు వసూలు చేస్తున్నా... అందులో గ్రంథాలయాలకు చెల్లించాల్సిన 0.08 శాతం సెస్‌ను అందించడం లేదు. ఫలితంగా పుస్తకాలు, స్టేషనరీ కొనుగోళ్లు, పత్రికలు, విద్యుత్ బిల్లులు, స్వీపింగ్ చార్జీలు, సిబ్బంది వేతనాలతో పాటు మెయింటనెన్స్‌కు నిధులు సరిపోక



ఆర్థిక ఇబ్బందులతో గ్రంథాలయాలు కొట్టుమిట్టాడుతున్నాయి. ఉద్యోగాలకు సిద్ధమయ్యే వాళ్లు గ్రంథాలయాలకు వస్తున్నా.. వారికి కావాల్సిన పుస్తకాలు అందుబాటులో ఉండడం లేదు. గ్రంథాలయాల నుంచి ఎన్ని విజ్ఞప్తులు వచ్చినా సెస్ చెల్లింపుల విషయంలో గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల నుంచి సరైన స్పందన రావడం లేదు. మెదక్ జిల్లాలో 16 గ్రంథాలయాలుమెదక్ జిల్లాలో 16 గ్రంథాలయాలున్నాయి. అందులో జిల్లా కేంద్రంతో పాటు 13 గ్రంథాలయాలకు సొంత భవనాలు ఉన్నాయి. గ్రంథాలయాల నిర్వహణకు సర్కారు నుంచి ఎలాంటి నిధులు రావడం లేదు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల్లో ప్రజల నుంచి వసూలయ్యే పన్నుల్లోంచి ప్రతియేటా చెల్లించే 8శాతం సెస్ నిధులతోనే గ్రంథాలయాల నిర్వహణ కొనసాగుతున్నది. సెస్ రూపంలో చెల్లించే నిధులను అడిట్‌లో కూడా ఆయా శాఖలు సూచించాల్సి ఉంటుంది. ఇటీవల కొంత చెల్లించినప్పటికీ మూడేళ్ల నుంచి మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలు స్పందించని పరిస్థితి. దాంతో జిల్లా గ్రంథాలయాలు నిర్వహణ భారంగా మారుతోందని గ్రంథపాలకులు పేర్కొంటున్నారు.రూ. 2.88కోట్ల బకాయిలుకొత్త జిల్లాలు ఏర్పాటైన తర్వాత స్థానిక సంస్థలకు వివి ధ పథకాల ద్వారా నిధులు విడుదలవుతున్నాయి. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల్లో పన్నుల వసూళ్ల ప్రక్రియ పకడ్బందీగా చేపడుతున్నారు. ఆర్థిక సంవత్సరంలో డిసెంబర్ చివరి వరకు 80శాతానికి పైగా వసూలు చేస్తున్నారు. వసూలు చేసిన పన్నుల్లో 0.08 శాతం సెస్ కూడా అదే రోజు జిల్లా గ్రంథాలయాల సంస్థ ఖాతాకు బదిలీ చేయాల్సి ఉన్నా ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదు. జిల్లాలోని మెదక్ మున్సిపాలిటీ నుంచి రూ.84,05,891, తూప్రాన్‌లో రూ.15,74,595, నర్సాపూర్‌లో రూ.11,02,300, రామాయంపేటలో రూ7,63,494తో పాటు, జిల్లావ్యాప్తంగా ఉన్న 469 గ్రామపంచాయతీల నుంచి రూ.1,70,31,566 సెస్ బకాయిలు చెల్లించాల్సి ఉంది. మొత్తం రూ. 2,88,31,566 వరకు ఉంది. విధిగా సెస్ చెల్లించాలి – చంద్రాగౌడ్, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్, మెదక్‌స్థానిక సంస్థలు ప్రజల నుంచి వసూలు చేసే పన్నుల్లోంచి 0.08 శాతం సెస్ రూపంలో గ్రంథాలయాల సంస్థకు విధిగా చెల్లించాలి. ప్రస్తుతం నోటిఫికేషన్లు వెలువడిన నేపథ్యంలో పేద విద్యార్థులు చదువుకోవడానికి గ్రంథాలయాలకు వస్తున్నారు. వారికి అవసరమైన పుస్తకాలు కొనుగోలు చేయాలంటే నిధులు లేక ఇబ్బందులు పడుతున్నాం. జిల్లా గ్రంథాలయ సంస్థకు గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల నుంచి రావాల్సిన సెస్ సక్రమంగా వసూలు కావడం లేదు.బకాయిలు పేరుకుపోయాయి. ఈ విషయమైన జిల్లా అదనపు కలెక్టర్, డీపీవోలకు విజ్ఞప్తి చేశాం.

# చెరువుల మట్టి తరలింపుపై కలెక్టర్ నిఘా..

పెద్దపల్లి : జిల్లాలోని చెరువుల నుంచి అనుమతులకు మించి ఇటుక బట్టీల యజమానులు మట్టిని అక్రమంగా తరలించకుండా ఉండేందుకు పకడ్బందీగా నిఘాను పెంచాలని కలెక్టర్ భావిస్తున్నారు. ఆయా శాఖాధికారులు నేరుగా అనుమతులు ఇవ్వకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే పలువురు ఇటుక బట్టీల యజమానులు గనులు, భూగర్భ శాఖాధికారులకు మట్టి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ విషయమై సదరు శాఖాధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకవెళ్లడంతో ఆయా చెరువుల నుంచి ఏమేరకు మట్టిని తరలించుకుపోయే అవకాశాలున్నాయని నీటి పారుదల శాఖాధికారులను సర్వేకు ఆదేశించారు. ఆ తర్వాత మట్టి తరలింపునకు కావాల్సిన అనుమతుల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన తర్వాతనే కలెక్టర్ అనుమతులను ఇవ్వనున్నారు. జిల్లా ఏర్పాటు కాకముందు రెవెన్యూ, గనులు, భూగర్భ శాఖాధికారుల ద్వారా అనుమతులు ఇచ్చిన ప్రభుత్వం జిల్లా ఏర్పాటైన తర్వాత నీటి పారుదల శాఖాధికారుల ద్వారా అనుమతులను ఇచ్చారు. అనుమతులు పొందినవాళ్లు అంతకుమించి అక్రమంగా మట్టిని తరలించుకుపోయి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో గత ఏడాది నుంచి తిరిగి గనులు, భూగర్భ శాఖాధికారులకే అనుమతులు ఇచ్చే బాధ్యతను అప్పగించారు. ఈ ఏడాది నీటి పారుదల శాఖాధికారులు ఇచ్చే నివేదికల ఆధారంగా కలెక్టరే నేరుగా అనుమతులు ఇవ్వాలని భావిస్తున్నారు. వేసవి కావడంతో పెద్దపల్లి, సుల్తానాబాద్, కాల్వశ్రీరాంపూర్, ఓదెల, మంథని, ముత్తారం, ఎలిగేడు, ధర్మారం, జూలపల్లి, కమాన్‌పూర్ తదితర గ్రామాల్లోని చెరువుల్లో నీటి మట్టాలు తగ్గాయి. చెరువుల ఆయకట్టు కింద వరి పంట సాగు చేస్తుండడంతో వాటికే నీళ్లు సరిపోవడం లేదు. కొన్ని చెరువుల్లో పూర్తిగా నీళ్లు లేకుండా పోయాయి. నెలరోజుల్లో వరి కోతలు పూర్తి కావడంతో పాటు ఎండలకు చెరువులు సైతం ఎండిపోనున్నాయి. ఆ చెరువుల నుంచి మట్టిని తరలించుకుపోవాలని ఇటుక బట్టీల యజమానులు భావిస్తున్నారు. చెరువుల మట్టి కోసం ఇప్పటికే పలువురు ఇటుక బట్టీల యజమానులు గనులు, భూగర్భ శాఖాధికారులకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకవెళ్లారు. గత నెల 19వ తేదీన 'చెరువు మట్టిపై కన్ను' నేతల చుట్టూ ఇటుక బట్టీల యజమానులు అనే శీర్షికన ఆంధ్రజ్యోతి జిల్లా ఎడిషన్‌లో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఏటా నామమాత్రంగా అనుమతులు..ప్రతిఏటా ఇటుక బట్టీల యజమానులు నామమాత్రంగా అనుమతులు పొందుతూ అక్రమంగా పెద్దఎత్తున మట్టిని తరలించుకుపోతున్నారనే విషయమై పలుసార్లు ఆంధ్రజ్యోతిలో కథనాలు ప్రచురించిన విషయం విదితమే. ఈసారి కూడా ఇటుక బట్టీల యజమానులు బడా ప్రజాప్రతినిధులు అండదండలతో చెరువుల మట్టిని అనుమతులకు మేరకు గాకుండా అంతకుమించి తరలించుకుపోవాలని యత్నిస్తున్నట్లు తెలుస్తున్నది. ముందస్తుగానే గనులు, భూగర్భ శాఖలో దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో మట్టి తరలింపునకు అనుమతులు ఇచ్చే విషయమై ఆచితూచి అడుగేయాలని భావిస్తున్నట్లు తెలుస్తున్నది. ఆ మేరకు ప్రస్తుతం జిల్లాలో ఉన్న చెరువులు, కుంటలు ఎన్ని, వాటిలో ఏ మేరకు నీళ్లు ఉన్నాయి, నీళ్లు లేకుండా ఎన్ని ఖాళీగా ఉన్నాయి, ఎన్ని చెరువులు ఎండిపోయాయి, ఎంత పరిమాణంలో పూడిక మట్టి తీయవచ్చు, అసలు మట్టి తీసేందుకు అవకాశాలున్నాయా, లేదా, తదితర అంశాలపై సర్వే చేసి నివేదిక సమర్పించాలని కలెక్టర్ నీటి పారుదల శాఖాధికారులను ఆదేశించడంతో వాళు సర్వే ప్రారంభించారు. అన్ని చెరువుల వద్దకు అధికారులు, సిబ్బంది వెళ్లి సర్వే చేస్తున్నారు. మిషన్ కాకతీయ పథకంలో భాగంగా చాలా చెరువులు, కుంటల్లో కొంత మేరకు మాత్రమే పూడిక మట్టిని తీశారు.

# మిగులు భూమిపై అక్రమార్కుల కన్ను!

నల్గొండ : చింతపల్లి మండలం కుర్మేడ్ శివారు గొల్లపల్లిలో మిగులు భూమిపై కన్నేసిన స్థిరాస్తి వ్యాపారులు గుట్టుచప్పుడు కాకుండా వాటిని హస్తగతం చేసుకోవడంపై దృష్టిపెట్టారు. ఈ విషయాన్ని గ్రామస్థులు ముందే పసిగట్టడంతో వ్యవహారం బెడిసికొట్టింది. చింతపల్లి మండలం కుర్మేడ్ రెవెన్యూ శివారులోని గొల్లపల్లిలో సర్వే నెం.230లో 11 ఎకరాలకు పైగా భూమిని ఆరుగురు రైతులు కలిగి ఉన్నారు. అందులో మూడెకరాలకు పైగా మిగులు భూమి ఉందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. దాన్ని గుర్తించి గ్రామ పంచాయతీకి అప్పగించాలని గతంలోనే అధికారులకు వినతి పత్రాలు అందించారు. కానీ ఫలితం లేకుండా పోయింది. గ్రామస్థుల ఒత్తిడి మేరకు ఇటీవల భూమి కొలత కోసం సర్వే నెం.230లోని ఓ రైతు దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఇక్కడే స్థిరాస్తి వ్యాపారులు చక్రం తిప్పినట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. దేవరకొండ డివిజన్ సర్వేయర్ వంశీ ద్వారా చింతపల్లి తహసీల్దార్ విశాలాక్షి, ఆర్ఐ యాదయ్యకు తెలియకుండా సర్వేకు సిద్ధమయ్యారని పేర్కొంటున్నారు. ఈనెల 11న సర్వే చేపడుతున్నామని, చుట్టుపక్కల రైతులకు ఇవ్వాలని నోటీసులను సర్వేయర్ ధరణి ఆపరేటర్ వెంకటేష్‌కు వాట్సాప్ ద్వారా పంపించారు. ధరణి ఆపరేటర్ తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లలేదు. పైగా స్థానిక వీఆర్ఏ ద్వారా కాకుండా పక్క గ్రామమైన ఉమ్మాపురం వీఆర్ఏ ద్వారా రైతులకు నోటీసులు అందించారు. కాగా, గ్రామంలో గ్రామ కంఠం భూమి లేకపోవడంతో ప్రభుత్వ, సామాజిక అవసరాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గ్రామంలో ఉన్న మిగులు భూమిని సర్వే చేయాలని పలుమార్లు తహసీల్ అధికారులను కోరినా కాలయాపన చేస్తున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. గుట్టుచప్పుడు కాకుండా మిగులు భూమిని కాజేయడానికి కుట్ర చేస్తున్నారని, కొందరు అధికారులు వారికి వత్తాసు పలుకుతున్నారని విమర్శిస్తున్నారు.

సర్వే చేస్తామని చెప్పి తప్పించుకున్నారు:
అల్వాల వెంకటయ్య, రైతు, గొల్లపల్లి

గ్రామంలో ఉన్న వ్యవసాయ భూములను అన్నింటినీ సర్వే చేయాలి. సర్వే నెం.230లో సర్వే కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 11న సర్వే చేస్తున్నట్లు చెప్పిన అధికారులు రాలేదు. రైతులకు వాస్తవంగా ఉండాల్సిన భూమికి మించి ఉంటే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. అనుమానమున్న ప్రతి సర్వేనెంబరుకు కొలతలు వేయాలి.

వాట్సప్ ద్వారా నోటీసులు
వెంకటేష్, ధరణి ఆపరేటర్

గొల్లపల్లిలోని ఓ రైతు సర్వే చేయాలని దరఖాస్తు చేసుకోవడంతో డీఐ వంశీ చరవాణి నుంచి నాకు వాట్సప్ ద్వారా నోటీసులు వచ్చాయి. పైస్థాయి అధికారి కావడంతో ఆదేశాలు పాటించా. చురుకుగా ఉ ండే పక్క గ్రామ వీఆర్ఏ ద్వారా రైతులకు నోటీసులు పంపించాను.

నాకు భూమికి ఎలాంటి సంబంధం లేదు.నా దృష్టికి రాలేదు:విశాలాక్షి, తహసీల్దార్, చింతపల్లిగొల్లపల్లిలో భూ సర్వే విషయం నా దృష్టికి రాలేదు. డివిజన్ సర్వేయర్ రైతులకు పంచాల్సిన నోటీసులను ధరణి ఆపరేటర్‌కు పంపించిన మాట వాస్తవమే. మంగళవారం సర్వే చేయాల్సి ఉండగా చేయలేకపోయాం. పైఅధికారులతో మాట్లాడి వారి సూచనల ప్రకారం సర్వే చేస్తాం.

# బాలభవన్‌కు.. మోక్షం కలిగేనా..!

సూర్యాపేట : చిన్నారుల్లో దాగివున్న సృజనాత్మకను వెలికితీసేందుకు బాలభవన్‌లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. నృత్యం, సంగీతం, చిత్రలేఖనం, టైలరింగ్, యోగా కళలపై శిక్షణను ఇందులో అందిస్తున్నారు. బాలకేంద్రంలో ఏటా విద్యార్థుల సంఖ్యలో గణనీయంగా పెరుగుతూ వస్తోంది. దీంతో బాలకేంద్రాన్ని బాలభవన్‌గా ప్రభుత్వం రెండేళ్ల క్రితం గుర్తించింది. గతేడాది సుమారు 500 మందికి పైగా విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొనడం విశేషం. బాలభవన్ ఏర్పడి రెండేళ్లు కావస్తున్నా.. నిర్మాణానికి నేటికి శంకుస్థాపన పడలేదు. ఇంకా ఇరుకు భవనంలో శిక్షణను ఇవాల్సి వస్తోందని నిర్వహకులు వాపోతున్నారు. గతంలో ప్రభుత్వం స్థల కేటాయింపు, నిర్మాణానికి సుమారు రూ.50లక్షలు మంజూరు చేసింది. నిధులు ఉన్నా నిర్మాణం చేయకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. చిన్నారుల భవిష్యత్తుకు పునాదిలాంటి బాలభవన్ నిర్మాణం చేపట్టాలని పట్టణ వాసులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి భవన నిర్మాణం చేపట్టేలా తగిన చర్యలు తీసుకోవాలని అభిప్రాయ పడుతున్నారు. ఈ నెల 25 నుంచి వేసవి శిక్షణ తరగతులు ప్రారంభం కానుండంతో చిన్నారులకు సరైన వసతులు కల్పించాలని కోరుతున్నారు.

గతేడాది టెంట్ల కిందనే శిక్షణ.. జిల్లా కేంద్రంలోని బాలభవన్‌లో




గతేడాది వేసవి శిక్షణకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కేవలం రెండు తరగతి గదులు ఉండటంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. రెండు తరగతి గదులలో డ్రాయింగ్ వంటి అంశాలపై తర్ఫీదు ఇస్తున్నారు. నృత్యం ఇతర అంశాలను చెట్లు, టెంట్ల కింద ఇస్తుండటంతో విద్యార్థులు ఎండవేడిమికి తాళలేక ఇబ్బందులు పడుతున్నారు.

రెండేళ్లయినా నిర్మాణానికి నోచుకోలేదు
బండి రాధాకృష్ణ, బాలభవన్ పర్యవేక్షకులు

బాల్‌భవన్ ఏర్పాటు అయి రెండేళ్లు అయినా భవనం నిర్మాణం పూర్తి కాలేదు. గతంలో వెయ్యిమందికి పైగా విద్యార్థులు శిక్షణలో పాల్గొన్నారు. పిల్లలకు గదుల సౌకర్యం లేకపోవడంతో టెంట్లు, చెట్ల నీడలో శిక్షణను అందించాం. బాలభవన్‌కు ప్రత్యేక సమ్మర్ క్యాంప్‌కి ప్రభుత్వం నుంచి బడ్జెట్ కేటాయింపులు ఏమి ఇవ్వలేదు. కలెక్టర్ ప్రత్యేక నిధులతో వేసవి శిక్షణ శిబిరం ఏర్పాటు చేస్తున్నాం. ఏప్రిల్ 25 నుంచి 45 రోజుల పాటు తరగతులు కొనసాగుతాయి.

# నేను మీ చరవాణిని..



వరంగల్ : పిల్లలూ.. నేను మీకు తెలుసు కదా.. ముద్దుగా చరవాణి లేదా సెల్‌ఫోన్ అని పిలుస్తుంటారు.. మీ ఇంట్లో కుటుంబ సభ్యుడిగా మారిపోయాను. నేనంటే మీకెంతో ఇష్టం. నాతో ఆడుకోవడానికి ఆసక్తి చూపుతుంటారు.. వీడియోలు చూస్తుంటారు.. చాలా మంది పెద్దలు నన్ను చూస్తే చెడిపోతావని అంటుంటారు. నిజమే.. అదే పనిగా నన్ను చూడడం కూడా సరికాదు.. త్వరలో వేసవి సెలవులు వస్తుంటాయి. ఈ క్రమంలో నా వల్ల కలిగే ప్రయోజనాలను వివరించడానికి మీ ముందుకు వచ్చాను.

నాలో మంచినే తీసుకోండి..

మీ అవసరాలు తీర్చడానికి వచ్చిన ఆధునిక పరికరాన్ని నేను. నాలో మంచి ఉన్నట్లు చెడు కూడా ఉంటుంది. వాటికి దూరంగా ఉండాలి. కొందరు అదే పనిగా గంటల తరబడి నాతో గడుపుతూ సమయాన్ని, ఆరోగ్యాన్ని కోల్పోతున్నారు. నాలో సద్గుణాలనే తీసుకోవాలి. చదువులో, ఉద్యోగంలో, వ్యాపారంలో కొద్దిపాటి సమయం నన్ను వినియోగిస్తే బోలెడంత మేలు చేస్తాను.

విజేతల స్ఫూర్తి పాఠాలు

శాస్త్ర, సాంకేతిక రంగాల్లో సేవలందించిన ప్రముఖుల జీవిత చరిత్రలు, విజేతల గురించి బోలెడంత సమాచారం నాద్వారా తెలుసుకోవచ్చు. విజేతలు, గొప్పవారి ఇంటర్వ్యూలను వినాలి. రోజుకు ఒక గంట సమయం కేటాయించి మన మహనీయుల గురించి తెలుసుకోవాలి. మీలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.. భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవచ్చు. గూగుల్‌లోకి వెళ్లి శాస్త్రవేత్తల పేర్లు, స్వాతంత్ర్య సమరయోధుల వివరాలు నమోదు చేసి వెతికితే అనేక సమాచారం వస్తుంది.సంగీతం, సరిగమలు నేర్చుకోవచ్చు

ఇంట్లో ఒంటరిగా గడపకుండా ఆటలు, పాటలపై ఆసక్తి పెంచుకుంటే ఉల్లాసంగా ఉంటారు. సంగీతం, నృత్యం, తదితర తరగతులు అంతర్జాలం ద్వారా నేర్పిస్తుంటారు. ఉదయం లేదా సాయంత్రం సమయంలో ఒక గంట పాటు చరవాణిలో ఆన్‌లైన్ ద్వారా నేర్చుకోవచ్చు.

వరంగల్ ఉమ్మడి జిల్లాలో పలువురు సంగీత గురువులు ఆన్‌లైన్‌లో శిక్షణ ఇస్తుంటారు. వయోలిన్, కూచిపూడి తదితర శిక్షణ తరగతులకు ఇంట్లో నుంచే హాజరుకావొచ్చు.

గిటార్, కర్ణాటక వాయిద్యం

హనుమకొండ నయీంనగర్‌లో మ్యూజిక్ ఇనిస్టిట్యూట్లో ప్రతి సోమవారం నుంచి శనివారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 5 నుంచి 8 వరకు ఆన్‌లైన్ తరగతులు నిర్వహిస్తున్నారు. గిటార్, కీబోర్డు, కర్ణాటక గాత్రం నేర్పిస్తున్నారు. ప్రస్తుతం 20 మంది విద్యార్థులు ఇంట్లో నుంచే ఈ తరగతులకు హాజరవుతున్నారు.

పత్రికలు, పురాణ కథలు

పురాణ కథలు, పత్రికలు చదువుకోవచ్చు. పిల్లలకు పత్రికలు చదివించడం అలవాటు చేస్తే సమాజంలో జరుగుతున్న అంశాలపై అనేక విషయాలు తెలుసుకుంటారు. మీకు కావాల్సిన పుస్తకాలన్నీ క్షణాల్లో మీ ముందు ఉంచుతాను. చదివిన కథలు, తెలుసుకున్న అంశాలను స్వహస్తాలతో రాస్తే నైపుణ్యం పెరుగుతుంది.

యూట్యూబ్ ద్వారా ప్రయోగాలు

సాధారణంగా వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించినప్పుడు మాత్రమే విద్యార్థులు గురువు పర్యవేక్షణలో ప్రాజెక్టులు రూపొందిస్తారు. నా ద్వారా యూట్యూబ్‌లో వెతికితే అనేక ఆవిష్కరణలు కనిపిస్తాయి. ఇంట్లోనే ప్రాజెక్టులు తయారు చేయవచ్చు. విజ్ఞానం పెంచుకోవచ్చు. అమ్మా, నాన్నలు గురువులుగా మారి యూట్యూబ్, గూగుల్ లాంటి సామాజిక మాధ్యమాల్లో వెతికి ప్రయోగాలను తయారు చేయించాలి. ఇవి పిల్లల్లో సృజనాత్మకత పెంచుతాయి.

భూమండలం గురించి తెలుసుకుంటున్నాను
పాక వివేక్, 7వ తరగతి విద్యార్థి, నక్కలగుట్ట

అరపూట బడులు మొదలైన రోజు నుంచి ఇంటికి వచ్చాక రోజూ చరవాణి ద్వారా గంట సమయం పాటు భూమండలం గురించి తెలుసుకుంటున్నాను. గూగుల్‌లో వెతికితే భూమిపై ఉన్న జీవులు, సముద్రాలు, అడవులు ఇలా అనేక అంశాలు తెలుస్తున్నాయి. అమ్మా, నాన్న కేవలం చదువు గురించే సెల్‌ఫోన్ చూసేందుకు అనుమతిస్తారు.

మంచి విషయాలు నేర్చుకోవాలి
డాక్టర్ మాగంటి శేషుమాదవ్, పిల్లల వైద్య నిపుణులు

చరవాణుల్లో గంటల తరబడి వీడియోలు చూడటం, ఆటలు ఆడటం ఆరోగ్యానికి మంచిది కాదు. వీటి ద్వారా విజ్ఞానం పెంపొందించే అంశాలు నేర్చుకుంటే చురుకుదనంతో పాటు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవచ్చు.

# నీలగిరి నిప్పుల కొలిమి



నల్గొండ : ఉమ్మడి నల్గొండ జిల్లాలో భానుడు నిప్పుల కొలిమిలా మండుతున్నాడు. వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఎండ తీవ్రత నెత్తిన నిప్పుల కుంపటిగా మారడంతో ఉమ్మడి నల్గొండ జిల్లాలో 40కి పైగా మండలాలను వాతావరణ శాఖ అధికారులు ఆరెంజ్ జోన్ (ఎండ తీవ్రత ప్రాంతాలుగా) గుర్తించారు. రానున్న నాలుగు రోజుల్లో ఎండలు మరింత ముదురుతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. విద్యాసంస్థలకు వేసవి సెలవులు రావడంతో పిల్లలను ఎండలో ఆడుకోనీయకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని వైద్యులు సూచిస్తున్నారు. మధ్యాహ్నంవేళ తప్పనిసరి అయితేనే బయటకు వెళ్లాలని, ఎండ వేడిమి నుంచి రక్షణకు కనీస జాగ్రత్తలు పాటించాలని కోరుతున్నారు. ఎండలు ఇప్పుడే ఇలా ఉంటే వచ్చే మే నెలలో ఎలా ఉంటాయోనని జనంలో ఆందోళన మొదలైంది.

కరెంటు వినియోగంపై ప్రభావం

సూర్య ప్రతాపంతో ఉపాధిహామీ, వ్యవసాయ కూలీలు పనులకు, విద్యార్థులు పాఠశాలలకు వెళ్లాలంటే జంకుతున్నారు. ఉదయం 10 గంటలకే ఎండ తీవ్రత పెరుగుతోంది. వేడి గాలులు, ఉక్కపోతలతో ప్రజలు, వ్యాపారులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎండ వేడిమి నుంచి ఉపశమనానికి ప్రజలు కూలర్లు, ఏసీలు, ఫ్యాన్లు ఉపయోగించడంతో విద్యుత్తు వినియోగం భారీగా నమోదవుతోంది. నల్గొండ జిల్లాలో సాధారణ రోజుల్లో 11 మిలియన్ యూనిట్లు (మి.యూ.) వినియోగం ఉండగా, ప్రస్తుతం 12.46 మి.యూ.కు పెరిగింది. ఉమ్మడి జిల్లాలో పరిశీలిస్తే సాధారణ వినియోగం 22.3 మి.యూ. నుంచి 32 మి.యూ.కు పెరిగింది.

జాగ్రత్తలే రక్ష

నిప్పుల కొలిమికి ఉమ్మడి జిల్లా పేరు పడింది. నీలగిరిలో గుట్టల ప్రభావంతో ఎండల తీవ్రత అధికంగా ఉంటుంది. దీంతో చాలా వరకు వడదెబ్బ ప్రభావం చూపనుంది. గత ఏడాదిలో వడదెబ్బతో పలువురు మృతి చెందిన విషయం తెలిసిందే. దీంతో వైద్య ఆరోగ్యశాఖ జాగ్రత్తలు, ఆహార నియమాలు సూచిస్తోంది. నీరు, మజ్జిగ, పళ్ల రసాలు అధికంగా తీసుకోవాలని, పుచ్చకాయ, కర్బూజా వంటి పండ్లను తినాలని పేర్కొంటోంది. సాధ్యమైనంతవరకు ఉదయం, సాయంత్రం వేళల్లోనే బయట పనులు పూర్తి చేసుకోవాలని, శరీరానికి వేడి తగలకుండా చూసుకోవాలని సూచిస్తోంది. బయటలకు వెళితే తలకు టోపీ, రుమాలు చుట్టుకోవాలని, తెలుపురంగుతో కూడిన దుస్తులు ధరించాలని, వడదెబ్బ తగిలినట్లు భావిస్తే వెంటనే ఆస్పత్రికి వెళ్లాలని కోరుతోంది. దప్పిక వేసే వరకు వేచి చూడకుండా తరచూ నీరు తాగాలని సూచిస్తోంది.

ఎండలు మండింది ఇక్కడే

ఉమ్మడి జిల్లాలో 41 డిగ్రీల నుంచి 43.5 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న పలు మండలాలను వాతావరణ శాఖ ఆరెంజ్ జోన్‌లో చేర్చింది. అత్యధికంగా కట్టంగూరులో 43.5, చందంపేట మండలం తెల్దేవరపల్లిలో 43.2, బొమ్మలరామారంలో 42.9 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదైన మండలాలివే.. సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్, మునగాల, నేరేడుచర్ల, మోతె.

నల్గొండ జిల్లా కట్టంగూరు, చందంపేట, నేరేడుగొమ్ము, తిప్పర్తి, త్రిపురారం, నల్గొండ, నిడమనూరు, కనగల్, నకిరేకల్, మిర్యాలగూడ, దామరచర్ల, నార్కట్‌పల్లి, నాంపల్లి.

యాదాద్రి జిల్లాలో బొమ్మలరామారం, ఆత్మకూరు(ఎం), మోత్కూరు, వలిగొండ, చౌటుప్పల్, భువనగిరి, రామన్నపేట, బీబీనగర్, గుండాల, రాజపేట.

నోరు తడి ఆరనీయొద్దు
డాక్టర్ రాపోలు అనిల్‌కుమార్, జనరల్ ఫిజిషియన్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, నల్గొండ

మధ్యాహ్నం ఎండలో బయటకు వెళ్లకపోవడం మంచిది. తప్పనిసరి అయితే తేలికపాటి తెల్లని వస్త్రాలు ధరించాలి. తలకు తువ్వాలు లేదా టోపీ ధరించాలి. నోరు తడి ఆరకుండా నీరు తాగాలి. పండ్ల రసాలను సేవించాలి. అలసట, నీరసం అనిపిస్తే శరీరాన్ని చల్లని వస్త్రంతో తుడవాలి. ఉప్పు కలిపిన నిమ్మరసం, వీలుంటే ఓఆర్ఎస్ ద్రావణం అందించాలి. డీహైడ్రేషన్ లక్షణాలు ఉంటే సమీపంలోని వైద్యులను సంప్రదించాలి.

# శిశు మరణాలు తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు

చౌటుప్పల్ : శిశు మరణాలను తగ్గించేందుకు తల్లిపాల కేంద్రాలు, నవజాత శిశు సంరక్షణ కేంద్రాలు అదనంగా ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ పిల్లల ఆరోగ్యం, టీకాల సంయుక్త సంచాలకురాలు డాక్టర్ సుధీర తెలిపారు. చౌటుప్పల్ సామాజిక ఆసుపత్రిలోని నవజాత శిశు సంరక్షణ కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ కేంద్రంలో నమోదైన శిశువులు, వారికి అందిస్తున్న సేవల రిజిష్టరును పరిశీలించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో శిశువులను అతి జాగ్రత్తగా సంరక్షించాలని సూచనలిచ్చారు. మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వెయ్యి మంది శిశువులు జన్మిస్తే వారిలో ఏడాదిలోపు 21 మంది వివిధ కారణాలతో మరణిస్తున్నారని తెలిపారు. శిశు మరణాల సంఖ్యను పదిలోపు పరిమితం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు వెల్లడించారు. రాష్ట్రంలో 41 నవజాత శిశు సంరక్షణ కేంద్రాలు నిర్వహిస్తున్నామని, మరో ఆరు నెలల్లో భువనగిరి సహా కొన్ని ప్రాంతాల్లో తొమ్మిది కొత్త కేంద్రాలను ప్రారంభించనున్నట్టు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో నాలుగు తల్లిపాల కేంద్రాలున్నాయని, డిసెంబరు నాటికి మరో ఆరు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామని వివరించారు.

# సమయాన్ని వాడుకుందాం.. ఉన్నతంగా ఎదుగుదాం!

నల్గొండ :పదోతరగతి మన జీవిత గమ్యానికి కూడలి వంటిది. ఎస్సెస్సీ అర్హతతో ఎంచుకునే కోర్సులే భవితవ్యాన్ని నిర్దేశిస్తాయి. ఈ నేపథ్యంలో దాదాపుగా నెలన్నర విలువైన సమయాన్ని మానసికోల్లాసానికి కేటాయిస్తూనే మంచి భవిష్యత్తుకు ప్రణాళిక రచించుకోవాలి. ఎంచుకునే కోర్సు జీవితంలో కుదురుకోవడానికి అవసరమైన ప్రాథమిక పరిజ్ఞానం అలవర్చుకోవాలి.బడిలో పూర్వతరగతి విషయ బోధనతో అనుసంధానించి నేర్పిస్తారు. పది తర్వాత ఆ పరిస్థితి కళాశాలలో స్వయంగా నేర్చుకోవాల్సి ఉన్నందున అందుకు అవసరమైన నైపుణ్యం ముందే పెంపొందించుకోవాలి. ఉన్నత విద్యలో చదవాల్సిన విషయాలు ఎక్కువ ఉన్నందున సమయపాలన పాటించాలి. అందుకు రోజులోని 24 గంటలు విభజించాలి.

ఉదయం 5-6: నిద్రలేచి కాలకృత్యాలు తీర్చుకున్నాక తేలికపాటి వ్యాయామం చేయాలి. కొంత సమయం దినపత్రిక చదవడానికి సమయం కేటాయించాలి.

6-9: స్నానం, అల్పాహారం పూర్తిచేసుకోవాలి. ఈ మధ్యలోనే పదోతరగతి వరకు ఏయే సబ్జెక్ట్‌ల్లో బలహీనంగా ఉన్నామో గుర్తించి అందులో మెరుగవ్వడానికి ప్రయత్నించాలి.

9-11.30: ఈ సమయాన్ని నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి ఉపయోగించాలి.

11.30-12: నేర్చుకున్నవన్నీ పునశ్చరణ చేసుకోవాలి.

12-12.30: భోజన సమయం.

12.30-1.30: స్వల్ప నిద్ర.

1.30-4: ఈ సమయంలో పదితో అర్హత ఉన్న ప్రవేశ పరీక్షలకు సిద్ధమవడానికి, ఉన్నత చదువులకు వెళ్లేందుకు ఉపయుక్తమైన వాటిపై ప్రాథమికఅవగాహన, పదిలో గణితం, భౌతిక, రసాయన శాస్త్రాలతోపాటు ఆంగ్లం తదితర అంశాలపై కసరత్తు చేయాలి.

4-6: టీ బ్రేక్. ఈ సమయాన్ని కాస్త ఆటవిడుపు కోసం కేటాయించాలి. స్నేహితులతో మాట్లాడటం, నీడపట్టు ఆటలకు కేటాయించాలి. కుటుంబ సభ్యులతో గడపడం.

6-7.30: సాయంత్రం వాకింగ్, స్విమ్మింగ్ వంటి బహిరంగ ప్రదేశాల్లో శారీరక శ్రమ కలిగించే ఆటలపై దృష్టి సారించాలి.

7.30-8.30: భాష, విషయ పరిజ్ఞానం పెంపొందించేలా పుస్తక పఠనానికి కేటాయించాలి. చేతిరాత మెరుగుపర్చుకోవడానికి సాధన చేయాలి.

8.30-9.30: ఇంట్లోనే కుటుంబ సభ్యులతో కాలక్షేపం, భోజనం.

10.00: నిద్రకు ఉపక్రమించడం.

ఏమేమి నేర్చుకోవాలంటే..

పది పూర్తవగానే ఇంటర్, పాలిటెక్నిక్ వంటి కోర్సుల్లోకి ప్రవేశిస్తారు. ఇంటర్‌లో సైన్స్, ఆర్ట్స్ విభాగాలు ఉండగా ఎక్కువ మంది ఇంజినీరింగ్, లైఫ్‌సైన్సెస్ వైపు మొగ్గు చూపుతారు. ఏ కోర్సు ఎంపిక చేసుకున్నా.. చివరికి వారి లక్ష్యానికి సంబంధించిన విద్యాభ్యాసానికి దిగువ అంశాలు ప్రాథమిక పరిజ్ఞానం అందించడానికి దోహదం చేస్తాయి.

కంప్యూటర్‌లో ప్రాథమిక అంశాలు, టైపింగ్, క్లిష్టమనుకునే సబ్జెక్టులపై ట్యూషన్, స్పోకెన్ ఇంగ్లిష్ తదితరాలపై అవగాహన పెంపొందించుకోవాలి. అందుకు ఆయా రంగాల కేంద్రాలను సందర్శించాలి. ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది చికిత్స అందించే విధానం, వాహనాల మరమ్మతులు, బ్యాంకుల్లో లావాదేవీల ప్రక్రియ, సమీపంలో పరిశ్రమలు, హోటళ్లలో ఆహారం సిద్ధపరిచే విధానం.. ఇలా ప్రతి రంగంలో ప్రాథమిక విషయాలు తెలుసుకోవాలి.

విశ్లేషణ సామర్థ్యాన్ని మెరుగుపరుచుకోవాలిఎండి.అబ్బాస్‌అలీ, ప్రధానోపాధ్యాయులు, జడ్పీ ఉన్నత పాఠశాల, అడవిదేవులపల్లి

వేసవి సెలవులను విద్యార్థులు కొన్ని నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి ఉపయోగించుకోవాలి. ఇంటర్‌లో ఇంటికి, తల్లిదండ్రులకు దూరంగా ఉండాల్సి వస్తుంది. అందుకు మానసికంగా సిద్ధపడాలి. భాష, సమాచార నైపుణ్యాలు పెంచుకోవడానికి పుస్తక పఠనం వంటివి అలవర్చుకుంటే మంచిది. ముఖ్యంగా గణితం మౌలిక భావనలు నేర్చుకోవాలి. ప్రతి విషయాన్ని విశ్లేషించి జవాబు రాయగల నైపుణ్యం పెంచుకుంటే ప్రయోజనం. వ్యక్తిత్వ వికాస పాఠాలు వినాలి. సెలవులను సమర్థంగా వినియోగించుకుంటే ఉన్నత చదువుల్లో రాణించడానికి ఆస్కారముంటుంది.

# అగ్ని ప్రమాదాల వేళ.. అప్రమత్తతే శ్రీరామరక్ష

భువనగిరి : వేసవిలో అగ్నిప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. పౌరులు అప్రమత్తంగా లేని సమయంలో ప్రమాదాలు సంభవించి ఆస్తులు బూడిదవుతుంటాయి. ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏటా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహిస్తుంటారు. జిల్లాలో శుక్రవారం ప్రారంభం కానున్నాయి. ఈ నెల 20 వరకు ప్రజలను చైతన్యం చేయనున్నారు.

ఈ రోజే ఎందుకంటే...ప్రతి ఏడాది ఏప్రిల్ 14వ తేదీన జాతీయ అగ్నిమాపక సేవా దినోత్సం నిర్వహిస్తూ వారంరోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. 1944 ఏప్రిల్ 14న ముంబయిలో విక్టోరియా డాక్ యార్డులో అగ్నిప్రమాదం సంభవించి 66 మంది అగ్నిమాపక సిబ్బంది, సుమారు 800 మంది ప్రజలు చనిపోయారు. వారి స్మారకార్థం జాతీయ అగ్నిమాపక దినోత్సవం ప్రభుత్వం నిర్వహిస్తోంది.

మండల స్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించనున్నారు. ప్రతిభ కనబర్చిన వారిని జిల్లా స్థాయి ఎంపిక చేసి చివరిరోజు బహుమతులు ప్రదానం చేయనున్నారు. ఈ పోటీలతో పాటు సినిమా థియేటర్లలో ఫైర్ సేఫ్టీ వీడియోలను ప్రదర్శనకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

నిర్వహణ ఇలా.. ఏప్రిల్ 14న అగ్నిమాపక కేంద్రాల్లో శాఖ జెండా ఆవిష్కరణ, అనంతరం విధి నిర్వహణలో అసువులు బాసిన అగ్నిమాపక దళ సిబ్బందికి నివాళులర్పించి సంతాప కార్యక్రమం నిర్వహిస్తారు. అనంతరం ఆయా స్టేషన్లలో ఉండే అగ్నిమాపక నియంత్రణ పరికరాలు, వాహనాలు ప్రజలు సందర్శించేందుకు వీలుగా ప్రదర్శన ఏర్పాట్లు చేస్తారు.

15వ తేదీన రద్దీ ప్రాంతాలైన బస్టాండ్, రైల్వేస్టేషన్, పార్కులు, మార్కెట్ యార్డుల వద్ద అగ్ని ప్రమాదాల సంభవించే తీరు, తీసుకోవాల్సిన జాగ్రత్తల, మంటలు ఆర్పే విధానం వివరించనున్నారు.

16న ఆసుపత్రుల్లో అగ్నిమాపక పరికరాల తనిఖీలు, అక్కడ ప్రమాదాలు జరిగితే ఫైర్‌డ్రిల్, ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్ గురించి అవగాహన కల్పిస్తారు.

17న గృహాలు, అపార్ట్‌మెంట్లలో జరిగే ప్రమాదాలపై వివరిస్తారు. ఎల్పీజీ భద్రత, విద్యుత్తు ఉపకరణాల వల్లే జరిగే ప్రమాదాల గురించి తెలుసుకోవడం, ఆయా వస్తువుల మరమ్మతుకు గురైతే గుర్తించే విధానం చెబుతారు.

లి 18, 19వ తేదీల్లో పరిశ్రమలు, పెట్రోల్‌బంక్‌లు, గోదాములు, వ్యాపార సముదాయాలు, విద్యాసంస్థలు, ఫంక్షన్‌హాళ్లలో అగ్నిమాపక పరికరాల బిగింపు, తనిఖీలతోపాటు అక్కడ సంభవించే ప్రమాదాలు విద్యుత్తు, పెట్రోలు, డీజిల్, కిరోసిన్, గ్యాస్ లీకేజీల వల్ల అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అప్రమత్తత గురించి మాక్‌డ్రిల్, కార్బన్ డై ఆక్సైడ్, డ్రై కెమికల్ పౌడర్‌లను ఉపయోగించి మంటలను ఆర్పే విధానం గురించి వివరించనున్నారు.

20న అగ్నిమాపక శాఖలో ఉన్నతాధికారులు, ఫైర్‌సేఫ్టిలో ఉండే భద్రతాపరమైన సలహాలు అందించే వారితో సదస్సులు నిర్వహించనున్నారు.

వారం రోజుల పాటు..పులి జయకృష్ణ, డీఎఫ్‌వో, యాదాద్రి భువనగిరి

# జలమే బలం.. పొదుపే మంత్రం

కొత్తగూడెం :ఇంట్లో నల్లా తిప్పి నీళ్లు పట్టుకోవడం పెద్ద కష్టం కాకపోవచ్చు. కానీ ఆ నీళ్లు ఎక్కడ్నుంచి సరఫరా అవుతున్నాయి? ఎంతదూరం నుంచి పట్టణాలకు చేరుతున్నాయి? ప్రతి లీటరు సేకరించి శుద్ధి చేయడానికి ఎంత ప్రజాధనం ఖర్చవుతుంది? నిత్యం ఏమేరకు జలాలు వృథా అవుతున్నాయి? అని ఆలోచిస్తే నీటి విలువెంతో అవగతం అవుతుంది. ఇదంతా ప్రజలకు విడమర్చి చెబితే కచ్చితంగా ఫలితం ఉంటుందని పురపాలక శాఖ భావిస్తోంది. వృథా అడ్డుకట్టకు ఈ సీజన్‌లో 'అవగాహన మంత్రం' ప్రయోగిస్తోంది. పట్టణాల్లో తాగునీటి వృథా ఎక్కువగా ఉంది. దీన్ని అరికట్టడానికి రాష్ట్ర పురపాలక శాఖ (సీడీఎంఏ) ఈ ఏడాది వేసవిలో కొత్త ప్రయోగం చేస్తోంది. ఎక్కువ నీటి వృథా జరుగుతున్న ఇళ్లను గుర్తించి, వారికి కౌన్సెలింగ్ ఇవ్వడం ద్వారా సత్ఫలితాలు రాబట్టాలని చూస్తోంది. ఖమ్మం, భద్రాద్రి జిల్లాల పరిధిలోని ఏడు పురపాలక సంఘాలు, ఒక నగరపాలక సంస్థ ఉంది. వాటి పరిధిలో 232 వార్డులున్నాయి. ఆయా వార్డుల్లో ఉన్న భవనాల సంఖ్య 1,95,690. ఒక్కో పురపాలకంలో తొలుత ఐదు వార్డులను.. ప్రతి వార్డుల్లో 500 చొప్పున నివాసాలు ఎంపిక చేయనున్నారు. ఆయా కుటుంబాలకు కౌన్సెలింగ్ ఇవ్వనున్నారు. ప్రధానంగా మురికివాడలు, శివారు ప్రాంతాల్లో దృష్టి సారించనున్నట్లు ఆ విభాగం అధికారులు చెబుతున్నారు. రెండు మూడ్రోజుల్లో ప్రక్రియను ప్రారంభించనున్నారు.

ఇదీ.. పరిస్థితి..పట్టణాల్లో సరఫరా సమయంలోనే నల్లా నీళ్లు భారీగా



వృథా అవుతున్నాయి. శివారులో అయితే సాధారణ రోజుల్లో గంట నుంచి గంటన్నర వరకు నీటి సరఫరా జరుగుతుంది. చాలా కాలనీల్లో ఇళ్లకు ప్రత్యేకంగా సంపులు లేవు. వచ్చే నీటిని బిందెలు, డ్రమ్ముల్లో అప్పటికప్పుడు పట్టుకోవాలి. ఆ తర్వాత నల్లాలను బంద్ చేయాలి. అయితే చాలామంది ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కొందరు పైపులు బిగించి ఇంటి ఆవరణ, ఇంటి ముందున్న రోడ్లను శుభ్రం చేసుకుంటున్నారు. ఇంకొందరు మొక్కలకు పడుతున్నారు. పలువురు ద్విచక్రవాహనాలు, కార్లు శుభ్రం చేస్తున్నారు. ఫలితంగా ఎగువ ప్రాంతాల్లో సరిగా నీళ్లు అందని పరిస్థితి దాపురిస్తోంది. వృథాను అరికడితే ఎద్దడిని ఎదుర్కొంటున్న కాలనీలకు మళ్లించడానికి అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రతి నీటి బొట్టు సద్వినియోగమయ్యేలా చూడాలని అధికారులు భావిస్తున్నారు.

ఏదైనా ఇంటి నుంచి నీరు వృథాగా పోతున్నట్లు గుర్తిస్తే వెంటనే అప్రమత్తం చేస్తారు. జాగ్రత్తలు తెలియజేస్తారు. నీటి విలువపై కౌన్సెలింగ్ ఇస్తారు.

ఇలా పలుమార్లు అవగాహన కల్పించడం ద్వారా మార్పు వస్తుందని అధికారులు భావిస్తున్నారు.

ఆ తర్వాత మిగతా వార్డుల్లోనూ మరికొన్ని కాలనీలను ఎంపిక చేసి ఇదే తరహా చర్యలు చేపట్టనున్నారు.

తీసుకోనున్న చర్యలివే...

ప్రస్తుతం రెండు జిల్లాలోని ప్రధాన పట్టణాల పరిధిలో రోజుకు దాదాపు 341 ఎంఎల్‌డీల తాగునీరు డిమాండ్ ఉంది. కేవలం 260 ఎంఎల్‌డీలు మాత్రమే సరఫరా చేయగలుగుతున్నారు.

నీటి సరఫరాకు 35 మెగావాట్ల విద్యుత్తు వినియోగిస్తున్నారు. ప్రతినెలా విద్యుత్తు బిల్లుల కింద చెల్లిస్తున్న మొత్తం రూ. 1.15 కోట్లు.

ఈ లెక్కన ప్రతి 1,000 లీటర్ల సరఫరాకు చేస్తున్న వ్యయం సుమారు రూ. 50.

సరఫరా చేస్తున్న నీటిలో సుమారు 40 శాతానికి కనీస లెక్కలు ఉండటం లేదు. 20 శాతం లీకేజీలు, మిగతా మొత్తం అక్రమ నల్లాలు, మోటార్లు బిగించడం, అనవసర వృథాగా లెక్కిస్తున్నారు.

ఈ నేపథ్యంలో నీటి వృథాను గుర్తించి పొదుపుగా వాడుకోవాల్సిన అవసరంపై అవగాహన కల్పించనున్నారు.

తొలుత ఎంపిక చేసిన వార్డుల్లో స్థానిక స్వయం సహాయక సంఘాల సభ్యులు, పంపు ఆపరేటర్లు, సిబ్బందితో కలిసి అధికారులు పర్యటిస్తారు. నీటి సరఫరా జరిగే సమయంలో సుమారు 500 ఇళ్లల్లో పరిస్థితిని పరిశీలిస్తారు. ఆయా నివాసాల్లో నీళ్లు ఏఏ మార్గాల్లో వృథా అవుతున్నాయి? ఎవరైనా వాహనాలు శుభ్రం చేస్తున్నారా? మురుగు కాల్వలోకి వదిలేస్తున్నారా? అనేది చూస్తారు.

# పసుపు రంగు మిరప భలే



ఖమ్మం : తెలుగు రాష్ట్రాల్లో పండించే వాణిజ్య పంటల్లో మిరపకు మంచి డిమాండ్ ఉంది. ప్రపంచం మొత్తం మీద మిరపలో 400 రకాలు ఉన్నట్లు గుర్తించారు. వీటిలో తెలంగాణలో అత్యధిక రకాలను సాగు చేస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రస్తుతం ఎరుపు రంగు రకాలైన తేజా, లావులు, చపాటాలను సాగు చేస్తున్నారు. ఇటీవల కొంతమంది రైతులు పసుపు రంగు మిరపపై ఆసక్తి చూపుతున్నారు. ఖమ్మం జిల్లాలోని తిరుమలాయపాలెం, ఏన్కూరు మండలాల్లో ఈ రకం సాగు చేశారు. క్వింటాకు రూ.35 వేల నుంచి రూ.40 వేల వరకు ధర ఉంటుందని రైతులు భావిస్తున్నారు.

మార్కెట్లో డిమాండ్ ఉందని...

మార్కెట్‌లో ఈ రకానికి డిమాండ్ ఉండటం, చీడ పీడలు, ఎరుపు రంగు రకాలతో పోలిస్తే కొద్దిగా తక్కువ ఉండటం సాగుకు కారణం. ముఖ్యంగా పసుపు మిరపను పంజాబ్, దక్షిణ కశ్మీర్‌లో రైతులు ఎక్కువగా సాగు చేస్తున్నారు. ఈ రకాన్ని పచ్చళ్ల తయారీ, సాస్‌లు, సూప్‌లు, కూరల్లో, ఔషధాల తయారీలో వాడుతున్నారు. యాంటీ బ్యాక్టీరియల్, నొప్పులు తగ్గించే ఔషధ గుణాలున్నాయని పరిశోధనల్లో తేలింది. ఊబకాయుల్లో కొలెస్ట్రాల్ తగ్గించటంలో ప్రముఖ పాత్ర పోషిస్తోంది. ఈ రకంలో విటమిన్-సి, విటమిన్-ఎ సమపాళ్లలో ఉన్నాయి. మిరప కాయలకు క్యాప్సాథిన్ అనే కెరోటినాయిడ్ వల్ల ఎరుపు రంగు వస్తుంది. పసుపు రంగు రావటానికి బీటా కెరొటీన్, బీటా క్రిప్టో జాంతిన్ అనే కెరొటినాయిడ్‌లు కారణమని మధిర ఉద్యానశాఖ అధికారి వేణు తెలిపారు.

సాధారణ మిరప సాగులానే...

పసుపు మిర్చి కూడా ఇంచుమించు ఎరుపు రంగు మిరప సాగులానే ఉంటుంది. దీన్ని ఎక్కువగా ఎండు మిరపగా ఉపయోగిస్తారు. దీనిలో లావులు, సన్నాలు రకాలున్నాయి. కొన్ని ప్రైవేటు కంపెనీలకు చెందిన విత్తనాలు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. నాటిన రెండు నెలలకు పూత రావటం మొదలవుతుంది. తరువాత నెలకు దిగుబడి వస్తుంది. కాయలు ఆకుపచ్చ నుంచి పసుపు రంగుకు మారిన వెంటనే కోస్తే ఎండిన తర్వాత తొడిమ ముడత పడక, కాయలకు మంచి నిగారింపు వస్తుంది. కాయ నాణ్యత, దిగుబడులు పెరగాలంటే వీలైనన్ని సార్లు కోతలు కోయాలి. దిగుబడి ఎకరానికి 15 నుంచి 20 క్వింటాళ్ల వరకు వస్తుంది.

జిల్లాలో ప్రయోగాత్మక సాగు...

తిరుమలాయపాలెం మండలం తిప్పారెడ్డిగూడేనికి చెందిన రైతు ఉపేందర్ ఈ ఏడాది ముప్పాతిక ఎకరంలో పసుపు రంగు మిరప సాగు చేశారు. మొత్తం 8 వేల మొక్కలు వేసి 15 క్వింటాళ్ల దిగుబడి సాధించారు. ఏన్కూరు మండలం జన్నారానికి చెందిన కొండపల్లి నరేశ్ ఒక ఎకరంలో పసుపు రంగు మిరపను సాగు చేశారు. పెట్టుబడి ఎకరానికి రూ.లక్ష వరకు కాగా ఇప్పటి వరకు 10 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. ఇంత వరకు సరకును విక్రయించలేదు. శీతల గిడ్డంగిలో నిల్వ ఉంచారు. గుంటూరు/వరంగల్ విపణిలో విక్రయించాలనే ఆలోచనలో ఉన్నారు. యూట్యూబ్‌లో చూసి విత్తనాలను కొనుగోలు చేసి ప్రయోగాత్మకంగా సాగు చేశారు.

ఆసక్తి చూపుతున్న రైతులు

అనసూయ, జిల్లా ఉద్యాన, ..పట్టుపరిశ్రమ అధికారి, ఖమ్మం..కొత్త రకం పసుపు రంగు మిరపపై కొంతమంది రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఇద్దరు ప్రయోగాత్మకంగా సాగు చేశారు. ఇది విజయవంతమైతే మరి కొంతమంది సాగు చేసే అవకాశం ఉంది. ఈ పంట సాగుకు ఇక్కడి నేలలు అనుకూలంగా ఉన్నాయి. దిగుబడి, మార్కెటింగ్ తదితర సౌకర్యాలను దృష్టిలో పెట్టుకుని కొత్త రకం పంటలను సాగు చేయడం మంచిది.

# తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి

వరంగల్ : నగరంలో రానున్న రోజుల్లో ఎండల తీవ్రత ఉంటుందని నిపుణుల హెచ్చరికలతో తాగునీటి సరఫరా గ్రేటర్ వరంగల్, పబ్లిక్ హెల్త్ ఇంజినీర్లు ప్రత్యేక దృష్టి సారించారు. ధర్మసాగర్ చెరువులో నిల్వ ఉన్న తాగునీళ్లు రంగు మారకుండా ఉండేందుకు నిరంతరం పరిశీలన చేయాలని గ్రేటర్ వరంగల్ నీటి సరఫరా సలహాదారు, మెట్రో వాటర్ బోర్డు విశ్రాంత సీఈ రవికుమార్ సూచించారు. దీనిలో భాగంగా రెండు శాఖల ఇంజినీర్లు ధర్మసాగర్ చెరువును సందర్శించారు. దేవాదుల ప్రాజెక్టు నుంచి గోదావరి నదీ జలాల పంపింగ్ కొనసాగుతున్నందున బురద నీరు నగరానికి సరఫరా కాకుండా చూడాలని నిర్ణయించారు. ఎండలు ముదిరితే చెరువులో నిల్వ ఉన్న తాగునీళ్లు రంగు మారే అవకాశం ఉంటుందని, ముందస్తుగా రోజూ బ్లీచింగ్ పొడి చల్లాలని సూచించారు. ఉష్ణోగ్రత పెరిగితే తాగునీరు



పచ్చగా మారకుండా ఆలం, బొగ్గు, ఇతర రసాయనాలు మోతాదు ప్రకారం కలపాలని, ధర్మసాగర్ చెరువు నుంచి వడ్డేపల్లి, కేయూసీ, దేశాయిపేట ఫిల్టర్‌బెడ్‌కు పంపింగ్ చేస్తున్న శుద్ధిచేయని నీటిని నిరంతరం పరీక్షించాలని డీఈ, ఏఈలను ఆదేశించారు.

తాగునీటి శుద్ధీకరణ పరిశీలన

విశ్రాంత సీఈ రెండు రోజులుగా హనుమకొండ వడ్డేపల్లి, కేయూసీ, వరంగల్ దేశాయిపేట తాగునీటి శుద్ధీకరణ కేంద్రాలను పరిశీలించారు. ధర్మసాగర్ నుంచి శుద్ధిచేయని నీళ్ల పరిస్థితి, తాగునీటి శుద్ధీకరణ ఎలా జరుగుతుందని ఇంజినీర్లను అడిగి తెలుసుకున్నారు. మూడు ఫిల్టర్‌బెడ్లలో రెండు, మూడు నెలలకు సరిపడా రసాయనాలు సిద్ధంగా ఉంచాలని, క్లోరిన్ సిలిండర్లు, బ్లీచింగ్ పొడి కొనుగోలు చేయాలన్నారు. ఎండలు పెరిగాయని, నగరంలోని 66 డివిజన్లలో ప్రతి చివరి ఇంటి వరకు స్వచ్ఛమైన తాగునీళ్లు అందేలా చూడాలని డీఈ, ఏఈలకు సూచించారు.

# రహదారి విస్తరణకు అడ్డంకులు

వరంగల్ : ముందు చూపు లేకుండా చేసిన పనులు అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నాయి. ప్రస్తుతం కాళేశ్వరం నుంచి భూపాలపల్లి మీదుగా గణపురం, రేగొండ, పరకాల, శాయంపేట మండలాలను కలుపుతూ నిర్మిస్తున్న జాతీయ రహదారికి అనేక అడ్డంకులు ఎదురవుతున్నాయి. భూపాలపల్లి నుంచి చెల్పూరు దాకా హైటెన్షన్ విద్యుత్తు స్తంభాలు రోడ్డు విస్తరణలో భాగంగా నిర్మిస్తున్న డ్రైనేజీల మధ్యలోకి వస్తున్నాయి. కేటీపీపీకి కాళేశ్వరం నుంచి గోదావరి నీటిని సరఫరా చేయడానికి రోడ్డుకు ఇరువైపులా జెన్‌కో రెండు పైపులైన్లను 53 కిలోమీటర్ల మేర ఏర్పాటు చేసింది. ఆ పైపులైను



డ్రైనేజీ మధ్యలోనే ఉంది. అప్పట్లోనే రూ. 200 కోట్లతో ఏర్పాటు చేసిన ఈ పైపులైన్‌ను తీసే పరిస్థితి లేదు. దీంతో ఎయిర్‌వాల్వులు ఉన్న చోట వదిలేసి కాల్వలను నిర్మిస్తున్నారు. మిషన్ భగీరథ, విద్యుత్తు స్తంభాలు, నియంత్రికలు అనేకం ఉన్నాయి. వాటిని కూడా వదిలేసి డ్రైనేజీలు నిర్మిస్తుండడంతో భవిష్యత్తులో భారీ వర్షాలు కురిస్తే వర్షం నీరు రోడ్డుపై ప్రవహించి రాకపోకలు నిలిచిపోతాయని పలువురు అంటున్నారు. దీనిపై జాతీయ రహదారుల అధికారులు నోరు మెదపడం లేదు. తమపని తాము చేసుకుంటూ వెళ్తున్నామని, ఇవన్నీ తొలగించాలంటే బోలెడన్ని అనుమతులు కావాలని.. అవివచ్చే దాకా ఉంటే నిధులు వెనక్కి వెళ్తాయని చెబుతున్నారు. జిల్లా కేంద్రానికి దగ్గర్లో చెల్పూరుతో పాటు భూపాలపల్లిలోనూ ఇదే పరిస్థితి ఉంది. పనులు పకడ్బందీగా చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# బంధాలను వీడి.. కన్నీళ్లను మిగిల్చి

ఖమ్మం : రాళ్లు తరలిస్తున్న ట్రాక్టర్ ట్రక్కు పల్టీ కొట్టిన ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడిన సంఘటన కామేపల్లి మండలం పండితాపురంలో చోటుచేసుకుంది. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల కేంద్రానికి చెందిన ఐదుగురు వ్యక్తులు ఫెన్సింగ్ రాళ్ల లోడుతో కోదాడ నుంచి కారేపల్లికి వస్తున్నారు. వీరిలో నలుగురు వ్యక్తులు ట్రక్కులో రాళ్లపై కూర్చున్నారు. పండితాపురం వద్ద ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించే సమయంలో ట్రక్కు పల్టీ కొట్టింది. రాళ్లు నలుగురిపై పడటంతో తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు రాళ్లను తీసి క్షతగాత్రులను బయటకు తీసుకురాగా అప్పటికే చిన్నం ప్రవీణ్(35) మృతి చెందారు. మరో ముగ్గురు సూరేపల్లి కిరణ్, మంద సందీప్, నకరికంటి సతీష్ తీవ్ర గాయాలయ్యాయి. డ్రైవర్ పరారయ్యాడు. ఘటన స్థలానికి చేరుకున్న శిక్షణ ఐపీఎస్ అవినాష్ , ఎస్సై కిరణ్ కుమార్ క్షతగాత్రులను అంబులెన్సులో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. మృతుడు చిన్నం ప్రవీణ్‌కు భార్య, ముగ్గురు కుమారైలు ఉన్నారు. ప్రవీణ్ బాబాయి కాంతయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.

లారీ ఢీకొని యువకుడు..

పెనుబల్లి మండలం లంకాసాగర్ క్రాస్‌రోడ్డు వద్ద ద్విచక్రవాహనాన్ని, లారీ ఢీకొట్టిన ప్రమాదంలో కల్లూరు మండలం లోకారానికి చెందిన అన్నపురెడ్డి నాగరాజు(25) దుర్మరణం పాలయ్యాడు. వివరాలు ఇలా ఉన్నాయి... నాగరాజు చెల్లెలు సత్తుపల్లిలో ఉండటంతో ఆమెను చూసేందుకు ద్విచక్రవాహనంపై బయలుదేరాడు. మార్గమధ్యలోని లంకాసాగర్ క్రాస్‌రోడ్డు వద్ద కాకినాడ నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న లారీ ఎదురుగా ఢీకొట్టడంతో నాగరాజు అక్కడికక్కడే మృతి చెందాడు. లారీ టైర్లలో ద్విచక్రవాహనం ఇరుక్కోవడంతో దాదాపు 300 మీటర్లు లాక్కెళ్లింది. నాగరాజు కల్లూరు మండలం పుల్లయ్యబంజర్‌లోని ఓ రైస్‌మిల్లులో హమాలీగా పని చేస్తూ తన కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇంటి పెద్దదిక్కు మృతి చెందాడని కుటుంబసభ్యులు గుండెలవిసేలా రోదించారు. సంఘటన స్థలాన్ని వీఎం బంజర్ ఎస్సై సూరజ్ సందర్శించి శవపరీక్ష నిమిత్తం మృతదేహాన్ని పెనుబల్లి వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య

పెనుబల్లి మండలం గంగదేవిపాడుకు చెందిన కేళోతు నాగేశ్వరరావు(33) ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలు ఇలా ఉన్నాయి.. కేళోతు నాగేశ్వరరావు ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అప్పులు ఎక్కువవడంతో మనస్తాపం చెందాడు. దీంతో ఇంట్లో నుంచి ఈ నెల 12న ఎవ్వరికీ చెప్పకుండా బయటకు వెళ్లాడు. సాయంత్రమైనా ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు చుట్టుపక్కల వెదికినా కన్పించలేదు. ఊరి శివారులోని ఓ మామిడితోటలో నాగేశ్వరరావు శవమై కనిపించాడు. వెంటనే కుటుంబసభ్యులు వీఎం బంజర్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలాన్ని ఎస్సై సూరజ్ సందర్శించారు. ఆర్థిక ఇబ్బందుల వల్లే ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ప్రేమించిన బాలిక దక్కదని..

ఇద్దరూ మైనర్లే. వారికుటుంబాల మధ్య బంధుత్వం ఉంది. ఇరువురు ప్రేమించుకున్నారు. పెళ్లి చేసుకుందామని ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయారు. ఆశ్రయం కోసం నాలుగు రోజులు పలు ప్రదేశాలు తిరిగి బంధువుల ఇంటికి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఇరువైపుల పెద్దలు మేజర్లు అయిన తర్వాత ఇద్దరికి పెళ్లి చేద్దామని నిర్ణయించారు. అయినా ఆ బాలుడు పెద్దలను నమ్మలేదు. ప్రేమించిన



బాలిక తనకు దక్కదనే భయంతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన అశ్వారావుపేట మండలంలో గురువారం జరిగింది. ఎస్సై రాజేశ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. అశ్వారావుపేట మండలంలోని ఓ గ్రామానికి చెందిన పదిహేడేళ్ల బాలుడు, అదే మండలానికి చెందిన పద్నాలుగేళ్ల బాలికను ప్రేమించాడు. ఈ నెల 9న ఇద్దరు కలసి ఇంట్లో నుంచి వెళ్లిపోయారు. హైదరాబాద్, సూర్యాపేటలలో ఆశ్రయం కోసం తిరిగారు. తిరిగి బుధవారం ఉదయం మండలంలోని మరో గ్రామంలో ఉన్న బాలుడి బంధువుల ఇంటికి చేరుకున్నారు. విషయం రెండు కుటుంబాల వారికి తెలిసి వచ్చారు. ఇద్దరు ఒకే సామాజిక వర్గం కావటంతో మేజర్లు అయిన తర్వాత పెళ్లి చేద్దామని పెద్దలు నిర్ణయించి బాలికను తీసుకువెళ్లారు. దీంతో మనస్తాపం చెందిన బాలుడు తాను ప్రేమించిన బాలికతో పెళ్లి కాదేమోనని మనస్తాపంతో బంధువుల ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. దీనిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

తండ్రి కళ్లెదుటే నీట మునిగి..

చెరువులో తండ్రి చేపల వేట సాగిస్తుండగా అదే చెరువులో మరోవైపు కుమారుడు ఈత కొడుతున్నాడు. లోతులోకి వెళ్లిన కుమారుడు కళ్లెదుటే నీటమునిగి మృతి చెందడంతో తండ్రి కన్నీరుమున్నీరయ్యాడు. ఈ విషాద ఘటన మండలంలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. ఉసుర్లగూడేనికి చెందిన కొర్సా రాముడు కొత్తమామిళ్లవారిగూడెం సమీప ఊరచెరువులో గ్రామస్థులతో కలసి చేపల వేటకు వెళ్లాడు. రాముడు వేట సాగిస్తుండగా అతడి కుమారుడు కొర్సా ఏసుబాబు అలియాస్ చందు(19) నలుగురు స్నేహితులతో కలిసి అదే చెరువులో ఈతకు దిగాడు. ఏసుబాబు ఈత కొడుతూ ప్రమాదవశాత్తు లోతులోకి వెళ్లి నీటిలో మునిగిపోతూ కేకలువేశాడు. అవతల గట్టువైపు ఉన్న తండ్రి దీన్ని గమనించి కుమారుడిని కాపాడేందుకు వెళ్లేసరికే ఏసుబాబు నీటిలో మునిగిపోయాడు. అక్కడ ఉన్నవారు గాలించి ఏసుబాబును బయటకు తీయగా అప్పటికే మృతి చెందాడు. ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తూ కుటుంబానికి ఆసరాగా ఉన్న కుమారుడు కళ్లెదుటే మృత్యువాత పడటంతో ఆ తండ్రి, తల్లి దుర్గమ్మ హృదయ విదారకంగా విలపించారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబీకులకు అప్పగించినట్లు ఎస్సై రాజేశ్‌కుమార్ తెలిపారు.

ఎన్నెస్పీ కాలువలో పడి..కల్లూరు మండలం మర్లపాడు వద్ద ప్రమాదవశాత్తు ఎన్నెస్పీ కాలువలో పడి జనగామ జిల్లాకు చెందిన వ్యక్తి మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం బసిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన కుక్కసావు ఆంజనేయులు(45) కుటుంబంతో సహా వరికోత యంత్రం వెంబడి కూలి పనుల కోసం పదిరోజుల క్రితం వచ్చి కల్లూరు మండలం మర్లపాడులో ఉంటున్నాడు. ప్రమాదవశాత్తు ఎన్నెస్పీ కాలువలో పడి మృతి చెందాడు. ఆంజనేయులుకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతుని సోదరుడు నరసింహారావు ఫిర్యాదుమేరకు ఎస్సై రఘు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుబల్లి వైద్యశాలకు తరలించారు.

# భద్రాద్రి సొబగులు

మణుగూరు : రాష్ట్రానికి విద్యుత్తు వెలుగులు అందిస్తున్న ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు మణుగూరు సమీపంలోని భద్రాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రం. రణగొణ ధ్వనులు, దుమ్ము, ధూళితో ఉండే ప్లాంట్ పరిసరాలు క్రమేణా మారుతున్నాయి. ప్లాంట్ ఆవరణ పచ్చదనంతో ఆహ్లాదంగా మారుతోంది. మొత్తంగా కొత్త రూపు సంతరించుకుంటోంది. 30 శాతం పచ్చదనం: నిబంధనల మేరకు ప్లాంట్ నిర్మాణం కోసం సేకరించిన భూమిలో 30 శాతం గ్రీనరీ ఏర్పాటు చేయాలి. నిర్మాణ భెల్ సంస్థ బీటీపీఎస్‌కి చెందిన 350 ఎకరాల్లో గ్రీనరీని ఏర్పాటు చేస్తుంది. ఇప్పటికే కూలింగ్ టవర్, యాష్‌పాండ్, ఇతర ఖాళీ ప్రదేశాల్లో వందలకొద్దీ మొక్కలు నాటారు. ప్రధాన గేట్‌కి సమీపంలో ఏర్పాటుచేసిన ఫౌంటెన్ అకర్షణీయంగా ఉంది. పచ్చదనంతోపాటు అంతర్గత రహదారులు, వీధి దీపాలు, ఎల్ఈడీ రోప్ లైట్లు ఏర్పాటు చేశారు. రహదారుల వెంట డ్రైన్లు నిర్మిస్తున్నారు. రాత్రి వేళల్లో వీధి దీపాలు వెలుగులు జిలుగులతో ఆకట్టుకొంటున్నాయి.దీంతో సందర్శకుల తాకిడి పెరుగుతుంది. సాయంత్రం వేళల్లో పరిసర గ్రామాల ప్రజలు ఫౌంటెన్, కూలింగ్ టవర్ పరిసరాల్లో సరదగా గడిపి ఫొటోలు దిగుతున్నారు. సందర్శకుల కోసం కూలింగ్ టవర్ వద్ద విజిటింగ్ ప్రదేశాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ పనులు జరుగుతున్నాయి.స్టార్ హొటల్‌ని తలపించేలా : ఉద్యోగులకు ప్రత్యేకంగా హాస్టల్ భవనాన్ని జెన్కో నిర్మించింది. విద్యుదుత్పత్తి, రైలు మార్గం నిర్మాణం ఇతర అవసరాల నిమిత్తం ఇతర ప్రాంతాల నుంచి రాకపోకలు సాగిస్తుంటారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే ఉద్యోగులకు వసతి, భోజనం అందించాల్సిన బాధ్యత జెన్కోదే. ఈ క్రమంలో సాంబయ్యగూడెం వద్ద రూ. 5 కోట్లతో హాస్టల్ భవనాన్ని నిర్మించారు. భవనం ఫైవ్‌స్టార్ హొటల్‌ని తలపించేలా ఉంది. లిఫ్టు సౌకర్యంతో ఆధునిక వసతులు ఏర్పాటు చేస్తున్నారు. పనులు తుది దశకు చేరుకొన్నాయి. "బీటీపీఎస్ ఆవరణ ఏడాదిలోపు పూర్తిగా మారుతుంది.

# తూకం యంత్రం.. అలంకారప్రాయం

వరంగల్ : గోవిందరావుపేట మార్కెట్ సబ్‌యార్డులో మూడేళ్ల క్రితం సుమారు రూ. 8 లక్షల వ్యయంతో నిర్మించిన వేబ్రిడ్జి(తూకం యంత్రం) నిరుపయోగంగా మిగిలింది. మార్కెట్ సబ్ యార్డులో నిర్మించిన పెద్ద గోదామును పౌరసరఫరాల శాఖ అద్దెకు తీసుకుంది. ఇందుకు గాను నెలకు రూ. 60 వేల అద్దె కూడా చెల్లిస్తున్నారు. పౌరసరఫరాల శాఖ ఇక్కడ పెద్ద మొత్తంలో బియ్యాన్ని నిల్వ చేస్తోంది. నిల్వలను మళ్లీ చౌక ధరల దుకాణానికి తరలించేటప్పుడు మరోసారి తూకం వేసి పంపించాల్సి ఉంటుంది. మార్కెట్ సబ్ యార్డులో ఉన్న వేబ్రిడ్జి నిరుపయోగంగా ఉండడంతో ప్రైవేటు నిర్వాహకులను ఆశ్రయిస్తున్నారు. పౌరసరఫరాల శాఖ మార్కెటింగ్ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినప్పటికీ ఫలితం కనిపించలేదని తెలిసింది. మార్కెట్ సబ్‌యార్డులో పెద్ద మొత్తంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ కూడా జరుగుతోంది. ఈ నేపథ్యంలో తూకం యంత్రం వినియోగంలోకి వస్తే రైతులతో పాటు సహకార సంఘం, ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కూడా ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది. ఇప్పటికైనా మార్కెటింగ్‌శాఖ అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.

# ఎడారిగా మారిన మత్తడివాగు ప్రాజెక్టు

ఆదిలాబాద్ : నిన్న, మొన్నటి వరకు నిండుకుండలా ఉన్న మత్తడివాగు ప్రాజెక్టు ప్రస్తుతం ఎడారిని తలపిస్తోంది. పన్నెండు వందల ఎకరాలకు సాగు నీరు అందించే ఈ ప్రాజెక్టు.. ప్రస్తుతం నీరు వెలవెలబోతోంది. నిత్యం ప్రాజెక్టు మార్గం గుండా రాకపోకలు సాగించే వారిని నిండుజలాలతో కనువిందు చేసేది. ప్రస్తుతం ఆ ప్రాజెక్టు నీటిమట్టం పూర్తిగా అడుగంటిపోవడంతో ఎడారిని మరిపిస్తోంది. దీంతో రహదారిపై వెళ్లేవారు అప్పుడే ప్రాజెక్టు జలాలు అడుగంటిపోవడం పట్ల ఒకింత ఆశ్చర్యానికి గురవుతున్నారు. మొన్నటి వరకు కనిపించిన నీరు.. ఒక్కసారిగా అడుగంటిపోవడం ఏమిటని అయోమయానికి గురవుతున్నారు. మండలంలోని మత్తడివాగు ప్రాజెక్టు అంతరాష్ట్ర రహదారికి పక్కనే ఉంది. ఈ ప్రాజెక్టులో నిత్యం నీళ్లు కనిపించేవి. కాని గత పక్షం రోజుల నుంచి నీటిమట్టం పూర్తిగా



తగ్గిపోయింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 277.5 అడుగులు కాగా ప్రస్తుతం 270 అడుగులు కూడా లేవు. నిండు జలాలతో ఉండే ప్రాజెక్టు, ప్రస్తుతం నీరులేక వెలవెలబోతోంది. మత్తడివాగు ప్రాజెక్టు ఎడమకాలువ నుంచి పన్నెండు వందల ఎకరాలకు మూడు కాలాల్లో సాగునీరు అందుతుంది. దీంతో వడ్డాది, బండలనాగాపూర్, జామిడి, కప్పర్ల, జందాపూర్ గ్రామాల రైతులకు సాగునీరు అందేది. కానీ ప్రస్తుతం ప్రాజెక్టులో నీటిమట్టం పూర్తిగా అడుగంటడం వల్ల సాగునీరు అందే అవకాశాలు సన్నగిల్లాయి. దీంతో ప్రాజెక్టు గుట్ట కింద రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ పంటలు మధ్యలోనే ఎండిపోతాయి అన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. ఈయేడు వానాకాలం చివర్లో వర్షాలు లేక ప్రాజెక్టులోకి పూర్తిస్థాయి నీరు చేరలేకపోయింది. మొత్తం మీద నిండుకుండలా కనిపించే ప్రాజెక్టు ఎడారిని తలపించేలా కనిపిస్తుండటంతో రానున్న రోజుల్లో పరిస్థితులు ఎలా ఉంటాయోనని రైతులతో పాటు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# గోవెన గోడెవరికీ పట్టదా?

తిర్యాణి : ప్రపంచమంతా కంప్యూటర్ యుగం వైపు పరుగులు తీస్తున్నా ఇంకా కొన్ని గ్రామాలు కనీసం రోడ్డు, కరెంటు, మంచినీరు లేక కొట్టుమిట్టాడుతున్నాయి. జిల్లాలోని తిర్యాణి మండలం గోవెన గ్రామ పంచాయతీ అభివృద్ధికి ఆమడదూరంలో ఉంది. ఈ పంచాయతీ పరిధిలో అయిదగూడెలు ఉన్నాయి. వాటన్నింటినీ కలిపి గోవెనగా పిలుస్తారు. 361 మంది జనాభా ఉన్నారు. దశాబ్దాలుగా ఈ గూడాలకు ఎలాంటి మౌలిక సదుపాయాలు లేవు. కరెంటు లేదు. నాయకపుగూడ, కుర్సిగూడ గ్రామాలైతే అత్యంత వెనకబడి ఉన్నాయి. ఐదేళ్ల క్రితం ఐటీడీఏ ఆధ్వర్యంలో సోలార్ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసినా నిర్వహణ లేక చెడి పోయాయి. పోలీసులు మీ కోసం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన నాలుగు సోలార్ లైట్లు మాత్రమే ప్రస్తుతం వీరికి వెలుగునిస్తున్నాయి. ఈ గూడాలకు తాగునీటి సౌకర్యం లేదు. కనీసం ఒక్క చేతి పంపు కూడా వేయలేదు. మిషన్ భగీరథ ట్యాంకులు అలంకార ప్రాయంగా మిగిలాయి. నాయకపుగూడ వాసులు సమీపంలోని వాగులో చెలిమ తవ్వి నీళ్లు తెచ్చు కుంటున్నారు. వానాకాలంలో వాగులో ప్రవాహం అధికంగా ఉన్నప్పుడు చెలిమ నీరు కూడా దొరకదని ఆదివాసులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. మిగితా నాలుగు గూడాల వారు కిలో మీటర్ల దూరం వెళ్లి వ్యవసాయ బావుల నుంచి నీటిని తెచ్చుకుంటున్నారు. కాలినకడనే ప్రయాణంగోవెన పంచాయతీ పరిధిలోని అయిదు గూడాల ప్రజలు ఏ అవసరం ఉన్నా కిలో మీటర్ల కొద్ది నడిచి వెళ్లాల్సిందే. ప్రతినెల రేషన్, పెన్షన్, ఆస్పత్రి సామగ్రి కోసం దట్టమైన అటవీ ప్రాంతంలో రెండు వాగులను దాటుకుంటూ అయిదు కిలోమీటర్లు నడిచి లింగాపూర్ మండలం




రాఘా పూర్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి వాహనాల ద్వారా తిర్యాణి వెళ్లాల్సి ఉంటుంది. గతంలో పోలీసులు బల్వాన్‌పూర్ మీదుగా గోవెనకు మట్టి రోడ్డు నిర్మించినా వరదలతో నామ రూపాల్లేకుండా పోయింది. అత్యవసర సమయంలో ఆస్పత్రికి వెళ్లడానికి 108వాహనం రాలేని పరిస్థితి. పంచా యతీ పరిధిలో అంగన్‌వాడీకేంద్రం లేదు. చిన్నారులు, గర్భిణులు, బాలిం తలకు పౌష్టికాహారం అందడం లేదు. నాయకపుగూడలో తలపెట్టిన పాఠశాల భవనం నేటికీ అసంపూర్తిగానే ఉంది. ఇక్కడి పిల్లలు చదువుకు దూరమవుతున్నారు. మా గోస ఎవరికీ రావద్దు– రాజమ్మ, నాయకపుగూడమాకు సర్కారు నుంచి రేషన్ బియ్యం తప్ప ఎలాంటి లబ్ధి లేదు. తాగడానికి నీళ్లు, కరెంటు, రోడ్డు లేవు. ఎవరూ పట్టించుకోవడం లేదు. చెలిమె నీళ్లే తాగుతున్నాం. ఆపదవస్తే కిలో మీటర్ల దూరం నడిచి ఆస్పత్రులకు పోతున్నాం. కరెంటు కోసం అధికారులను అడిగితే అటవీ అనుమతులు రావట్లేదని చెప్తున్నారు. బోర్లు వేయాలి– కొడప లచ్చుబాయి, గోండుగూడమా గ్రామంలో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఎంతో దూరం నడిచి వాగు చెలిమల ద్వారా నీటిని తెచ్చుకుంటున్నాం. గ్రామంలో తాగునీటి కోసం చేతి పంపు వేయాలి. అలాగే గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం లేదు. పిల్లలకు పౌష్టిక ఆహారం కోసం అయిదు కిలో మీటర్లు నడుచుకుంటూ వెళ్లాల్సి వస్తోంది.




ఆదిలాబాద్ : జిల్లాలో మండిపోతున్న ఎండలకు బీరు అమ్మకాలు జోరందున్నాయి. ఎండ తాపం నుంచి ఉపశమనం పొందేందుకు మద్యం ప్రియులు చిల్డ్ బీర్లను ఆశ్ర యించడంతో అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. అసలే వేసవి కాలం.. అందులో భగ్గు మంటున్న ఎండలు కావడంతో ఒకవైపు జనం గుక్కెడు నీటి కోసం అల్లాడుతుంటే.. మరోవైపు చల్లని బీర్ల కోసం మందుబాబులు ఎగబడడం గమనార్హం. జిల్లాలో గత వారం రోజులుగా 45 డిగ్రీలకు పైగా పగటి ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ఉదయం నుంచే మద్యం షాపులు తెరువగానే బీర్ల కోసం పరుగులు పెడుతున్నారు. వేసవి కాలం ప్రారంభమైనప్పటి నుంచి ఇతర రకాల మద్యాన్ని పక్కన పెట్టి ఎక్కువగా బీర్లనే కొనుగోలు చేయడంతో వాటికి విపరీతంగా డిమాండ్ పెరిగింది. చల్లదనం కోసం బీరును ఆశ్రయిస్తున్న మందుబాబుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోంది. ఆదిలాబాద్(ఐఎంఎల్) డిపో పరిధిలో ఉన్న నిర్మల్, ఆదిలాబాద్, భైంసా, ఉట్నూర్, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, ఇచ్చోడ సర్కిళ్లలో గతేడు ఏప్రిల్ మాసంలో 1.23 లక్షల ఐఎంఎల్ కేసులు, 70 వేల 655 కేసుల బీర్లు అమ్మకాలు జరుపగా.. రూ.85.39 కోట్ల ఆదాయం వచ్చింది. అదే ఈ యేడు ఏప్రిల్ మాసంలో లిక్కర్ 1.06 లక్షల కేసులు, లక్షా 44వేల 141 బీర్ కేసులు అమ్మకాలు జరుపగా రూ.86.71 కోట్ల ఆదా యం సమకూరింది. ఆదాయంలో పెద్దగా తేడా లేక పోయినా.. బీర్ అమ్మకాల్లో మాత్రం భారీ తేడా కనిపిస్తోంది. ఆదిలాబాద్ డిపో పరిధిలో మొత్తం 119 వైన్ షాపులు ఉండగా 21బార్లు ఉన్నాయి. అలాగే అనాధికారికంగా వందల సంఖ్యలో బెల్ట్ షాపులు, దాబా హొటళ్లలో విచ్చల విడిగా బీర్ల విక్రయాలు జరుగుతున్నాయి. అయితే పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా అంతటా బీరు అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ఈ మే మాసంలోనూ మరింతగా బీర్ అమ్మకాలు పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.తగ్గిన బీర్ల సరఫరామండిపోతున్న ఎండలకు బీర్ల అమ్మకాలు విపరీతంగా పెరిగిపోవడంతో సరఫరా కూడా భారీగానే తగ్గిపోయింది. దీంతో డిపో అధికారులు వైన్స్‌ల వారీగా సమాన ప్రాతిపదికన సరఫరా చేస్తున్నారు. రెండు, మూడు రోజులకోసారి బీర్ బాటిళ్లు సరఫరా కావడంతో మద్యం వ్యాపారులకు ఎదురుచూపులు తప్పడం లేదు. కొన్ని రకాల మినీ బీర్ల కొరత కూడా ఎక్కువగానే కనిపిస్తోంది. ఇదే అదునుగా కొందరు వ్యాపారులు సిండికేటుగా మారి కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారు. రోజురోజుకు పెరిగి పోతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని బీర్ కేసులను అక్రమంగా గోదాంలలో నిల్వ చేస్తూ అధిక ధరలకు అమ్మేందుకు వ్యాపారులు ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. గ్రామాల్లోనైతే ఒక్కో బీర్ వెనుక రూ.10 నుంచి రూ.20 వరకు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. చేసేదేమీ లేక మందుబాబులు అడిగినంత చెల్లిస్తూ చల్లని బీర్ కోసం అర్రులు చాస్తున్నారు. వ్యాపారుల సిండికేటు ఆధిపత్యానికి ఎక్సైజ్ శాఖాధికారులు తలొగ్గుతున్నట్లు విమర్శలు కూడా వస్తున్నాయి. కనీస స్థాయిలో కూడా తనిఖీలు నిర్వహించకుండా.. పరోక్షంగా వ్యాపారులకు వత్తాసు పలుకు తున్నట్లు వినిపిస్తుంది. కాగా బీరు విక్రయాలు పెరుగడంతో విస్కీ వంటి ఇతర మద్యం విక్రయాలు గత కొన్ని రోజులుగా తగ్గుముఖం పట్టాయి. బెల్ట్‌షాపుల్లో మాత్రం విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్నా.. అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడకపోవడం విడ్డూరం. తగ్గుముఖం పట్టిన కరోనాప్రపంచాన్నే అతలాకుతలం చేసిన కరోనా వైరస్ వ్యాప్తి తగ్గుముఖం పట్టడంతో మందుబాబులు మళ్లీ బీర్ వైపే మొగ్గు చూపుతున్నారు. గత రెండు మూడేళ్లుగా కరోనా వైరస్ విజృంభించడంతో బీర్ జోలికి మందు బాబులు వెళ్లలేక పోయారు. దీంతో గతేడు వరకు బీర్ అమ్మకాలు అంతంతమాత్రంగానే కనిపించాయి. ఈ యేడు వేసవిలో మాత్రం ఊహించని రీతిలో బీర్ అమ్మకాలు ఊపందుకున్నాయి. గతేడు ఏప్రిల్ మాసంలో 70వేల 655 బీర్ కేసుల విక్రయాలు జరుపగా.. ఈ యేడు ఏప్రిల్ మాసంలో రెండింతలు పెరిగి లక్షా 44వేల 141 బీర్ కేసులు విక్రయాలు జరిపినట్లు అధికారిక లెక్కల ప్రకారం తెలుస్తుంది. కరోనా సమయంలో చల్లని బీర్ తాగితే జలుబు, శ్వాస సంబంధిత వ్యాధులు తలెత్తుతాయన్న భయంతో మద్యం ప్రియులు బీర్ జోలికి వెళ్లలేదు. దీంతో భారీగా సేల్స్ పడిపోయాయి. కాని ప్రస్తుతం పూర్తిగా కరోనా వైరస్ వ్యాప్తి తగ్గుముఖం పట్టడం, మండిపోతున్న ఎండల తాపానికి లిక్కర్‌ను పక్కన పెట్టి చల్లని బీరుతోనే సరిపెట్టుకుంటున్నారు.అధిక రేటుకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటాం: శ్రీనివాస్, ఎక్సైజ్ సీఐ, ఆదిలాబాద్‌వేసవి కావడంతో బీర్ అమ్మకాలు ఊపందుకున్నాయి. వ్యాపారులు మాత్రం ఎమ్మార్పీ రేటుకే అమ్మకాలు జరపాలి. కొరతను సృష్టించి అధిక ధరలకు అమ్మితే చర్యలు తీసుకుంటాం. తరచూ వైన్‌షాపులను తనిఖీచేస్తున్నాం. ఎక్కడైనా అధిక ధరలకు అమ్మినట్లు తెలిస్తే మా దృష్టికి తీసుకు రావాలి. ఈ యేడు కరోనా ప్రభావం కంటే భారీగా బీర్ అమ్మకాలు జరుగుతున్నాయి.

# ఆస్పత్రులపై నిఘా!



నిర్మల్ : జిల్లాకేంద్రంతో పాటు భైం సా, ఖానాపూర్‌లోని ప్రభుత్వాసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందడం లేదన్న ఆరోపణల నేపథ్యంలో కలెక్టర్ సీరియస్ చర్యలు చేపట్టారు. దీని కోసం గానూ ఆయన ప్రత్యేక యాక్షన్ ప్లాన్‌ను రూపొందించి ఆకస్మిక తనిఖీల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వా రం రోజుల నుంచి పర్యటిస్తున్నారు.
ముఖ్యంగా ప్రభుత్వాసుపత్రుల్లో రోగులకు అందుతున్న సేవలు, ఆసుపత్రుల్లోని పరిశుభ్రత వాతావరణం, తాగునీటి సౌక ర్యం వంటి అంశాలపై దృష్టి కేంద్రీకరిస్తున్నారు. కొద్దిరోజుల్లోనే నాణ్యత ప్రమాణాలకు సంబంధించిన కేంద్ర బృందాలు జిల్లాలో పర్యటించనున్న కారణంగా ఆయన ఈ అంశానికి ప్రాధాన్యతనిస్తూ ఆసుపత్రుల పనితీరు మెరుగు పడే వి?దంగా చర్యలు చే పట్టారు. కొద్దిరోజుల క్రితం నార్మల్ డెలవరీలు చేయడం లేదని సీజేరియన్‌లు ఎక్కువగా చేస్తున్నారన్న ఆరోపణలపై వైద్యారోగ్య శాఖ పలు ప్రైవేటు ఆసుపత్రుల్లోని గైనకాలజీ విభాగాలను సీజ్ చేసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత కలెక్టర్ ఇటు ప్రభుత్వ , అ టు ప్రైవేటు ఆసుపత్రులకు నార్మల్ డెలివరీల విషయంలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దీంతో ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు ఓ మెట్టు దిగి వచ్చి నార్మల్ డెలివరీలకు ప్రా?ధాన్యతనిస్తామని, ఇక నుం చి సర్జరీల సంఖ్య తగ్గిస్తామని కలెక్టర్‌కు హామీనిచ్చారు. డెలవరీ కోసం వచ్చే గర్భిణులకే కాకుండా వారి కు టుంబ సభ్యులకు నార్మల్ డెలివరీలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూ చించారు. దీనికి ప్రైవేటు డాక్టర్‌లు అంగీకరించడమే కాకుండా ఆ దిశగా ప్రయత్నాలు మొదలుపెట్టారు. ప్రభు త్వ ఆసుపత్రుల్లో కూడా సీజేరియన్ ల సంఖ్యను తగ్గించేందు కోసం సం బంధిత డాక్టర్‌లతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నారు. రెండు రోజుల క్రితం ప్రభుత్వ, ప్రైవేటు డాక్టర్‌లతో కలెక్టర్ మరోసారి స మీక్ష సమావేశం నిర్వహించి ఆసు పత్రుల్లో నాణ్యత ప్రమాణాలు, మె రుగైన వైద్య సేవలు, రోగులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించ డం వంటి అంశాలపై దిశా నిర్దే శం చేశారు. ఈ సమావేశాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం అధిక ప్రాధాన్యతను సంతరించుకుంటోంది. నాణ్యత ప్రమాణాలపైనే ప్రత్యేక దృష్టినేషనల్ క్వాలిటీ ఆశిరెన్స్ ప్రోగ్రాంకు సం బంధించిన ఉన్నతాధికారులు జిల్లాలో పర్యటించి దానికి అనుగుణంగా ర్యాంకింగ్‌లు ప్ర కటించే అవకాశం ఉన్న కారణంగా కలెక్టర్ దీనికి ప్రాధాన్యత ఇస్తున్నారు. అత్య?ధిక ర్యాంకింగ్ వచ్చే ఆస్పత్రులకు కేంద్రం ద్వారా నిధులు వచ్చే అవకాశం ఉంటాయి. దీంతో పీహెచ్‌సీలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో నాణ్యత ప్రమాణాల విషయంలోనే దృష్టి పె డుతున్నారు. ఎప్పటికప్పుడు ఆదేశాలు ఇ స్తూ నాణ్యత ప్రమాణాలకు ప్రాధాన్యతనివ్వాలంటూ ఆదేశిస్తున్నారు. దీని కారణంగా ఆస్పత్రుల పరిసరాలన్నీ మారిపోతున్నాయి. రోగులు ఆస్పత్రులకు రాగానే ఆహ్లాదకరమైన వాతావరణం కనిపించేలా చర్యలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా స్టేట్ క్వా లిటీ కన్సల్టెంట్ నాణ్యత ప్రమాణాలపై ప్రొ జెక్టర్ ద్వారా వివరిస్తున్నారు.నార్మల్ డెలివరీలే టార్గెట్‌గా...కలెక్టర్ మొదటి నుంచి ప్రభుత్వాసుపత్రులతో పాటు ప్రైవేటు ఆసుపత్రుల్లో నార్మల్ డెలివరీలు ఎక్కువగా చేయాలంటూ హెచ్చరిస్తున్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో ఇప్పటి వరకు 25 శాతమే సాధారణ ప్రసవాలు జరిగాయని, ఈసంఖ్యను రెట్టింపు చేయా లంటూ ఆయన డాక్టర్‌లకు సూచిస్తున్నారు. కొద్దిరోజుల క్రితం ఏర్పాటు చేసిన సాధారణ ప్రసవాల కమిటీ ఇది దిశగా దృష్టి సారించాలంటూ ఆదేశిస్తున్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో 42 శాతం నార్మల్ డెలివరీలు జరుగుతున్న అంశాన్ని కలెక్టర్ పరిగణలోకి తీసుకొని 75 లక్ష్యం పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలంటూ కోరుతున్నారు. నార్మల్ డెలివరీల విషయంలో ప్రైవేటు డాక్టర్‌లు, ప్రభుత్వ డాక్టర్‌లు నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామంటూ హెచ్చరిస్తున్నారు. కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు..జిల్లా కలెక్టర్ ముషారఫ్ అలీ ఫారూఖీ ప్రభుత్వాసుపత్రులను ఆకస్మికంగా తనిఖీ చేస్తున్నారు. ఆసుపత్రుల్లో గ్లీనరీ, పెయింటింగ్స్, లైటింగ్స్‌కు ప్రా?ధాన్యత కల్పించాలంటూ చిన్న చిన్న మరమ్మతు వెంటనే పూర్తి చేయా లని ఆదేశిస్తున్నారు. అయితే కలెక్టర్ ఎవరికీ సమాచారం ఇవ్వకుండా ఆ కస్మికంగా తనిఖీలు చేస్తూ కేంద్ర నాణ్యత ప్రమాణాల కమిటీ ద్వా రా ఏ గ్రేడ్ సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో భాగంగానే ఆయన ఇటు ప్రభుత్వ అటు ప్రైవేటు ఆసుపత్రులను తనిఖీలు చేసి లక్ష్య సాధన కోసం దిశా నిర్దేశం చేస్తున్నారు. మొదటి నుంచి కలెక్టర్ వైద్య రంగంపై ప్రత్యేక దృష్టి పెట్టడమే కాకుండా ఆసుపత్రుల్లో డాక్టర్‌లు, సిబ్బంది హాజరుపైనా, వారి పనితీరుపైనా నిఘా సారిస్తున్నారు. ఆసుపత్రుల్లో లైవ్ లోకేషన్ అటండెన్స్‌ను అమలు చేస్తూ వారంతా విధులకు సక్రమంగా హాజరయ్యేట్లు చూస్తున్నారు. మొత్తానికి జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ దవాఖానలల్లో పరిశుభ్రత, మెరుగైన వైద్యం కోసం కలెక్టర్ ప్రయత్నిస్తున్నారు.

# చుక్క నీరందించని మిషన్ భగీరథ

ఆదిలాబాద్ : ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం పలు గ్రామాల్లో చుక్క నీరు అందించడం లేదు. ప్రతి గ్రామంలో లక్షల రూపా యలు వెచ్చించి భగీరథ ట్యాంకులు నిర్మించి గాలికి వదిలేశారు. మండ లంలోని ఇటిక్యాలపహాడ్‌లో రెండు సంవత్సరాల క్రితం మిషన్ భీరథ పథకం కింద రూ.14 లక్షలతో వాటర్ ట్యాంకు నిర్మించారు. కానీ దీని ద్వారా నేటికీ నీరు సరఫరా చేయడం లేదు. సదరు కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు చేపట్టి బిల్లులు పొందాడు. ప్రజలు చేసేది లేక గ్రామాల్లో ఉన్న చేదబావులు, వాగులు, వంకలు, పురాతన ఆర్‌డబ్ల్యూఎస్ బోర్ల నీటిని తాగుతున్నారు. వర్షాకాలంలో ఈ నీరు కలుషితమై అతిసారా, డయేరియా, విషజ్వరాల బారిన పడుతున్నామని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు వేసవిని దృష్టిలో ఉంచుకుని ప్రతి గ్రామానికి మిషన్ భగీరథ నీరు సరఫరా చేయాలని సమీక్షా సమావేశాలు పెట్టినా ఫలితం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వర్షాకాలం వరకైనా మిషన్ భగీరథ నీరు అందంచాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు– దేవిచందర్, సర్పంచ్, ఇటిక్యాల
మిషన్ భగీరథ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. మా గ్రామంలో వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టి రెండు సంవత్సరాలైంది. దానికి నేటికీ మిషన్ భగీరథ కనెక్షన్ ఇవ్వలేదు. ఇళ్ల నల్లాలు బిగించ లేదు. నేటికీ నీటిని సరఫరా చేయడం లేదు.

# రెబ్బెన మండలంవాసుల 'డబుల్' కల నెరవేరేనా?

రెబ్బెన : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు ముం దుకు కదలడం లేదు. డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం పేద ప్రజలు కొండంత ఆశతో ఎదురు చూస్తుండగా మండలంలో ఇప్పటి వరకు ఒక్క ఇంటికి కూడా పునాది పడలేదు. పథకాన్ని ప్రారంభించి సంవత్స రాలు గడుస్తున్నా ఒక్క ఇంటి నిర్మాణం కూడా జరగక పోవడం శోచనీయం. మండలంలోని కేవలం రెండు గ్రామ పంచాయతీలకు మాత్రమే డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేసినా నిర్మాణానికి నోచుకో లేదు. వాటిలో ఒక పంచాయతీలో పనులు ప్రారంభిం చారు. అయితే ఇళ్ల నిర్మాణాల కోసం కేటాయించిన స్థలం వివాదంలో ఉండడంతో నిర్మాణాలు నిలిచి పోయాయి. ఇక మిగిలిన పంచాయతీలో ఇళ్ల నిర్మా ణాలకు అసలు భూమిని కూడా కేటాయించలేదు. దీంతో మండలంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారింది. నిలిచి పోయిన పనులుపాత గ్రామ పంచాయతీల ప్రకారం మండలంలో 12గ్రామ పంచాయతీలు ఉండగా వాటిలో కేవలం రెబ్బెన, కొండపల్లి పంచాయతీలకు మాత్రమే అప్పట్లో ప్రభుత్వం 70డబుల్ బెడ్ రూం ఇళ్లను మంజూరు చేసింది. రెబ్బెన పంచాయతీకి 40ఇళ్లు, కొండపల్లికి 30ఇళ్లు మంజూరయ్యాయి. దీంతో రెవెన్యూ అధి కారులు రెబ్బెన పంచాయతీకి మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణం కోసం ఇందిరానగర్ సమీపంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఆనుకుని 2.26ఎకరాల భూమిని కేటాయించారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టేం దుకు కాంట్రాక్టర్ పిల్లర్ల కోసం గుంతలు సైతం తవ్వారు. కానీ అధికారులు కేటాయించిన స్థలం తమకు చెందిందంటూ ప్రైవేటు వ్యక్తులు కోర్టును ఆశ్రయించడంతో నిర్మాణ పనులు అర్థాంతరంగా నిలిచి పోయాయి.



పనులు నిలిపి వేసి సంవత్సరాలు గడుస్తున్నా వివాదాస్పద స్థలంపై అధికారులు ఎటూ తేల్చడం లేదు.నేటికీ స్థలం కేటాయించని అధికారులుకొండల్లి పంచాయతీ పరిధిలోని నేర్పల్లికి మంజూరైన ఇళ్ల నిర్మాణాల కోసం రెవెన్యూ అధికారులు నేటి వరకు స్థలాన్ని కేటాయించ లేదు. బుద్ధానగర్ సమీ పంలో ఇళ్ల నిర్మాణాల కోసం స్థలాన్ని ప్రతిపాధించగా అది సైతం కోర్టు పరిధిలో ఉన్నట్లు సమాచారం. స్థలం అందుబాటులో లేని కారణంగా మంజూరైన ఇళ్లు నేటికీ నిర్మాణానికి నోచుకోకుండా పోయాయి. ప్రభుత్వ స్థలం ఉన్నా రెవెన్యూ అధికారులు స్థలం కేటాయించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.అర్హులందరికీ ఇళ్లు నిర్మించి ఇవ్వాలి– జి తిరుపతి, బీజేపీ మండలాధ్యక్షుడు మండలంలో నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించి ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణానికి హామీ ఇచ్చి సంవత్స రాలు గడుస్తున్నా ఇప్పటికీ ఎక్కడ కూడా నిర్మించక పోవడం విచా రకరం. ఇప్పటికైనా సంబంధిత అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు స్పందించి మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్ రూం ఇల్లు నిర్మించి ఇవ్వాలి.కోర్టు పరిధిలో ఉంది– రియాజ్ అలీ, తహసీల్దార్‌మండలానికి మంజూరైన డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలకు కేటాయించిన స్థలం వివాదంలో ఉన్న కారణంగా పనులు నిలిచి పోయాయి. స్థల వివాదం కోర్టు పరిధిలో ఉంది. నేర్పల్లి కోసం కేటాయించిన స్థలం సైతం కోర్టులోనే ఉన్నట్లు సమాచారం. దీంతో ఇళ్ల నిర్మాణాలు సాగడం లేదు. సమస్యను ఉన్నతాధికారులకు విన్నవించాం.

# ప్రయాణికుల పాట్లు పట్టవా?

కాగజ్‌నగర్ : జిల్లా కేంద్రం నుంచి కాగజ్‌నగర్ వచ్చే రహదారి అధ్వానంగా తయారైంది. ఆరు నెలల క్రితం ఈ రోడ్డుకు మరమ్మతులు ప్రారంభించారు. ఐతే పనులు ప్రారంభించిన కొద్ది రోజులకే అర్థాంతరంగా నిలిపి వేయడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై చిన్నపాటి వాహనం పోతే చాలు ఒక్కసారిగా దుమ్ము లేస్తోంది. దీంతో ఎదురుగా వచ్చే వాహనాలు ఏ మాత్రం కనబడని పరిస్థితి. ఈ విషయంలో అధికారులకు ఫిర్యాదులు చేస్తే తాత్కాలికంగా నీటిని స్ప్రే చేసి వదిలేస్తున్నారు. రెండు నెలల క్రితం మంత్రి హరీష్‌రావు పర్యటన ఉన్న నేపథ్యంలో అధికారులు ఈ గుంతలను పూడ్చేందుకు తాత్కాలికంగా కంకర, సుద్ద నింపారు. జిల్లా కేంద్రం నుంచి అధికారులు కూడా నిత్యం ఈ మార్గం గుండా రాకపోకలు సాగిస్తుంటారు. కానీ ఎవరూ పట్టించుకున్న దాఖలాలు లేవు. ఎదుటి వారు కనిపించనంత దుమ్ము లేస్తోందికాగజ్‌నగర్ క్రాస్ రోడ్డు నుంచి కాగజ్‌నగర్‌కు వచ్చే రహదారిలో మూడు చోట్ల రోడ్డును తవ్వేశారు. చిన్నపాటి ఆటో, ట్రాలీ ఆటో పోతే చాలు రోడ్డు కనబడదు. దుమ్ము ఒక్కసారిగా లేవటంతో ద్విచక్ర వాహనదారులు దారి కనిపించక కిందపడి సంఘటనలున్నాయి. కొన్ని సంఘాల వారు నేరుగా అధికారులకు ఫిర్యాదులు చేస్తే మరుసటి రోజు నుంచి ట్యాంకర్ల ద్వారా నీటిని చల్లుతున్నారు. అయితే వేసవి కాలం కావడంతో అరగంట తర్వాత మళ్లీ పాతకథే ఉంటోంది. ఈ విషయాలను పట్టణానికి చెందిన పలువురు సీఎం కేసీఆర్‌తో పాటు మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులకు ట్విట్టర్‌లో ట్వీట్ కూడా చేశారు. అయినా కూడా ఎలాంటి స్పందన లేదు. ఈ విషయమై డీఈ లక్ష్మినారాయణను వివరణ కోరగా పనులు త్వరలోనే పూర్తి చేస్తామన్నారు.

# ఏం చేద్దాం?.. వైకాపా ముఖ్యనేతలతో సీఎం జగన్ అత్యవసర భేటీ



అమరావతి: వైకాపా ముఖ్యనేతలతో సీఎం జగన్ అత్యవసరంగా సమావేశమయ్యారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ భేటీకి తితిదే ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి హాజరయ్యారు. సీఎం అనంతపురం పర్యటన, అధికారిక సమీక్షలు రద్దుతో పాటు మాజీ మంత్రి వివేకా హత్య కేసులో భాస్కర్‌రెడ్డి అరెస్ట్, ఎంపీ అవినాష్‌రెడ్డి సీబీఐ ముందు హాజరు కానుండటం తదితర పరిణామాల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. సీబీఐ విచారణకు హాజరయ్యేందుకు అవినాష్ పులివెందుల నుంచి హైదరాబాద్ బయల్దేరినపుడు ఆయనతో పాటు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఉన్నారు. ఆ సమయంలో ఈ కేసుపై అవినాష్‌తో చర్చించిన అంశాలను సీఎం జగన్‌కు చెవిరెడ్డి వివరించనున్నట్లు సమాచారం. మరోవైపు అవినాష్ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై మధ్యాహ్నం తెలంగాణ హైకోర్టు ఎలాంటి ఆదేశాలు ఇస్తుంది? ఆ తర్వాత జరిగే పరిణామాలను ఎలా ఎదుర్కోవాలి? పార్టీ తరపున ఎలా ముందుకెళ్లాలి? తదితర అంశాలపై నేతలతో జగన్ చర్చించినట్లు తెలుస్తోంది.



# జగన్ దంపతుల లండన్ పర్యటన రద్దు ?

న్యూఢిల్లీ: ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లండన్ పర్యటన రద్దు అయినట్లు తెలుస్తోంది. ఈ నెల 21 న కుటుంబ సభ్యులతో లండన్ వెళ్లేందుకు జగన్ ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే జగన్ సొంత బాబాయి, మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కడప ఎంపీ అవినాష్ రెడ్డి తండ్రి భాస్కరరెడ్డి అరెస్ట్ నేపథ్యంలో జగన్ లండన్ పర్యటనను రద్దు చేసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. విజయవాడ నుంచి ముంబైకి ప్రత్యేక విమానంలో వెళ్లి అక్కడ నుంచి షెడ్యూల్డ్ విమానంలో లండన్ వెళ్లేందుకు జగన్ ఏర్పాట్లు చేసుకున్నారు. లండన్‌లో ఉన్న తన కుమార్తెల వద్దకు వెళ్లాలని జగన్ దంపతులు నిర్ణయించుకున్నారు. అయితే వైఎస్ వివేకా హత్య కేసు దర్యాప్తు వేగవంతం కావడం, తాజా పరిణామాల నేపథ్యంలో జగన్ లండన్ పర్యటన రద్దు అయినట్లు సమాచారం. లండన్‌లో చదువుతున్న కుమార్తె వద్దకు జగన్ దంపతులు ప్రతీ సంవత్సరం వెళ్తుంటారు. గత ఏడాది ఆమె డిగ్రీ పట్టా పొందిన సందర్భంలో జగన్ దంపతులు ప్రత్యేకంగా హాజరయ్యారు. 2021లో కుమార్తెల సమక్షంలో జగన్ దంపతులు వివాహ వార్షికోత్సవం జరుపుకొన్నారు. అయితే 2022 మే20న వీరు లండన్ వెళ్లినప్పుడు వివాదం తలెత్తింది. వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో పాల్గొనేందుకు జగన్ ప్రత్యేక విమానంలో దావోస్‌కు వెళ్లారు. అయితే జగన్ విమానంలో నేరుగా దావోస్ వెళ్లకుండా.. లండన్ మీదుగా వెళ్లడం అప్పట్లో పెను దుమారం రేపింది. ఈ విషయంపై రాజకీయ పక్షాలు ఆరోపణలు చేశాయి. 2019 నుంచి ఏప్రిల్, మే నెలల్లో జగన్ లండన్ వెళ్లిరావడం ఆనవాయితీగా మారిపోయిందని, రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోతున్నా ప్రత్యేక విమానంలో వెళ్లడం వల్ల ఖజానాపై భారం పడుతోందని ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి.

# 'రావాలి జగన్.. చెప్పాలి సాక్ష్యం'.. లాయర్ సంచలన వ్యాఖ్యలు..




విజయవాడ: కోడికత్తి కేసు విచారణ సోమవారం విజయవాడ ఎన్ఐఏ కోర్టులో జరిగింది. అనంతరం ఈ కేసు ఈనెల 20వ తేదీకి వాయిదా పడింది. ఈ సందర్భంగా నిందితుడు శ్రీనివాసరావు తరఫు న్యాయవాది అబ్దుల్ సలీమ్ మీడియాతో మాట్లాడుతూ తన వాదన ఏంటంటే.. 'రావాలి జగన్.. చెప్పాలి సాక్ష్యం' అక్కడే ఈ కేసు ఆగిందన్నారు. దినేష్ కుమార్ వచ్చి ఆయన వాంగ్మూలం ఇచ్చి వెళ్లిపోయారని.. ఇప్పుడు సీఎం జగన్ రావాలని.. ఆయన కోర్టుకు రాకుండా పిటిషన్ వేసి.. కోర్టును గందరగోళం చేస్తున్నారని అన్నారు. పోలీసులు కూడా 'లా'ను ఓవర్‌రైట్ చేశారని, నిందితుడిపై 307 సెక్షన్ పెట్టకూడదని, అలాగే ఈ కేసు ఎన్ఐఏకు ఇవ్వడం కూడా తప్పేనన్నారు.

**జగన్ తరపు న్యాయవాది ఇనికొల్లు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..**

సీఎం జగన్‌పై జరిగిన హత్యాయత్నం కేసులో తదుపరి దర్యాప్తు కోసం వేసిన పిటీషన్‌పై వాదనాలు జరిగాయన్నారు. 1-1-2019 నాడు ఎన్ఐఏ ఈ కేసు దర్యాప్తు ప్రారంభించిందని దీనిలో భాగంగా సాక్షులను విచారించిందన్నారు. ఎన్ఐఏ జగన్‌ని విచారించిన సమయంలో చాలా విషయాలు ఎన్ఐఏ దృష్టికి తీసుకువచ్చారన్నారు. 23-01-2019న జగన్మోహన్ రెడ్డి తెలిపిన విషయాలపై ఎటువంటి విచారణ జరపకుండా ఛార్జ్‌షీట్ దాఖలు చేశారని.. జగన్ వేసిన పిటీషన్‌పై కుట్రకోణం లేదంటూ ఎన్ఐఏ కౌంటర్ దాఖలు చేసిందన్నారు. ఎన్ఐఏ సరిగా దర్యాప్తు చేయలేదని న్యాయస్దానం దృష్టికి తీసుకువెళ్లామని వెంకటేశ్వర్లు తెలిపారు. ముద్దాయి శ్రీనివాస్‌కు ఏఈపీ ఇచ్చే సమయంలో పూర్తి స్దాయి విచారణ చేసి ఇవ్వాలన్నారు. కానీ ఎటువంటి విచారణ చేయకుండా ఇచ్చారన్నారు. రెస్టారెంట్ ఓనర్ డిక్లరేషన్ ఇచ్చారని.. అధికారులు సరైన నిబంధనలు పాటించకుండా ఎయిర్ పోర్ట్ ఎంట్రీ పాస్ ఇచ్చారన్నారు. వాటిపై ఎన్ఐఏ దర్యాప్తు చేయలేదని.. దాడి జరిగిన సమయంలో నిందితుడు శ్రీనివాస్ దగ్గర ఏఈపీ పాస్ లేదన్నారు. తనకు ఏమైన జరిగితే తన అవయవాలు దానం చేయాలంటూ తల్లితండ్రులకు నిందితుడు శ్రీనివాస్ వ్రాసిన లేఖపై కూడా దర్యాప్తు చేయలేదని న్యాయవాది తెలిపారు.



# దస్తగిరి వాంగ్మూలంతో సీబీఐ ఇరికించాలని చూస్తోంది..!

హైదరాబాద్: మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ఆరోప ణలు ఎదుర్కొంటున్న వైకాపా ఎంపీ అవినాష్‌రెడ్డి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. సీబీఐ విచారణ నేపథ్యంలో ముందస్తు బెయిల్‌కు ఆయన దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు అవినాష్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. విచారణకు రావాలని సీబీఐ నోటీసులు ఇచ్చిందని అవినాష్‌రెడ్డి తన పిటిషన్‌లో పేర్కొన్నారు.

దీనిపై అత్యవసర విచారణ చేపట్టాలని హైకోర్టును ఆయన కోరారు. ఎంపీ అభ్యర్థనపై మధ్యాహ్నం 2.30గంటలకు హైకోర్టు విచారణ జరపనుంది. బెయిల్ పిటిషన్‌లో అవినాష్‌రెడ్డి కీలక అంశాలను పేర్కొన్నారు. "వివేకా హత్యతో నాకు ఎలాంటి సంబంధం లేదు. దస్తగిరి వాంగ్మూలం మేరకు నన్ను ఇరికించాలని సీబీఐ చూస్తోంది. నిందితుడిగా చేర్చి అరెస్టు చేసే ఉద్దేశంలో సీబీఐ ఉంది. ఆశ్చర్యంగా గూగుల్ టేకవుట్ డేటాను తెరపైకి తెచ్చింది. ఒక వ్యక్తి ఎక్కడున్నారో గూగుల్ టేకవుట్ డేటా చెప్పలేదు. నాలుగేళ్లలో అనేక పరిణామాల తర్వాత నన్ను లక్ష్యంగా చేసుకున్నారు. నన్ను అరెస్టు చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలి.. ఒక వేళ అరెస్టు చేస్తే బెయిల్‌పై విడుదల చేసేలా ఆదేశించాలి" అని బెయిల్ పిటిషన్‌లో అవినాష్ కోరారు. వివేకా హత్య కేసులో అవినాష్‌రెడ్డిని సహనిందితుడిగా చేర్చి విచారణకు హాజరుకావాలని సీబీఐ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. సీబీఐ నోటీసుల నేపథ్యంలో పులివెందుల నుంచి హైదరాబాద్‌కు ఆయన బయల్దేరారు. మరోవైపు ఈ కేసుకు సంబంధించి వైఎస్ భాస్కర్ రెడ్డి, అవినాష్ అనుచరుడు ఉదయ్ కుమార్ రెడ్డి కస్టడీ పిటిషన్‌పై నాంపల్లి కోర్టులో విచారణ జరగనుంది.

# జోగి రమేష్ అనుచరుల మట్టి దోపిడీపై కలెక్టర్‌కు ఫిర్యాదు

కృష్ణాజిల్లా: మంత్రి జోగి రమేష్ అనుచరులు చేస్తున్న మట్టి దోపిడీపై కలెక్టర్‌కు సీపీఐ రామకృష్ణ ఫిర్యాదు చేశారు. మచిలీపట్నం స్పందన కార్యక్రమంలో కంప్లైంట్ చేశారు. మట్టి తవ్వకాలతో యధేచ్చగా దోపిడీ చేస్తున్నారని రామకృష్ణ ఆధారాలు అందజేశారు. ఆనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. గూడూరు మండలం ముక్కొల్లు గ్రామంలో మంత్రి జోగి రమేష్ అనుచరులు మట్టి మాఫియా సాగిస్తున్నారని ఆరోపించారు. అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని చెప్పారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశామని వెల్లడించారు. కలెక్టర్ రాజబాబుకు అన్ని విషయాలు వివరించినట్లు పేర్కొన్నారు. పంచాయతీ చెరువు గట్లు బలపరుస్తామని తీర్మానం చేసి.. గ్రామంలోని మట్టి మొత్తాన్ని మంత్రి అనుచరులు కొల్లగొడుతున్నారని తెలిపారు. కలెక్టర్ విచారణ చేసి న్యాయం చేయాలని



కోరుతున్నామన్నారు. అంతేకాకుండా మట్టి దోపిడీపై గ్రీన్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్లు ఆయన వెల్లడించారు.

# అక్కడ కుమారస్వామి... ఇక్కడ పవన్ కళ్యాణ్



అమరావతి : పవన్ కళ్యాణ్ సినీ హీరోగా అరంగేట్రం చేసిన మొదటి సినిమా అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి. ఇపుడు పవన్ రాజకీయాల్లోనూ దాదాపు అలాంటి టైటిల్ ఉండేలా చూసుకుంటున్నారా అన్నదే హాట్ టాపిక్. ఆ టైటిల్ ఏంటి అంటే అక్కడ కుమార స్వామి ఇక్కడ పవన్ కళ్యాణ్. ఈ పోలిక ఏంటి అని ఆశ్చర్యం కలిగినా కలగవచ్చు కానీ కర్ణాటక కుమారస్వామి తరహాలోనే ఏపీలో పవన్ కళ్యాణ్ జనసేన రాజకీయాలు కూడా 2024లో ఉంటాయా అంటే అవును అని అంటున్నారు. కుమారస్వామి పార్టీ జేడీ ఎస్. ఆయన తండ్రి సీనియర్ మోస్ట్ నేత దేవేగౌడ. ఆయన జనతాదళ్ లో 1980 దశకంలో పనిచేశారు. నాటి సీఎం దివంగత రామకృష్ణ హెగ్డే ముఖ్య అనుచరుడిగా ఉంటూ ఆయననే దించేసి సీఎం పీఠం ఎక్కారు. దానికి ఆయనకు ఉన్న బలమైన సామాజికవర్గమే కారణం. ఈ ముచ్చట జరిగి మూడు దశాబ్దాలు పై దాటింది. ఇక నాటి నుంచి ఆయన జేడీ ఎస్ అని ఒక పార్టీని స్థాపించి తనకు బలం ఉన్న సామాజికవర్గంలోనే కనీసంగా ముప్పయి నుంచి నలభై దాకా సీట్లు ప్రతీ అసెంబ్లీ ఎన్నికల్లోనూ గెలుచుకుంటూ వస్తున్నారు. ఇదే ఆయనకూ ఆయన కుమారుడు కుమారస్వామికి రాజకీయ లాభాన్ని తెచ్చిపెడుతోంది. కుమార స్వామి మూడు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. కాకలు తీరిన నాయకులు కన్నడ సీమలో ఎందరో ఉన్నా ఎవరికీ దక్కని అదృష్టం ఇది. అలాగే కుమార స్వామి తండ్రి దేవేగౌడకే ఇన్ని సార్లు సీఎం కుర్చీ భాగ్యం లభించలేదు. ఆయన కోరుకున్న సీఎం సీటు కోసం దశాబ్దాలు చూడాల్సి వచ్చింది. అనూహ్యంగా ప్రధానమంత్రి పదవి మాత్రం వరించి వచ్చింది. అలా దేవెగౌడ కుమార స్వామీ ఇద్దరూ రాజకీయ అదృష్టవంతులు. అయితే ఈ ఇద్దరి వెనక బలమైన సామాజికవర్గం అండదండలు ఉండడమే వరంగా చెప్పుకోవాలి. ఇదిలా ఉంటే 2019లో ఏ పార్టీకి మెజారిటీ రాకపోవడంతో కుమార స్వామి సీఎం అయి కొన్నాళ్ళు రాజ్యం చేశారు. తాజా ఎన్నికల్లోనూ అదే జరుగుతుందని జరగాలని ఆ పార్టీ కోరుకుంటోంది. వస్తున్న సర్వేలు అన్నీ కూడా కన్నడ నాట హంగ్ తప్పదనే సూచిస్తున్నాయి. కర్నాటకలో మొత్తం 224 అసెంబ్లీ సీట్లు ఉన్నాయి మ్యాజిక్ ఫిగర్ 113 సీట్లు అన్న మాట. అనేక సర్వేలలో కాంగ్రెస్ కి 100 కు పైగా సీట్లు వస్తాయని చెబుతున్నాయి కానీ మెజారిటీ వస్తుందని ఖరారు చేయడంలేదు బీజేపీ ఓడినా డెబ్బై నుంచి ఎనభై దాకా సీట్లను రాబట్టుకుంటుందని సర్వేలు చెప్పడమే ఇందుకు కారణం. అంటే నెక్ టూ నెక్ ఫైట్ సాగుతోంది అన్న మాట. ఇక గత ఎన్నికలలో కుమారస్వామి జేడీ ఎస్ కి 38 సీట్లు దక్కాయి. ఈసారి అయిదారు సీట్లు తగ్గినా ముప్పయి సీట్లు పై దాటే కుమార స్వామి తెచ్చుకుంటారని అంటున్నారు. అంటే కాంగ్రెస్ కి ఏ వంద దగ్గరో సీట్లు వచ్చి ఆగిపోతే ఆ లోటుని భర్తీ చేయడానికి కుమార స్వామి రెడీగా ఉంటారన్న మాట. దానికి ప్రతిఫలంగా ఆయన మళ్లీ సీఎం సీటుని కచ్చితంగా కోరుకుంటారని అంటున్నారు. అందుకే హంగ్ అసెంబ్లీ కోసమే జేడీఎస్ చూస్తోందిట. కట్ చేస్తే ఏపీలో 2024లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో వైసీపీ టీడీపీ రెండింటి మధ్య హోరా హోరీ పోరు సాగుతుందని ఇప్పటి దాకా వచ్చిన సర్వేలు చెబుతున్నాయి. ఏకపక్షంగా ఏ ఒక్క పార్టీకి భారీ సీట్లు లభించే సీన్ అయితే లేదు అంటున్నాయి. ఇక పొత్తులతోనే జనసేన ముందుకు వస్తుందని అంటున్నారు. ఈ రాజకీయ పరిణామాలను బేరీజు వేసుకునే యాభీ సీట్లకు జనసేన పట్టు పడుతోంది అని అంటున్నారు. అంటే టీడీపీ ఏ 120 సీట్లలో పోటీ చేస్తే అందులో మ్యాజిక్ ఫిగర్ 88 కి సరిపడా సీట్లు దక్కే అవకాశాలు స్వల్పంగా ఉంటాయి. దాంతో జనసేన అవసరం ప్రభుత్వ ఏర్పాటులో పడుతుంది. దాంతో పవన్ కళ్యాణ్ సీఎం గా డిమాండ్ పెట్టి మరీ ముందుకు వస్తారని అంటున్నారు. కన్నడలో కుమార స్వామికి ఇక్కడ పవన్ కి మరో పోలిక ఉంది. బలమైన సామాజికవర్గాలు ఈ రెండు పార్టీలకు అండగా ఉండడమే ఆ పోలిక. ఇక 2019 నాటికే కుమారస్వామి ప్రయోగం ఏపీలో చేయలని పవన్ ఒంటరిగా పోటీ చేశారు కానీ నాడు జగన్ మీద ఉన్న మోజుతో తీర్పు వేరేలా జనాలు ఇచ్చారు. ఈసారి అటు బాబుని ఇటు జగన్ని జనాలు చూసేశారు కాబట్టి ఎలాంటి మోజూ ఉండని తీర్పు రానుంది. అదే జనసేనకు వరంగా మారనుంది అంటున్నారు. అందుకే జై జనసేన అని అంటున్నారు సైనికులు. పవన్ మంచి పరిపాలకుడు అవుతాడని అన్నగా దీవించేస్తున్నారు నాగబాబు కూడా.




# బిడ్డింగ్ కి బీయారెస్ కి దూరం...అందుకేనా...?

విశాఖపట్నం : బీయారెస్ కి ఏపీతో పని ఏంటి అంటే అది జాతీయ పార్టీ అయింది కాబట్టి ఏపీలో కూడా తిరగవచ్చు పోటీ చేయవచ్చు మాట్లాడవచ్చు. అందులో భాగంగానే సరైన ఇష్యూని టేకప్ చేస్తే జనంలోకి దూసుకుపోవచ్చు అని పక్కాగా ప్లాన్ చేసుకుని మరీ ఇప్పటికి రెండేళ్ళుగా నలుగుతున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం మీద బీయారెస్ బిగ్ సౌండ్ చేసింది. తెలుగు వారి హక్కుగా ఉన్న ప్లాంట్ ని ఎలా అమ్మేస్తారు అని బీయారెస్ లాజిక్ పాయింట్ తీసింది. చేతనైతే కేంద్రం అయిదు వేల కోట్లను అర్జంటుగా ఇచ్చి ప్లాంట్ ని కాపాడాలని సూచించింది. ప్లాంట్ ని తెగనమ్మాలని చూస్తే మహా ఉద్యమమే అని కన్నెర్ర చేసింది. ఇంతలో స్టీల్ ప్లాంట్ లో కొన్ని విభాగాలకు మూల ధనం కోసం అవసరం అయిన వాటికి బిడ్లను ఆహ్వానించారు. ఆ బిడ్లలో పార్టిసిపేషన్ చేయడం ద్వారా మోడీకి ఎదురు నిలవాలని స్టీల్ ప్లాంట్ ని టేకోవర్ చేయాలని కూడా బీయారెస్ ఆలోచించింది. అలా మీడియాలో విపరీతమైన వార్తలు కవరేజి వచ్చాయి. ఇన్ని జరిగాక సింగరేణి నుంచి డైరెక్టర్ల టీం కూడా స్టీల్ ప్లాంట్ కి వచ్చి మార్కెటింగ్ అధికారులతో మంతనాలు జరిపింది. ఇంకేముంది స్టీల్ ప్లాంట్ ని మోడీ అమ్మేస్తే కేసీయార్ కొనేస్తారు అలా ఏపీకి వరమైన అతి పెద్ద ప్లాంట్ ని కాపాడేస్తారు అని విపరీతంగా ప్రచారమూ జరిగింది. కానీ భారీ ట్విస్ట్ ఏంటి అంటే బిడ్డింగ్ జరిగింది మొదట అనుకున్న గడువు ముగిసింది. కానీ బీయారెస్ నుంచి ఎవరూ బిడ్ ని దాఖలు చేయకపోవడమే తమాషా. మొత్తం మీద దేశవ్యాప్తంగా ఇరవై రెండు కంపెనీలు బిడ్ ని దాఖలు చేసాయని చెబుతున్నారు. మరి ఇంతలా హడావుడి చేసిన బీయారెస్ బిడ్ ని ఎందుకు దాఖలు చేయలేదు ఎందుకు సైలెంట్ గా ఉంది అన్నదే ఇక్కడ కీలకమైన ప్రశ్న. ఇదిలా ఉంటే సింగరేణి డైరెక్టర్ల బృందం స్టీల్ ప్లాంట్ వచ్చి అక్కడ బిడ్ గురించి ప్లాంట్ గురించి తాము సేకరించిన పూర్తి నివేదికను ముఖ్యమంత్రి కేసీయార్ ముందు పెట్టారని అంటున్నారు. ఆ మీదట సీఎం పేషీ నుంచి ఏ విధమైన డైరెక్షన్ రాకపోవడం వల్లనే వారు మిన్నకున్నారని అంటున్నారు. నిజానికి అయితే విశాఖ ఉక్కు కర్మాగారానికి ప్రభుత్వరంగ సంస్థ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ద్వారా లేదా తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ముడిసరుకు సరఫరా చేసేందుకు బిడ్డింగ్లో పాల్గొంటున్నట్లుగా మీడియాలో ప్రచారం విపరీతంగా చేసుకున్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు అన్నది ప్రశ్న. దానికి జవాబు అయితే బీయారెస్ వారే చెప్పాల్సి ఉంది అని అంటున్నారు. అయితే స్టీల్ ప్లాంట్ యాజమాన్యం బిడ్ గడువుని ఈ నెల 20వ తేదీ దాకా పొడిగించింది కాబట్టి కచ్చితంగా ఒకటి రెండు రోజులలో స్టీల్ ప్లాంట్ కి బీయారెస్ ప్రభుత్వం తరఫున అక్కడి కంపెనీ ప్రతినిధులు ఎవరైనా వచ్చి బిడ్ ని దాఖలు చేయవచ్చు అని ఊహిస్తున్నారు. అది కనుక జరగకపోతే మాత్రం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో బీయారెస్ పూర్తిగా పబ్లిసిటీ స్టంట్ కే పరిమితం అయిందని విమర్శలు వెల్లువెత్తే అవకాశాలు అయితే ఉన్నాయని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.



# వారిద్దరి నుంచి ప్రమాదం పొంచి ఉంది

ఎర్రగుంట్ల: ముఖ్యమంత్రి జగన్, ఎంపీ అవినాష్ రెడ్డిల నుంచి ఇప్పటికీ తనకు ప్రమాదం పొంచి ఉందని మాజీ ఎంపీ వివేకా హత్య కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి అన్నారు. వివేకా కుమార్తె సునీత, సీబీఐ నుంచి తాను రూపాయి కూడా తీసుకోలేదని చెప్పారు. వైఎస్ఆర్ జిల్లా ఎర్రగుంట్లలో ఆయన మీడియాతో మాట్లాడారు. "నేను అప్రూవర్‌గా మారడాన్ని చాలా మంది విమర్శిస్తున్నారు. అప్రూవర్‌గా మారేవేళ అవినాష్ లాంటి వాళ్లు ఎందుకు ప్రశ్నించలేదు? మీ వరకు రానంత వరకు దస్తగిరి మంచోడు. ఇప్పుడు చెడ్డవాడా? అప్పుడు డబ్బుకు ఆశపడే ఎర్రగంగిరెడ్డి చెప్పినట్లు చేశాం. ఇప్పుడు నాకు అవసరం లేదు కాబట్టే సీబీఐకి నిజం చెప్పేశా." అని దస్తగిరి మీడియాకు తెలిపారు.

పలుకుబడి ఉందని సీబీఐ ఎస్పీ రామ్‌సింగ్‌ను కూడా మార్చేశారని దస్తగిరి అన్నారు. " ఆయన్ను మార్చితే కొత్త బృందం కొత్తకోణంలో విచారిస్తుందా? కేసులో మీ పాత్ర తెలుసు కనుక.. ఎవరైనా అలాగే దర్యాప్తు చేస్తారు. తప్పు చేశాను కాబట్టే.. ప్రాయశ్చిత్తం చేసుకునేందుకు సిద్ధపడ్డాను. పులివెందుల వైఎస్ జయమ్మ కాలనీలోనే ఉన్నా. ఎక్కడికీ పారిపోను.. దేనికైనా సిద్ధంగానే ఉన్నా. నేను తప్పు చేస్తే జైలుకెళ్తా.. మీరు తప్పు చేస్తే మీరు వెళ్తారు. మీరు తప్పు చేసినట్లు రుజువైతే రాజీనామా చేస్తారా?" అని సీఎం జగన్, ఎంపీ అవినాష్ రెడ్డిని దస్తగిరి ప్రశ్నించారు. వివేకా హత్య కేసులో ఇటీవల సీబీఐ వేగం పెంచిన సంగతి తెలిసిందే. ఈ కేసు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిన్నాన్న, ఆయన భార్య వైఎస్ భారతికి సొంత మేనమామ, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తండ్రి వైఎస్ భాస్కరరెడ్డి (72)ని సీబీఐ అధికారులు ఆదివారం ఉదయం 6 గంటల సమయంలో అరెస్టు చేశారు. వివేకా హత్య, నేరపూరిత కుట్ర, ఆధారాల ధ్వంసం తదితర అభియోగాల కింద నమోదైన కేసులో భాస్కరరెడ్డిని అరెస్టు చేశారు. ఆయన వద్ద రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అందులో ఒకటి ఫ్లైట్ మోడ్‌లో ఉందని మెమోలో తెలిపారు. అనంతరం భాస్కరరెడ్డిని పులివెందుల నుంచి హైదరాబాద్ తరలించి, అక్కడ సీబీఐ జడ్జి ఇంటివద్ద హాజరుపరిచారు. వివేకా హత్యకు వైఎస్ భాస్కరరెడ్డి మరికొందరితో కలిసి కుట్ర చేసి... దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి ద్వారా అమలు చేయించారనేది సీబీఐ ప్రధాన అభియోగం.

హత్య తర్వాత దాన్ని గుండెపోటుగా చిత్రీకరించేందుకు వీలుగా ఘటనా స్థలంలో ఆధారాలన్నీ ధ్వంసం చేయించారని ఇప్పటికే సీబీఐ దర్యాప్తులో గుర్తించింది. ఈ నేపథ్యంలో ఆయన్ను అరెస్టు చేసింది. మరోవైపు ఎంపి అవినాష్ రెడ్డిని కూడా ఇవాళ సీబీఐ విచారణకు హాజరు కావాలని కోరింది. అయితే, చివర్లో దానిని వాయిదా వేస్తున్నట్లు వాట్సాప్ ద్వారా సందేశం పంపింది. రేపు సాయంత్రం 4 గంటలకు విచారణకు హాజరుకావాలని తెలిపింది. కేసు దర్యాప్తు వేగం పెరిగిన నేపథ్యంలో దస్తగిరి చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## మెగా కాంపౌండ్ పై విసుర్లు.. వివరణ ఇచ్చిన శ్రుతి!

టాలీవుడ్ కోలీవుడ్ లో రాణిస్తూనే బాలీవుడ్ లోను నటిస్తోంది శ్రుతిహాసన్. మూడు పరిశ్రమల్లో కెరీర్ పరంగా ఉత్తమ అవకాశాలు దక్కింది తెలుగు చిత్ర సీమలోనే. ది బెస్ట్ అని చెప్పు కోదగ్గ చిత్రాల్లో నటించింది. ముఖ్యంగా తనకు 'గబ్బర్ సింగ్' రూపంలో తొలి బిగ్ బ్రేక్ నిచ్చింది తెలుగు పరిశ్రమే. దాంతో ఈ ఇండస్ట్రీని శ్రుతి ఎప్పుడూ సెంటిమెంటుగా భావించి గౌరవిస్తుంది. అలాగే తెలుగు స్టార్ల సరసన నటించడానికి ఎప్పుడూ భేషజం ప్రదర్శించదు. ఇటీవలే ఓ మెట్టు దిగి వచ్చి సీనియర్ స్టార్లు చిరంజీవి- బాలకృష్ణ సరసన కూడా నటించేసింది. టాలీవుడ్ సీనియర్ హీరోల కు హీరోయిన్లు దొరక్క ఇబ్బందికరంగా మారిందని ప్రచారమవుతున్న క్రమంలోనే తాను రూల్స్ ని బ్రేక్ చేస్తూ ఇద్దరు అగ్ర హీరోల సరసన ఒకే సీజన్ లో నటించి రెండు (సంక్రాంతి) బ్లాక్ బస్టర్లు అందుకుంది. ఇక కెరీర్ పరంగా ఎలాంటి డేరింగ్ డెసిషన్స్ తీసుకుంటుందో వ్యక్తిగత జీవితంలోను అలాంటి డేరింగ్ స్టెప్స్ తో నిరంతరం చర్చల్లో నిలుస్తోంది శ్రుతి. తాను ప్రేమించిన విదేశీ ప్రియుడు మైఖేల్ కోర్సలేని తన తండ్రి కమల్ హాసన్ కి పరిచయం చేసింది. ఆ తర్వాత అతడితో బ్రేకప్



అనంతరం డూడుల్ ఆర్టిస్ట్ శంతను హజారికాతో ప్రేమాయణం గురించి ఓ పెనైంది. ఇలా తన వ్యక్తిగత జీవితంలో ఏదీ దాచుకోని శ్రుతి కొన్నిసార్లు బోల్డ్ ప్రకటనలతో వివాదాల్లోకి వెళ్లింది. ఇటీవల స్టార్ హీరోలతో నటించేప్పుడు కొన్ని ఇబ్బందులున్నాయని మైనస్ డిగ్రీల చలిలో మంచు కొండల్లో ఎలాంటి ఆచ్ఛాదనా లేకుండా చలికి ఇబ్బందిపడుతూ డ్యాన్సులు చేయాల్సి వచ్చిందని నర్మగర్భంగా మాట్లాడింది శ్రుతి. అయితే ఇది మెగాభిమానులకు రుచించలేదు. మెగాస్టార్ వాల్తేరు వీరయ్య కోసం మంచు పర్వతాల్లో చిత్రీకరించిన పాట విషయమై శ్రుతి ఇలా కామెంట్ చేయడం ఎవరికీ నచ్చలేదు. తమ బాస్ చిరుని అంత మాట అంటుందా? అంటూ మెగా ఫ్యాన్స్ చిర్రుబుర్రులాడారు. తీవ్రంగా ట్రోలింగ్ చేసారు. అయితే చాలా సందర్భాల్లో తాను అనాలోచితంగా అలా సరదాగా లైటర్ వెయిన్ లో మాట్లాడేస్తానని దానిని సీరియస్ గా తీసుకోకూడదని తాజాగా ఈ వివాదం పై శ్రుతి స్పందించింది. తనని ట్రోల్ చేసే వారిని చూసి తన వ్యక్తిత్వాన్ని మార్చుకోలేనని కూడా పంచ్ విసిరింది. చెన్నైలో అభిమానులతో మీట్ అండ్ గ్రీట్ సందర్భంగా శ్రుతి ఈ వ్యాఖ్యలు చేసింది. సంవత్సరాలుగా మంచులో నటీమణులు డ్యాన్స్ సీక్వెన్స్ ల కోసం ఎలా ఇబ్బందిపడుతున్నారో వివరిస్తూ ఇది చాలా సవాల్ లాంటిదని ఇంతకుముందు శ్రుతి వ్యాఖ్యానించింది.

గతంలో చాలా మంది నటీమణులను సెంటిమెంట్ పాత్రల్లో చూపారని అలా నేటి నాయికలను తెర పై చూపాలని.. మరింత వాస్తవికంగా స్త్రీలను తెర పై చూపించాలని దర్శకనిర్మాతలను అభ్యర్థించింది. అయితే కొన్ని మీడియా వర్గాలు ఈ ప్రకటనలను తప్పుబట్టాయి. కానీ దానిని పట్టించుకోకుండా తన అనుభవాలను ఓపెన్ గా చెబుతానని ప్రకటించింది శ్రుతి.

## టాప్ యాంగిల్ క్లీవేజ్ షో తో రచ్చ చేస్తోంది

అల్లు అర్జున్ తో ఇద్దరమ్మాయిలు సినిమాలో నటించిన ముద్దుగుమ్మ కేథరిన్ తెర్సా పలు పెద్ద చిత్రాల్లో నటించినా కూడా కమర్షియల్ బ్రేక్ సొంతం చేసుకోలేక పోయింది. హీరోయిన్ గా చాలా సంవత్సరాలుగా కొనసాగుతూనే ఉన్నా స్టార్ హీరోలకి జోడిగా నటించే అవకాశాలు మాత్రం ఈ ముద్దుగుమ్మ సొంతం చేసుకోలేక పోతుంది. వరుసగా చేసిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పరచడం స్టార్ హీరోలకు జోడిగా అవకాశాలు రాకపోవడంతో ఈ అమ్మడి యొక్క కెరియర్ మొదటి నుంచి ఇప్పటి వరకు అలాగే ఉంది. అయితే అందాల ఆరబోత విషయంలో ఈ అమ్మడి యొక్క దూకుడు



మామూలుగా లేదు. తాజాగా మరోసారి ఈ అమ్మడి అందాల ఆరబోత ప్రతి ఒక్కరిని సర్ప్రైజ్ చేసింది. టాప్ యాంగిల్ క్లీవేజ్ షో తో ఈ అమ్మడు చేసిన అందాల ఆరబోత చూపు తిప్పుకొనివ్వడం లేదని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఆకట్టుకునే ఫిజిక్ తో పాటు అలరించే స్కిన్ టోన్ ఈ అమ్మడి సొంతం.. అందుకే ఈమెకు సరైన సక్సెస్ లేకున్నా కూడా ఇన్నాళ్ళు ఇండస్ట్రీలో కొనసాగే అవకాశాలు దక్కుతున్నాయి అంటూ సినీ విశ్లేషకులు మరియు ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వారు అవుతున్నాయి. ఈ ఫోటోలు చూసిన తర్వాత అయినా ఫిలిం మేకర్స్ తమ సినిమాల్లో ఈమెకి ఆఫర్స్ ఇస్తారేమో... అలా అయినా ఈ అమ్మడు బిజీ అయ్యేనో చూడాలి.




## బాలకృష్ణ సరసన దీపిక పదుకొనే?





దీపిక పదుకొనే.. పరిచయం అవసరం లేదు. బ్యాడ్మింటన్ రాష్ట్ర స్థాయి క్రీడా కారిణిగా రాణించినా గ్లామర్ రంగం పై మక్కువతో బాలీవుడ్ లో అడుగుపెట్టింది. కింగ్ ఫిషర్ మోడల్ గా పాపుల రై అనంతరం సినీరంగంలో అవకాశం అందుకుంది. నటించిన తొలి చిత్రంతోనే ఒక వేవ్ సృష్టించిన దీపిక పదుకొనే బాలీవుడ్ లో అత్యంత వేగంగా అగ్ర కథానాయిక హొదాను సంపాదించింది. నేడు స్టార్ హీరోలకు ధీటుగా పారితోషికం అందుకునే అగ్ర కథానాయికగా దీపికకు ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. భన్సాలీ తెరకెక్కించిన పద్మావత్ సినిమాలో టైటిల్ పాత్రను పోషించిన దీపిక పదుకొనే భారీ కోటలో యువరాణిగా తనదైన అందం అద్భుత నటనతో కట్టి పడేసింది. నాయికా ప్రధాన చిత్రంతో 600కోట్ల గ్రాస్ వసూలు చేయగల సత్తా తనకు ఉందని నిరూపించింది. దీపిక పదుకొనే కింగ్ ఖాన్ షారూఖ్ సరసన 'ఓంశాంతి ఓం'(2007) చిత్రంతో బాలీవుడ్ లో అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. అంతకుముందే ఉపేంద్ర సరసన ఒక కన్నడ చిత్రంలోను నటించింది. కానీ ఈ 16 ఏళ్ల జర్నీలో దీపిక టాలీవుడ్ లో అడుగు పెట్టనేలేదు. చాలా కాలం తర్వాత ఇప్పుడు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సరసన ప్రాజెక్ట్ కే చిత్రంతో తెలుగు చిత్రసీమలో అడుగు పెడుతోంది. అయితే దీపికకు టాలీవుడ్ నుంచే ఇదే తొలి ఆహ్వానమా? అంటే కానే కాదు. నిజానికి తనకంటూ ఒక గతం ఉంది. దీపిక పదుకొనేని తెలుగు చిత్రసీమకు తీసుకు రావాలని ప్రయత్నించిన హీరోల్లో నందమూరి బాలకృష్ణతో పాటు మహేష్ కూడా రేసులో ఉన్నారు. కానీ దీపిక రకరకాల కారణాలతో టాలీవుడ్ లో అవకాశాల్ని తిరస్కరించిందని కథనాలొచ్చాయి. అప్పట్లోనే బాలయ్య బాబుతో సీనియర్ దర్శకుడు జయంత్ సి.ఫరాన్జీ ఒక సినిమా చేసారు. ఆ సినిమాతో దీపిక పదుకొనేని కథానాయికగా పరిచయం చేయాలనుకున్నారు. అప్పుడే కింగ్ ఫిషర్ క్యాలెండర్ గాళ్ గా దీపిక లైమ్ లైట్ లోకొచ్చింది. ఆరంభం టాప్ మోడల్ గా ఎదిగింది. అదే క్రమంలో దీపిక ఫోటోని కింగ్ ఫిషర్ క్యాలెండర్ రూపకర్త ఫోటో గ్రాఫర్ ఒకరు దర్శకుడు జయంత్ సి ఫరాన్జీకి పంపారు. తన సినిమాలో అవకాశం ఇవ్వాల్సిందిగా సజెస్ట్ చేసారు. కానీ ఆ ఫోటో చూసి బాలయ్య సరసన మాస్ సినిమాకి దీపిక సరిపోదని జయంత్ సి ఫరాన్జీ భావించారట. ఈ యంగ్ బ్యూటీ కోసం మరో కొత్త సినిమా ప్లాన్ చేద్దామని ప్రేమకథా చిత్రానికి సరిపోతుందని అన్నారట. అలా తన కెరీర్ లో తొలి సినిమా ఆఫర్ టాలీవుడ్ నుంచి మిస్సయింది. నిజానికి ఆ సినిమాకి కమిటై ఉంటే దీపికకు టాలీవుడ్ లో ఘనమైన ఆరంగేట్రం లభించేదే. బహుశా తెలుగులో కాకుండా హిందీలో ఓంశాంతి ఓం చిత్రంతో అడుగుపెట్టడం తనకు పెద్ద ప్లస్ అయ్యింది.

షారూఖ్- ఫరాఖాన్ కాంబినేషన్ లో రూపొందించిన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ కొట్టింది. దీపిక కు ఘనమైన ఆరంగేట్రం లభించింది. అనంతరం బాలీవుడ్ ని శాసించేంతటి పెద్ద స్టార్ అవ్వడం హీరోలకు ధీటుగా ఎదిగేయడం ఇదంతా ఒక చరిత్ర.. ఒక డ్రీమ్ రన్. జయంత్ సి ఫరాన్జీ అప్పట్లో దీపికనే ఎంపిక చేయాలని అనుకుంటే అప్ కమ్ హీరోయిన్ కాబట్టి వెంటనే తెలుగు సినిమాకి అంగీకరించి ఉండేది. కానీ విధి వేరొక విధంగా తలచింది.

## ఆ హీరోయిన్ తో సల్మాన్ పెళ్లి ప్రపోజల్.. కానీ ట్విస్ట్ ఏంటంటే..!





బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ ఓ హీరోయిన్ ని చూసి ఇష్టపడి పెళ్లి ప్రపోజల్ కూడా పంపించాడట కానీ ఆ హీరోయిన్ తండ్రి అతనికి ఇచ్చి పెళ్లి చేయడం ఇష్టం లేదని చెప్పాడట. ఇంతకీ ఇది ఎప్పుడు జరిగింది. అసలు ఏంటీ కథ అంటే.. సల్మాన్ ఖాన్ అప్పుడే స్టార్ గా ఎదుగుతున్న రోజుల్లో అప్పుడే ఎంట్రీ ఇచ్చిన జూహీ చావ్లాని చూసి ఇష్టపడ్డాడట. ఆమె వ్యక్తిత్వం నచ్చి ఆమెను పెళ్లి చేసుకోవాలని అనుకున్నాడట సల్మాన్ ఖాన్ కానీ ఆమె తండ్రి మాత్రం అందుకు నో చెప్పారట. చేసేదేమి లేక సైలెంట్ అయ్యారట సల్మాన్ ఖాన్. ఒకప్పటి తన ప్రేమ పెళ్లి కథని ఆమధ్య ఓ ఇంటర్వ్యూలో చెప్పి సర్ ప్రైజ్ చేశారు సల్మాన్ ఖాన్. ఇండియన్ సెలబ్రిటీస్ లో వెరీ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ ఎవరంటే సల్మాన్ ఖాన్ పేరే వినిపిస్తుంది. 56 ఏళ్ల సల్మాన్ ఖాన్ ఇప్పటికీ పెళ్లి చేసుకోలేదు. అయితే కెరీర్ మొదట్లోనే జూహీ చావ్లా మీద తన ఇష్టాన్ని తెలుపగా ఆమె ఫాదర్ మాత్రం అందుకు నిరాకరించాడట. సో అలా సల్మాన్ ఖాన్ పెళ్లి జరగకుండా ఆగింది. అయితే ఈ వార్తల పై జూహీ చవ్లా కూడా స్పందించింది. తాను అప్పుడే సినిమాల్లోకి రావడం తో పాటుగా సల్మాన్ కూడా కెరీర్ స్టార్టింగ్ లో ఉన్నాడు. అందుకే తన తండ్రి అలా చెప్పాడని కవర్ చేసింది. అయితే సల్మాన్ ఖాన్ జూహీ చావ్లా కలిసి 1997లో కలిసి సినిమా చేశారు. కానీ 1995లోనే జూహీ చావ్లాకి బిజినెస్ మెన్ జే మెహతాతో పెళ్లైంది. సో అలా సల్మాన్ ఖాన్ సోలోగానే ఉండిపోయాడు. సల్మాన్ ఖాన్ పెళ్లిపై వార్తలు రాసి రాసి అసలు సల్మాన్ కి పెళ్లి చేసుకునే ఉద్దేశం ఉందో లేదో అని లైట్ తీసుకున్నారు. ఇప్పటికీ ఫలానా హీరోయిన్ తో సల్మాన్ ఖాన్ డేటింగ్ అంటూ వార్తలు వస్తుంటాయి కానీ భాయ్ మాత్రం పెళ్లి చేసుకోవడంలో మాత్రం ముందడుగు వేయట్లేదు. బ్యాచిలర్ గానే ఉండిపోదామని ఫిక్స్ అయ్యాడు అనుకుంటా అందుకే పెళ్లంటే మాత్రం నోరు విప్పట్లేదు సల్మాన్ ఖాన్.

## మేకప్ ఎక్కువైనా స్కిన్ షో తో చంపేస్తోంది

సీతారామం సినిమా తో హీరోయిన్ గా తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ఉత్తరాది ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్ స్కిన్ షో విషయంలో ఏమాత్రం తగ్గడం లేదు. ఆకట్టుకునే ఈ అమ్మడి ఫిజిక్ తో మైమరపించే స్కిన్ షో చేస్తూ ఈ అమ్మడు చేస్తున్న సందడి అంతా ఇంతా కాదు. ఈ మధ్య కాలంలో ఇన్ స్టా గ్రామ్ లో సెగలు పుట్టిస్తోంది. తాజాగా విభిన్నమైన మేకోవర్ తో ఈ అమ్మడు షేర్ చేసిన ఫొటోలు వైరల్ అవుతున్నాయి. మేకప్ విషయంలో కొందరు ట్రోల్స్ చేస్తున్నారు కానీ స్కిన్ షో కి ఫిదా అవుతున్నారు. ఆన్ స్క్రీన్ లో ఎంతో పద్దతిగా కనిపించే మృణాల్ ను ఇలా చూస్తూ ఉంటే సర్



ప్రైజింగ్ గా అనిపిస్తుంది అంటూ ఈ అమ్మడి అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. క్లీ వేజ్ షో తో పాటు స్కిన్ షో చేసిన ఈ ఫొటోలను నెటిజన్స్ తెగ షేర్ చేస్తున్నారు. కొందరు సీతారామం లోని సీతను అభిమానించే వారు మాత్రం మరీ ఇంతగా స్కిన్ షో అవసరమా మృణాల్ అంటూ ప్రశ్నిస్తున్నారు.

మొత్తానికి ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్ యొక్క ఫొటోలు ఏదో ఒక విధంగా వైరల్ అవుతూనే ఉన్నాయి. ఇక ఈ అమ్మడు వరుసగా హిందీలో సినిమాలు చేస్తూనే ఉంది. తాజాగా కూడా ఒక హిందీ సినిమా తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. నాని తో తెలుగు లో తన రెండవ సినిమాను చేస్తోంది. ఆ సినిమా షూటింగ్ ఇటీవలే ప్రారంభం అయినట్లుగా సమాచారం అందుతోంది. తెలుగు లో ఈ అమ్మడు ఆచి తూచి కథలను ఎంపిక చేసుకుంటుంది. అందుకే సీతారామం తర్వాత కేవలం నాని సినిమాకు మాత్రమే ఓకే చెప్పింది.

## బ్లాక్ డ్రెస్సులో రకుల్ బ్లాస్టింగ్ అందాలు..!

కెరటం సినిమాతో తెలుగు సినీ రంగంలో అడుగు పెట్టిన రకుల్ ప్రీత్ సింగ్.. అతి తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్ గా మారిపోయింది. ఆ తర్వాత వెంకటాద్రి ఎక్స్ ప్రెస్ లో ప్రార్థనగా నటించి.. తెలుగు సినీ ప్రేక్షకుల మదిలో స్థానం సంపాదించుకుంది. ఆ తర్వాత మరెన్నో చిత్రాల్లో నటించి టాలీవుడ్ ను ఓ ఊపు ఊపిన ఈమె.. ఇప్పటికీ చాలా సినిమాల్లో నటిస్తూ బిజీగా గడుపుతోంది. యంగ్ హీరోలతో పాటు సీనియర్ హీరోల సరసన నటించి మెప్పిస్తోంది. తెలుగులో రకుల్ ప్రీత్ సింగ్ నటించిన చాలా సినిమాలు సూపర్ హిట్ కొట్టాయి. అందం అభినయం అదృష్టం అన్నీ ఉండటంతో చూస్తుండగానే చక చకా సినిమాలు చేసేసి అగ్ర కథానాయికగా మారిపోయింది. ఆ తర్వాత ఇతర ఇండస్ట్రీల వైపు ఈ బ్యూటీ దృష్టి పెట్టింది. బాలీవుడ్ వైపు వెళ్లిపోయింది. అక్కడా పలు చిత్రాలు చేస్తూ బిజీ బిజీగా మారింది. ఈ క్రమంలోనే సామాజిక



మాధ్యమాల ద్వారా అందరితోనూ టచ్ లో ఉంటుంది. ఎప్పటికప్పుడు తన పర్సనల్ ప్రొఫెషనల్ లైఫ్ కు సంబంధించిన విషయాలను ఎప్పటికప్పుడు అభిమానులతో పంచుకుంటుంది. అయితే తాజాగా ఇన్ స్టాగ్రామ్ వేదికగా కొన్ని ఫొటోలను షేర్ చేసింది. అందులో అదిరిపోయే ఔట్ ఫిట్ లో కనిపించి కుర్రకారు గుండెల్లో హీటు పుట్టిస్తోంది. నడుము ఒంపుసొంపులు చూపిస్తూ.. నెట్టింట రచ్చ చేస్తోంది. బ్లాక్ కలర్ సింగిల్ పీస్ వేసుకొని నెట్టింటిని షేక్ చేస్తోంది. నలుపు రంగు డ్రెస్సులో అందమైన చందమామలా మెరిసిపోతోంది. బ్లాక్ కలర్ డ్రెస్సుతో పాటు బ్లాక్ కలర్ షూ వేసుకొని థైస్ అందాలను తిప్పి తిప్పి చూపిస్తోంది. ఎద ఎత్తులూ కనిపించేలా ఫొటోలకు ఫోజులు ఇచ్చింది. నెట్టింట అందాలు ఆరబోస్తూ.. కుర్రాళ్ల మతి పోగొడుతుంది. ఈమె ఫొటోలు షేర్ చేసిన కొన్ని గంటల్లోనే లక్షల్లో లైకులు వచ్చాయి. మరోవైపు ఈమె ఫొటోలు చూసిన కుర్రకారు పెద్ద ఎత్తున కామెంట్లు చేస్తున్నారు. అందం అంటే నీవంటూ కొందరూ.. చందమామలా మెరిసిపోతున్నావంటూ మరికొంత మంది చెబుతున్నారు. ఈ డ్రెస్సులో చాలా సన్నగా కనిపిస్తున్నావంటూ ఐ లవ్ యూ హాట్ బ్యూటీ హాట్ నెస్ ఓవర్ లోడెడ్ అంటూ కామెంట్లు చేస్తున్నారు.




ఆంధ్రప్రదేశ్ గురించి తాము ఏనాడూ తప్పుగా మాట్లాడలేదని మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు. అడిగినదానికి సమాధానం చెప్పలేకే.. అక్కడి నేతలు కొందరు ఎగిరెగిరి పడుతున్నారని విమర్శించారు. సిద్దిపేటలో నిర్వహించిన భారాస ఆత్మీయ సమ్మేళనంలో హరీశ్ మాట్లాడారు. ఏపీ నేతలకు చేతనైతే రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, విశాఖ ఉక్కు కోసం పోరాడాలని సూచించారు. కాళేశ్వరం మాదిరిగా పోలవరం పూర్తి చేసి నీళ్లు అందించాలన్నారు.

# ఇద్దరు మిత్రుల మధ్య 'పొలిటికల్ వార్'

## కేసీఆర్.. బీజేపీ కళ్ళు తెరిస్తే మాడి మసైపోతావ్: ఈటల రాజేందర్ ఫైర్



వరంగల్ వేదికగా బిజెపి నిరుద్యోగ మార్చ్ పేరుతో సమర శంఖం పూరించింది. వరంగల్ లో జరుగుతున్న బిజెపి నిరుద్యోగ మార్చ్ లో పాల్గొన్న హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తెలంగాణ సీఎం కేసీఆర్ పై నిప్పులు చెరిగారు. టీఎస్పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారానికి బాధ్యత వహించి సీఎం కేసీఆర్ రాజీనామా చేయాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. తూతూ మంత్రంగా నోటిఫికేషన్లు ఇచ్చారని, ఆపై ప్రశ్న పత్రాల లీకేజీ పేరుతో నిరుద్యోగుల బ్రతుకులను ఆడుకుంటున్నారని మండిపడ్డారు. కెసిఆర్, కేటీఆర్ సిగ్గుతో తలదించుకోవాలని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగుల బతుకులు బాగుపడలేదని, కెసిఆర్ కుటుంబానికి ఉద్యోగాలు వచ్చాయంటూ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. కెసిఆర్ దోచుకోవడానికే ఉన్నారని, ప్రజల కోసం లేరని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్ ఫీజు పీకే వరకు ఈ ఉద్యమం ఆగదని ఈటల రాజేందర్ తేల్చి చెప్పారు. ప్రశ్నిస్తున్నందుకు బీజేపీ నేతలపై కేసులు పెడుతున్నారని కేసులకు బిజెపి భయపడదని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్లలో ఎవడెవడు ఏం చేస్తున్నాడో అన్ని రికార్డులు రాస్తున్నామని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. తెలంగాణ సీఎం కేసీఆర్ తాను చేసిన తప్పులపై ప్రజల దృష్టి మరలచడం కోసం బీజేపీపై విమర్శలు చేస్తున్నారని ఈటల రాజేందర్ మండిపడ్డారు. బిజెపి కళ్ళు తెరిస్తే కెసిఆర్ మాడి మసైపోతారని ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో త్వరలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ పై సిట్టింగ్ జడ్జి తో విచారణ జరిపించాలన్న ఈటల రాజేందర్, నష్టపోయిన ప్రతి విద్యార్థికి లక్ష రూపాయలు చొప్పున పరిహారం చెల్లించాలని, వెంటనే రాష్ట్రంలో నిరుద్యోగ భృతిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతకుముందు హుజూరాబాద్ సబ్ జైల్ లో చెల్పూర్ సర్పంచ్ మహేందర్ గౌడ్ ను ములాఖత్ ద్వారా కలుసుకొని, పరామర్శించిన బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్, చెల్పూరు సర్పంచ్ పై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించారని మండిపడ్డారు. కేసీఆర్ ఒక సైకోలాగా, ఒక శాడిస్టులాగా తెలంగాణ ప్రజల మీద దౌర్జన్యం చేస్తున్నారని నిప్పులు చెరిగారు. అదానీ అవినీతికి ప్రతీక: కోలార్ ర్యాలీలో రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు కేసీఆర్ కుక్కలు, కేసీఆర్ చెంచాలు, కేసీఆర్ బానిసలు, సైకోలు చేసే పనులు చూస్తున్నామని మండిపడ్డారు. అతి తక్కువ కాలంలో ఎక్కువ దోచుకున్న వ్యక్తులు వారని, ముఖ్యమంత్రి పదవిలో ఉన్న ప్రశాంతత లేని జీవితం కెసిఆర్ దని వ్యాఖ్యానించారు. తప్పు చేసిన వారికి ప్రజా క్షేత్రంలో శిక్ష తప్పదన్నారు.

# కేసీఆర్ లేకుంటే తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదు..

సిద్ధిపేట: ఎన్నికలు వచ్చాయని కాంగ్రెస్, బీజేపీ పార్టీలు బీఆర్ఎస్‌పై నీలపానిందలు వేస్తున్నాయని మంత్రి హరీష్‌రావు మండిపడ్డారు. సోమవారం సిద్దిపేట, మిట్టపల్లిలో అర్బన్ మండల బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి మాట్లాడుతూ కాళేశ్వరం లేకుంటే ఇన్ని లక్షల ఎకరాలు ఎలా పారేదన్నారు. ఢిల్లీలో గాంధీ భవన్‌లో కూర్చొని కాళేశ్వరం దండగా అంటే.. అన్నవాళ్లను తీసుకొచ్చి కాళేశ్వరం కాలువలో ముంచితే పండగో.. దండగో తెలుస్తుందన్నారు. కేసీఆర్ లేకుంటే తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదని, జిల్లా ఏర్పాటు అయ్యిది కాదని, ప్రాజెక్టులు నిర్మాణం అయ్యివి కాదన్నారు. అర్బన్ మండలం సిద్దిపేటకు హైటెక్ సిటీ అయిందని, అభివృద్ధిలో ఈ మండలం దూసుకుపోతుందని మంత్రి హరీష్‌రావు అన్నారు. మిట్టపల్లి నుంచి సిద్దిపేట వరకు ఫోర్ లైన్‌తో పాటు రంఘదాంపల్లి వద్ద అండర్ పాస్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రం ఏర్పడక ముందు 30 కోట్ల వడ్లు పండితే నేడు 300 కోట్ల వడ్లు పండుతున్నాయని, రాష్ట్రంలో 27వేల కోట్ల వడ్లు పండుతున్నాయన్నారు. రాష్ట్రంలో ఆకలి చావులు, అంబలి కేంద్రాలు లేవని, సీఎం కేసీఆర్ రైతును బలోపేతం చేశారని, అందుకే భూమి విలువ పెరిగిందన్నారు. నాటి కాంగ్రెస్ పార్టీకి నేటి బీఆర్ఎస్ పార్టీకీ పొంతన లేదని, మన అభివృద్ధి తెరిచిన పుస్తకంలా ఉందని మంత్రి హరీష్ రావు అన్నారు. కళ్యాణ లక్ష్మి రాకముందు బాల్యవివాహాలు జరిగేవని, 9 ఎండ్ల బీజేపీ ప్రభుత్వంలో ఏ ఒక్క మంచి పని చేయలేదని, ధరలు పెంచడం, అమ్మడం తప్ప ఎం చేయలేదని విమర్శించారు. బీజేపీవన్నీ పడగొట్టే పనులు అయితే కేసీఆర్‌వి నిలబెట్టే పనులన్నారు. ఎమ్మెల్యేను కొనడం, ప్రభుత్వాలను పడగొట్టడం, ఈడీలను పంపడం తప్ప ఎం లేదన్నారు. బండి సంజయ్ మాటలు, బూతులు తప్ప రైతులపై ప్రేమ లేదని, బీజేపీ చెప్పేవన్నీ అబద్ధాలు తప్ప ఎం లేదని విమర్శించారు. ఆంధ్ర నాయకులు ప్రత్యేక హెూదా, విశాఖ ఉక్కు, పోలవరం జాతీయ హెూదా కోసం పోరాడాలని.. తమపై కాదన్నారు. ఆంధ్ర అభివృద్ధి కోసం మాట్లాడనేతప్ప.. అక్కడి ప్రజలను విమర్శించలేదన్నారు. తన చివరి శ్వాస వరకు సేవ చేస్తానని.. తన జీవితం సిద్దిపేట ప్రజలేకే అంకితమని మంత్రి హరీష్ రావు స్పష్టం చేశారు.




# మీడియా సమావేశంలో భట్టి కీలక వ్యాఖ్యలు



పెద్దపల్లి: నిరుద్యోగులను కేసీఆర్ నిండా ముంచారని కాంగ్రెస్ సీనియర్ నేత భట్టి విక్రమార్క మండిపడ్డారు. రామగుండంలో భట్టి విక్రమార్క మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆర్ఎఫ్‌సీఎల్‌లో ఉద్యోగాల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. నిరుద్యోగుల దగ్గర లక్షలు వసూలు చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగుండం ఎమ్మెల్యేకు అభివృద్ధి మీద శ్రద్ధ లేదని విమర్శించారు. బూడిద,ఇసుక దోపిడీ రాజ్యం నడుస్తోందని భట్టి ఆరోపించారు. ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా అంతర్గాం, రామగుండం మండలాకు తాగు,సాగు నీరు అందించాలని డిమాండ్ చేశారు. లక్షా అరవై వేలు ఉద్యోగులు ఉన్న సింగరేణిని నేడు నలభై వేలకు తీసుకువచ్చారని మండిపడ్డారు. ఓపెన్ కాస్ట్‌ల పేరుతో సింగరేణి అమ్మే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

# భాజపాకు షాక్.. కాంగ్రెస్ గూటికి శెట్టర్

బెంగళూరు: అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ కర్ణాటక రాజకీయాలు రసవత్తరంగా మారాయి. ఈ క్రమంలో టికెట్ల కేటాయింపు భాజపాకు తలనొప్పిగా మారింది. టికెట్ విషయంలో తీవ్ర అసంతృప్తికి గురైన కమలం పార్టీ అగ్రనేత, మాజీ ముఖ్యమంత్రి జగదీశ్ శెట్టర్ సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. అంతకుముందు ఆదివారం ఉదయం శెట్టర్.. ఎమ్మెల్యే పదవికి, భాజపా సభ్యత్వానికి రాజీనామా ప్రకటించారు. ఆ తర్వాత భాజపాలో టికెట్ దక్కని ఆశావహులు, అనుచరులతో కలిసి ఆయన రాష్ట్ర కాంగ్రెస్ నేతలు సిద్ధంచేసిన రెండు విమానాల్లో హుబ్బళ్లి నుంచి బెంగళూరుకు వెళ్లారు. అక్కడ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రణ్‌దీప్‌సింగ్ సూర్జేవాలా, కేపీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్, మాజీ మంత్రి ఎంబీ పాటిల్‌తో సమావేశమయ్యారు. ఈ క్రమంలో తాజాగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖరే సమక్షంలో బెంగళూరులోని కార్యాలయంలో ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం శెట్టర్ మీడియాతో మాట్లాడారు. 'ఒక సీనియర్ నేతగా నాకు టికెట్ వస్తుందనుకున్నా. కానీ, అలా జరగట్లేదని తెలిసి షాక్ అయ్యా. నాతో కనీసం ఎవరూ మాట్లాడటానికి ప్రయత్నించలేదు'అని అన్నారు. ఖర్గే మాట్లాడుతూ..'శెట్టర్ గురించి మీకు చెప్పాల్సిన పనిలేదు. ఆయన ఒంటరిగా గెలవడమే కాదు.. మరిన్ని సీట్లు గెలిపించే సత్తా ఉన్న నేత'అని అభివర్ణించారు.

**20–25 సీట్లపై ప్రభావం ఉంటుందా..? :** కొత్తవారికి అవకాశాలిచ్చే క్రమంలో హుబ్బళ్లి–ధార్వాడ సెంట్రల్ ఎమ్మెల్యేగా ఉన్న శెట్టర్‌కు పార్టీ టికెట్ నిరాకరించింది. దీంతో ఆయన పార్టీ రాష్ట్ర నాయకత్వాన్ని బహిరంగంగా విమర్శించారు. మాజీ సీఎం యడియూరప్ప తర్వాత అంతటి సీనియారిటీ ఉన్న తనను రాష్ట్రనేతల కారణంగా అధిష్ఠానం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. లింగాయత్ వర్గంలో కీలక నేత అయిన ఆయన టికెట్ విషయంలో భాజపాకు హెచ్చరికలు పంపిన సంగతి తెలిసిందే. 'నాకు టికెట్ ఇవ్వకపోతే ఉత్తర కర్ణాటకలోని చాలా నియోజకవర్గాలపై ఆ ప్రభావం పడుతుందని మాజీ సీఎం యడియూరప్ప కూడా హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లారు. నాకు టికెట్ ఇవ్వకపోతే.. భాజపా 20 నుంచి 25 సీట్లు కోల్పోయే అవకాశముంది.




# గృహ జ్యోతి-గృహ లక్ష్మి.. ఇవేవీ సినిమా పేర్లు కావు.. ఎన్నికల తాయిలాలు!

"ఎన్నికల్లో ఉచితాలకు మేం కూడా వ్యతిరేకం" అంటూ.. కొన్నాళ్ల కిందట సుప్రీంకోర్టులో అఫిడవిట్ చేసిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు కర్ణాటక ఎన్నికల్లో మాత్రం పోటా పోటీ ఉచితాలకు ప్రాధాన్యం ఇస్తోంది. విజయమే లక్ష్యంగా అడుగులు వేస్తున్న కాంగ్రెస్ నేతలు.. కర్ణాటక ప్రజలను తమవైపు తిప్పుకొనేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. దీనిలో భాగంగానే ఉచిత హామీలు గుప్పిస్తున్నారు. గృహ జ్యోతి గృహ లక్ష్మి పేరుతో మహిళలను ఆకట్టుకునే ప్రయత్నాల్లో కాంగ్రెస్ నేతలు చాలా బిజీగా ఉన్నారు. మరి ఆ విశేషాలు ఏంటో చూద్దాం.. కన్నడ ఎన్నికల్లో విజయం సాధించి.. దేశంలో పరువును నిలబెట్టుకునేందుకు కాంగ్రెస్ ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో తాము అధికారంలోకి వస్తే 'గృహజ్యోతి' కార్యక్రమం ద్వారా 200 యూనిట్ల కరెంటు ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చింది. వారు వీరు అనే తేడా లేకుండా ఏడాదికి 5 లక్షల ఆదాయం ఉన్న ప్రతి కుటుంబానికీ ఈ ఉచిత కరెంటు పథకం వర్తిస్తుందని కాంగ్రెస్ ప్రకటించింది. ఇలా.. ఉచిత కరెంట్ ప్రకటించిన తొలి పార్టీగా కాంగ్రెస్ నిలిచింది. కర్ణాటకలో ఇప్పటి వరకు ఇలా విద్యుత్ ఉచిత హామీ ఏ పార్టీ కూడా ఇవ్వలేదు. అదే సమయంలో మహిళా ఓటర్ల మద్దతు కూడగట్టుకునేందుకుగానూ 'గృహలక్ష్మి' పథకాన్ని కూడా కాంగ్రెస్ ప్రకటించింది. ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబంలో మహిళా పెద్దకు ప్రతినెల రూ.2 వేలు అందజేస్తామని ప్రకటించింది. అంటే ఇది ఒకరకంగా పింఛన్ పథకం అన్నమాట. అదేసమయంలో 'అన్న భాగ్య యోజన' పేరుతో ప్రతి కుటుంబానికి 10 కిలోల బియ్యం ఉచితంగా అందజేస్తామని తెలిపింది. అయితే.. దీనిని కూడా 5 లక్షల వార్షిక ఆదాయం ఉన్న ప్రతి కుటుంబానికీ అమలు చేయనున్నట్టు తెలిపింది. మరో కీలక హామీ.. యువనిధి.

ఈ పథకం కింద రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు నెలకు రూ.3 వేల భత్యం అందజేస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. డిగ్రీ పూర్తిచేసిన వారికి నెలకు రూ.3వేలు.. డిప్లొమా వారికి రూ.1500 అందిస్తామని వెల్లడించింది. ఈ కార్యక్రమాన్ని రెండేళ్ల పాటు అమలు చేసే యోచనలో ఉన్నట్టు తెలిపింది. ఇలా తాము అధికారంలోకి వస్తే ఈ నాలుగు హామీలు అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ కన్నడ ఓటర్లకు చెబుతోంది. వీటితోపాటు మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలు తమ పార్టీ మేనిఫెస్టోలో ఉన్నాయని నేతలు చెబుతున్నారు. మరి ఇవి ఏమేరకు వర్కవుట్ అవుతాయో చూడాలి.

# తెలంగాణా అసెంబ్లీ ఎన్నికల కసరత్తు మొదలైంది!!




హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటినుంచే రాజకీయ పార్టీలు సమరానికి సై అంటున్నాయి. ఎన్నికల్లో ఎలాగైనా మూడోసారి విజయం సాధించాలని బిఆర్ఎస్, అధికార బీఆర్ఎస్ ను గద్దించాలని బిజెపి, కాంగ్రెస్ పార్టీలు శతవిధాల ప్రయత్నాలు సాగిస్తున్నాయి. ఇక ఇదే సమయంలో తెలంగాణ ఎన్నికలకు సంబంధించి కీలక పరిణామాలు కూడా చోటు చేసుకుంటున్నాయి. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పైన కేంద్ర ఎన్నికల సంఘం కూడా ఫోకస్ చేసినట్లుగా తెలుస్తుంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలపై దృష్టి సారించిన కేంద్ర ఎన్నికల సంఘం ముగ్గురు సభ్యులతో కూడిన బృందాన్ని తెలంగాణ రాష్ట్రానికి పంపించింది. డిప్యూటీ కమిషనర్ నితీష్ వ్యాస్ నేతృత్వంలోని ఈసీ బృందం నేడు హైదరాబాద్లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మరియు ఇతర అధికారులతో సమావేశం అయ్యారు. ఈవీఎంల సన్నద్ధత, ఓటర్ల జాబితాలో చేర్పులు, ఈవీఎంల తనిఖీ, అధికారులకు శిక్షణ తదితర అంశాలపై తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారులతో చర్చించారు. ఓటర్ల జాబితా మార్పులు చేర్పుల పై సమీక్షించిన ఈసీ బృందం, ఎటువంటి లోపాలు లేకుండా ఓటర్ల జాబితా ఉండాలని అధికారులను ఆదేశించారు. అంతేకాదు రిటర్నింగ్ అధికారుల సమగ్ర జాబితానికి కూడా సిద్ధం చేయాలని సీఈఓ ను ఆదేశించారు. ఆర్వోలు మే ఒకటి నుంచి ఈవీఎంలను తనిఖీ చేయాలని పేర్కొన్నారు. ఇదే సమయంలో జిల్లా స్థాయి ఎన్నికల అధికారులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు.

ఎన్నికలలో పోలింగ్ శాతాన్ని పెంచడానికి ఇప్పటినుంచే ప్రజలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని పేర్కొన్నారు. జూన్ 1 నుండి ఈవీఎంల మొదటి దశ చెకింగ్ చేపట్టాలని, ఈవీఎంలను పరీక్షించి జిల్లాలకు పంపాలని ఆదేశించారు.




కొత్తూరు: కిడ్నాప్‌కు గురైన మాజీ విలేకరి దారుణహత్యకు గురయ్యాడు. ఈ ఘటన హైదరాబాద్ శివారు కొత్తూరు పరిధిలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్లాపూర్ గ్రామానికి చెందిన మామిడి కరుణాకర్ (29) ఓ పత్రికలో విలేకరిగా పనిచేసేవాడు. కొద్దినెలల క్రితమే మానేశాడు. ప్రస్తుతం కొత్తూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద డాక్యుమెంట్ రైటర్‌గా పని చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి తన ఇంటి పక్కన ఉండే శ్రీధర్ రెడ్డితో కలిసి కారులో చేగూరు నుంచి తిమ్మాపూర్ వైపు వస్తుండగా మార్గంమధ్యలో తీగాపూర్ వద్ద కాపు కాసిన దుండగులు వారిని అడ్డగించి కారు అద్దాలను ధ్వంసం చేశారు.

అనంతరం శ్రీధర్ రెడ్డి పై దాడి చేసి కరుణాకర్ రెడ్డిని మరో కారులో కిడ్నాప్ చేసి తీసుకెళ్లారు. సమాచారం అందుకున్న పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. సోమవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో గచ్చిబౌలిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో గుర్తుతెలియని వ్యక్తులు ఓ మృతదేహాన్ని వదిలేసి వెళ్లినట్లు పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు అక్కడికి వెళ్లి పరిశీలించగా మృతుడిని కిడ్నాప్‌కు గురైన కరుణాకర్ రెడ్డిగా గుర్తించారు. ప్రస్తుతం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

**ప్రజాప్రతినిధితో విభేదాలే కారణమా? :** కొత్తూరు మండల స్థాయి ప్రజాప్రతినిధి, కరుణాకర్‌రెడ్డిది ఒకే ఊరు. ప్రజా ప్రతినిధి వద్ద ప్రధాన అనుచరుడిగా ఉన్న కరుణాకర్ రెడ్డి.. విభేదాల కారణంగా అతడికి దూరంగా ఉంటున్నాడు.

ఈ నేపథ్యంలో ఇరువురి మధ్య పలుమార్లు గొడవలు జరిగి కేసులు కూడా నమోదయ్యాయి. సదరు ప్రజాప్రతినిధి అనుచరులు, సొంత తమ్ముళ్లే.. కరుణాకర్ రెడ్డిని అపహరించి దారుణంగా హత్య చేశారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో బంధువులు పేర్కొన్నారు. కిడ్నాప్ జరిగినప్పటి నుంచి ప్రజాప్రతినిధి, అతడి అనుచరుల ఫోన్లు స్విచ్ఛాఫ్‌లో ఉన్నాయి. ప్రస్తుతం వారు పరారీలో ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు.

# షర్మిలను చూసి బీఆర్ఎస్ ప్రభుత్వం భయపడుతోంది




హైదరాబాద్: వైఎస్. షర్మిలను చూసి బీఆర్ఎస్ ప్రభుత్వం భయపడుతోందని.. అందుకే పార్టీ గళాన్ని నొక్కి పెట్టే ప్రయత్నం చేస్తున్నారని వైఎస్సార్‌టీపీ నేత గట్టు రామచంద్రరావు వ్యాఖ్యానించారు. వైఎస్సార్‌టీపీ పొలిటికల్ యాక్షన్ కమిటీ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "వైఎస్సార్‌టీపీపై నిర్బంధం కొనసాగుతోంది. మమ్మల్ని అడుగు బయట పెట్టనీయడం లేదు. మా పార్టీ ఆఫీస్‌కి మేము రావడానికి కూడా అనుమతి లేదంటున్నారు. మా పార్టీ నేతల ఇండ్ల దగ్గర కూడా పోలీసులు ఆంక్షలు పెడుతున్నారు. షర్మిల మీద ఎందుకు ఈ నిర్బంధకాండ. నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తున్నాం. టీ సేవ్ ద్వారా అన్ని వర్గాల వారిని కలుపుకొని పోరాటం చేస్తున్నాం. అఖిలపక్షం అధ్వర్యంలో ఇందిరా పార్క్ దగ్గర దీక్షకు అనుమతి ఇవ్వలేదు. చివరి వరకు అనుమతి పెండింగ్‌లో పెట్టి అనుమతి లేదని చెప్పారు. ఇందిరాపార్క్ ఉన్నదే ధర్నాలు, దీక్షలు చేయడానికి. కేసీఆర్ ఉద్యమంలో ఇందిరాపార్క్ దగ్గర ఎన్నో ధర్నాలు చేశారు. ఇందిరాపార్క్ దగ్గర ఆందోళనలు చేయకపోతే తెలంగాణ వచ్చేదా..? ఇప్పుడు తెలంగాణలో ప్రతిపక్షాల ఆందోళనలు తొక్కి పెట్టాలని చూస్తున్నారు. అధికారం పక్షం ఎన్నైనా చేయొచ్చా..? ప్రతిపక్షం మాత్రం ఆందోళనలు చేయొద్దా..? దీక్ష అనుమతి కోసం హైకోర్టును ఆశ్రయిస్తాం. కోర్టు ద్వారా అనుమతి తెచ్చుకుంటాం.

ఇందిరాపార్క్ దగ్గర నిరుద్యోగుల పక్షాన దీక్ష ఆపేది లేదు. అన్ని పార్టీల మద్దతు తీసుకుంటాం. ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం. మా దీక్షకు 39 ప్రజా సంఘాల నుంచి మద్దతు ఉంది" అని తెలిపారు.

Printed, Published and owned by VISHWANATH V, Printed at Ratan Graphics D.No. 2-3-703/7, Ameerpet, Hyderabad - 500013 Telangana State and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State. Editor : V. VISHWANATH, M.A. Journalism
Rni Title Code No. TELTEL02115, Phone No. 8977598262, Email Id : garudavartha@gmail.com